తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

ఆదివారం 31.03.2024 | సంపుటి : 10 సంచిక : 261 | పేజీలు : 12 వెల: రూ. 4/-


Follow :

హైదరాబాద్ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 9848328698





# పీవీకి భారతరత్న ప్రదానం

- దిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో అందజేసిన ద్రౌపదీ ముర్ము
- స్వీకరించిన దివంగత మాజీ ప్రధాని కుమారుడు



**దిల్లీ(జనంసాక్షి):** దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రదానోత్సవం శనివారం నిర్వహించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్ము వీటిని ప్రదానం చేశారు. దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తరఫున ఆయన కుమారుడు ప్రభాకర్‌రావు ఈ పురస్కారా న్ని స్వీకరించారు. కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తదితరులు హాజరయ్యారు.పలు రంగాల్లో దేశానికి సేవలందించిన ఐదుగురు ప్రముఖులకు ఈ ఏడాది మూడు విడతల్లో 'భారత రత్న' ప్రకటించిన సంగతి తెలిసిందే. బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకుర్, భాజపా అగ్రనేత ఎల్.కె.ఆడ్వాణీ, మాజీ ప్రధానులు పీవీ,చౌదరీ చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌ను ఈ అత్యున్నత పురస్కా రంతో గౌరవించారు.ఇం దులో నలుగురికి మర ణానంతరం ఈ అవార్డు లభించగా వారి కుటుంబసభ్యులకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. కర్పూరీ ఠాకుర్ తరఫున ఆయన కుమారుడు రామ్‌నాథ్, చౌదరీ చరణ్ సింగ్ తరఫున ఆయన మనవుడు జయంత్ సింగ్, స్వామినాథన్ తరఫున అవార్డును కుమార్తె నిత్యా రావు స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ ఆదివారం ఆడ్వాణీ ఇంటికెళ్లి 'భారతరత్న' ప్రదానం చేయనున్నారు.

# తాగునీరు కరెంటు కష్టాలు ఉండొద్దు

## వేసవికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలి

- వేసవిలో నీటి ఎద్దడిని అధిగమించాలి
- కరెంటు పోయిందనే ఫిర్యాదు రాకూడదు
- అధికారులకు ముఖ్యమంత్రి అత్యవసర ఆదేశాలు



**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్రంలో అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని తాగునీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ఎండాకాలం కావటంతో రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, అందుకు సరిపడే విద్యుత్తును అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. డిమాండ్ కు సరిపడేంత విద్యుత్తు అందుబాటులో ఉందని, కరెంటు పోయిందనే ఫిర్యాదు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. రోజురోజుకు ఎండలు మండుతుండటం విద్యుత్తు డిమాండ్ పెరుగుతుండటంతో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్తు లభ్యత, తక్షణ అవసరాలపై ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. గత ఏడాది కంటే రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా విద్యుత్తును సరఫరా చేయటం కొత్త రికార్డును నమోదు చేసిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చిలో డిమాండ్ గణనీయంగా పెరిగిందని, పీక్ డిమాండ్ ఉన్నప్పటికీ కోత లేకుండా విద్యుత్తును అందించటంలో డిస్కంలు సమర్థవంతమైన పాత్ర పోషించాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్కని అభినందించారు. గత ఏడాదితో పోలిస్తే డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్తు సరఫరా గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో సగటున 9712 మెగావాట్ల విద్యుత్తు లోడ్ ఉంటుంది. గత రెండు వారాలుగా 14000 మెగా వాట్ల నుంచి 15000 మెగావాట్ల పీక్ డిమాండ్ ఉంటోంది. ఏప్రిల్ నెల రెండో వారం వరకు ఇంచుమిం

మిగతా 2లో..

# కాంగ్రెస్‌పార్టీలో చేరిన మేయర్ విజయలక్ష్మి

- కండువా కప్పి ఆహ్వానించిన దీపాదాస్ మున్షీ
- మాజీ ఎమ్మెల్సీ పురణం సతీష్‌కూడా
- అదే బాటలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ?
- గులాబీ బాస్‌కు వరుస షాక్‌లు

**హైదరాబాద్(జనంసాక్షి):**గులాబీ బాస్ కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ కంటిపై కునుకు లేకుండా చేస్తోంది. గేట్లు ఓపెన్ చేశామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల తర్వాత.. బీఆర్‌ఎస్ నేతలు హస్తం పార్టీలోకి క్యూ కడుతున్నారు. గత పదేళ్లుగా కేసీఆర్ వెంట నడిచిన నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీల్లో చేరుతున్నారు. ఇప్పటికే కే కేశవరావు, కడియం శ్రీహరి వంటి వారు బీఆర్‌ఎస్‌కు గుడ్ బై చెప్పగా.. తాజాగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కూడా కారు

మిగతా 2లో..





# భారాస.. అయోమయం..జగన్నాథం

- ఏంచేసేటట్టు లేదు • కడియం నిట్టూర్పు
- కాంగ్రెస్‌లోకి మమ్మల్ని ఆహ్వానించారు
- రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటాం
- కావ్యను ఆశీర్వదించాలని కార్యకర్తలకు వినతి
- పార్టీలో సమన్వయ లోపం ఉందన్న కావ్య
- పార్టీ శ్రేణులు సహకరించలేదని ఆరోపణ

**హైదరాబాద్(జనంసాక్షి):** భారాస నేతలు అయోమయంలో ఉన్నారని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆ పార్టీని వీడేందుకు సిద్ధమైన ఆయన తదుపరి కార్యాచరణపై దృష్టి సారించారు. కాంగ్రెస్ ఆహ్వానం నేపథ్యంలో ఆ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు కుమార్తె కావ్యతో కలిసి మంత్రుల నివాస ప్రాంగణంలో తన అనుచరులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ నేతలు తనను పార్టీలోకి ఆహ్వానించారని, రెండ్రోజుల్లో నిర్ణయం

మిగతా 2లో..

# భాజపా ఎమ్మెల్యేలను ముట్టుకోవద్దు

**కాంగ్రెస్‌పార్టీలో చేర్చుకోవద్దు : భాజపా నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**హైదరాబాద్(జనంసాక్షి):** తమ ఎమ్మెల్యేలను ఒక్కరిని ముట్టుకున్నా, 48 గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘటుగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని, అసలు మీ తమ్ముడు రాజగోపాల్ రెడ్డి మీతో టచ్‌లో ఉన్నారో లేదో తెలుసుకోవాలని మంత్రి కోమటిరెడ్డిని ప్రశ్నించారు.బీజేపీ గేట్లు తెరిస్తే 48 గంటల్లో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవ్వడం ఖాయమని మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కోమటిరెడ్డితో పాటు మరో ఐదుగురు మంత్రులు బీజేపీ అధిష్ఠానంతో టచ్‌లో ఉన్నారని ఆయన

మిగతా 2లో..

# సీకెంట్‌పైల్ పద్ధతే ఎందుకు?

## ఇదే విధానం అమలు చేయాలని ఎందుకు నిర్ణయించారు?

## కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంపై ఎన్‌డీఎస్‌ఏ కమిటీ లోతైన అధ్యయనం

**హైదరాబాద్(జనంసాక్షి):**కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా గోదావరిపై నిర్మించిన ఆనకట్టల డిజైన్‌లో సీకెంట్ పైల్ కటాఫ్ వాల్ పద్ధతి ఎలా ముందుకు వచ్చింది? ప్రతిపాదన వచ్చిన వెంటనే వేగంగా ఎలా కార్యరూపం దాల్చింది సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీఓ) సీకెంట్‌తో పాటు ఆర్‌సీసీ దయాఫ్రం ఇచ్చినా సీకెంట్ పైల్స్ కటాఫ్ వైపు ప్రాజెక్టు ఇంజినీర్లు మొగ్గు చూపడానికి కారణాలేమిటన్న అంశాలపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల బృందం లోతుగా అధ్యయనం చేస్తున్నట్లు తెలిసింది.ఇందుకు సంబంధించి గుత్తేదారులు, ప్రాజెక్టు ఇంజినీర్లు, సెంట్రల్

మిగతా 7లో..



# మరో ఆప్ మంత్రిని ప్రశ్నించిన ఈడీ



**దిల్లీ(జనంసాక్షి):** దేశ రాజధానిలో మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును మరింత వేగవంతం చేసింది.ఈ వ్యవహారంలో ఇప్పటికే దిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్‌ను కస్టడీలోకి తీసుకోగా.. తాజాగా మరో మంత్రికి సమన్లు జారీ అయ్యాయి.దిల్లీ మంత్రి కైలాశ్ గహ్లోత్‌కు ఈడీ శనివారం నోటీసులిచ్చింది. విచారణ నిమిత్తం ఈ రోజే దర్యాప్తు సంస్థ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. దీంతో ఆయన ఈడీ కార్యాలయానికి వెళ్లారు. కేసుకు సంబంధించిన మంత్రిని ప్రశ్నించిన ఈడీ అధికారులు.. ఆయన వాంగ్మూలాన్ని రికార్డ్ చేసినట్లు తెలుస్తోంది. గహ్లోత్ ప్రస్తుతం కేజ్రీవాల్

మిగతా 2లో..


# నేడు కాంగ్రెస్‌కు.. రేపు ఇతరులకు..

## రాజకీయ పార్టీలకు సీనియర్ నేత చిదంబరం హెచ్చరిక



**దిల్లీ(జనంసాక్షి):** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదాయపు పన్ను అంశంలో కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలు పేరిట రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు వచ్చినట్లు తెలిసింది. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం రాజకీయ

మిగతా 2లో..



# మే రికార్డులు.. మార్చిలోనే బద్ధలు

- దీనికి తోడు కానున్న వడగాలులు
- నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

## భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం • తాగునీటికీ కటకటే..

**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగిపోతోంది. ఒకవైపు వ్యవసాయం కోసం, మరోవైపు పరిశ్రమలు, గృహ అవసరాలకు విద్యుత్?ను భారీగా వినియోగిస్తున్నారు. దీంతో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగిపోయిందని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. గత ఏడాది మే నెలలో 15,497 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఈసారి మార్చి నెలలోనే 15,623 మెగావాట్ల అత్యధిక డిమాండ్ ఏర్పడినట్లు చెబుతున్నారు.ఇది రాబోయే నెలలో 16,500ల మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తోంది. గతేడాది మార్చి నెల సరాసరి విద్యుత్ వినియోగం 57.84 మిలియన్ యూనిట్లు ఉండగా, ఈ ఏడాది మార్చి నెలలో సరాసరి విద్యుత్ వినియోగం 70.96 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. అంటే సుమారు 22.7 శాతం విద్యుత్ అత్యధికంగా పెరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా ప్రతి ఏటా 8 నుంచి 10 శాతం మాత్రమే విద్యుత్ వినియోగం జరుగుతుంది. కానీ ఈసారి అంచనాలకు మించి విద్యుత్ వినియోగం పెరిగిందని అంచనా వేస్తున్నారు. ఇప్పుడున్న డిమాండ్ ప్రకారం 100 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం అవుతుంది. అందుకోసం ప్రతిరోజూ పవర్‌ఎక్ఛేంజ్‌లో సుమారు 60 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంటుందని తెలుస్తోంది. మిగిలింది గతంలో మన దగ్గర విద్యుత్ ఉన్నప్పుడు, ఇతర రాష్ట్రాలకు అందజేసిన విద్యుత్‌ను ఇప్పుడు మన రాష్ట్రానికి వినియోగించుకునే వెసులుబాటు ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ సీజన్‌లో విద్యుత్ వినియోగం 90 మిలియన్ యూనిట్లకు చేరుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.ప్రతిరోజూ మూడంచెల సమీక్షలు

మిగతా 2లో..

# కేటీఆర్‌పై క్రిమినల్ కేసు

**బంజారాహిల్స్ పీఎస్‌లో నమోదు**

**హైదరాబాద్(జనంసాక్షి):** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. దిల్లీకి రేవంత్‌రెడ్డి డబ్బులు పంపారని ఇటీవల కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో..



# అదనపు ఎస్పీల పాత్రపై దర్యాప్తు ముమ్మరం

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా మారనున్న భుజంగరావు, తిరుపతన్నల స్టేట్‌మెంట్‌లు

## ఇద్దరినీ సస్పెండ్ చేసిన డీజీపీ



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను రెండో రోజు దర్యాప్తు బృందం కస్టడీలోకి తీసుకొని విచారిస్తోంది .వీరి స్టేట్‌మెంట్ కీలకంగా మారడంతో పాటు మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు శుక్రవారం అరెస్టు అయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ వేయనున్నారు.ఆయన ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా

మిగతా 7లో..

# నేటి నుంచి కేసీఆర్ జిల్లాల పర్యటన

- ఎండిన పంటల పరిశీలన • నేడు జనగామ,భువనగిరి జిల్లాల్లో పర్యటన
- పంటలు పరిశీలించి రైతులతో ముఖాముఖి • ఏర్పాట్లు చేస్తున్న బిఆర్‌ఎస్ నేతలు



**నల్గొండ(జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు అడుగంటిన వేళ.. చాలా చోట్ల పొట్ట దశకు వచ్చిన పొలాలు ఎండిపోతున్నాయి. దీంతో రైతన్నల దిగులును తగ్గించి వారిలో భరోసా నింపడానికి బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం నుంచి ఆయన ఉమ్మడి నల్గొండ

మిగతా 2లో..

# యుద్ధం వద్దంటూనే..

### ఇజ్రాయెల్‌కు అమెరికా రెండు వేల బాంబుల సరఫరా

**న్యూయార్క్(జనంసాక్షి):**ఇజ్రాయెల్ దళాలు గాజాలోని రఫాపై సైనిక దాడులతో విరుచుకుపడుతున్న సమయంలో ప్రపంచ దేశాలతో సహా అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది.అయినప్పటికీ తన మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు యుద్ధంలో సహాయ సహకారాలు అందిస్తూనే ఉంది.తాజాగా కొత్త ఆయుధ ప్యాకేజీలో భాగంగా ఇజ్రాయెల్‌కు రెండు వేలకు పైగా బాంబులు, ఫైటర్ జెట్‌లను సరఫరా చేసినట్లుగా అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంతే కాకుండా వార్షిక సైనిక సహాయంగా 3.8 బిలియన్ డాలర్లను అందజేసింది.కాగా ఇజ్రాయెల్‌కు ఆయుధాల బదిలీపై వైట్‌హౌస్ స్పందించలేదు. వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం కూడా ఈ విషయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. గతేడాది అక్టోబరు 7న దక్షిణ ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయెల్ సైనికులు చేపట్టిన అమానవీయ దాడులపై అంతర్జాతీయంగా విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అమెరికా ఇజ్రాయెల్‌కు ఆయుధాలు సరఫరా చేయడం విమర్శలకు దారి తీసింది. గాజాపై జరిగిన దాడుల్లో ఇప్పటి వరకూ 32,000 మంది వ్యక్తులు మరణించినట్లు పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.గాజాలో తక్షణ కాల్పుల విరమణను కోరే తీర్మానంపై ఓటింగ్‌కు అమెరికా దూరంగా ఉంది. ఇజ్రాయెల్‌కు సైనిక నిధులు నిలిపివేయాలని డెమొక్రటిక్ పార్టీలోని కొందరు సభ్యులు జో బైడెన్‌ను కోరినా ప్రభుత్వం వాటిని పెడచెవిన పెట్టింది. గాజాలో కొనసాగుతున్న సంఘర్షణ, ఇజ్రాయెల్ సైనిక దాడికి అమెరికా మద్దతివ్వడంతో అనేక మంది అరబ్ అమెరికన్లు బాధపడుతున్నారని శుక్రవారం ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ బైడెన్ అంగీకరించారు.

# మీ పాలనలో బిసిలకు ఒరగబెట్టిందేమిటీ?

### పదవులన్నీ మీచేతుల్లోనే పెట్టుకున్నారుగా

### బిసి సంక్షేమంపై చర్చకు సిద్ధమా

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు పొన్నం సవాల్

**హైదరాబాద్(జనంసాక్షి):**భారాస పాలనలో బడుగు, బలహీన వర్గాలకు ఏం న్యాయం చేశారో కేటీఆర్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉండగా మీరే అన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి.. ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక కులగణన చేపట్టామన్నారు. భారాస పాలనలో జరిగిన మోసాలన్నీ ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయ న్నారు. గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన మోసాలు అన్ని బయటకు రావడంతో ఆ పార్టీ నేతలు అయోమయంలో పడ్డారని ప్రభాకర్ అన్నారు. శనివారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత కేసీఆర్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఏమి న్యాయం చేశారో మాజీ మంత్రి కేటీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. మీరే అన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బలహీన వర్గాలకు ఏమి చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అధికారం వచ్చాక కులగణన చేపట్టామని తెలిపారు. 16 కులాలకు కార్పొరేషన్లు కేటాయించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే అడిగే స్వేచ్ఛ తమకుందని చెప్పారు. 23 ఏళ్లలో బీఆర్ఎస్‌లో బలహీన వర్గాలకు ఏ ఒక్కరికి న్యాయం చేయలేదన్నారు. బీజేపీ బలహీన వర్గాల వ్యక్తిని అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ నేతలపై విమర్శలు చేసే ముందు కేటీఆర్ వొళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

# నెదర్లాండ్స్‌లో కలకలం

### పౌరులను బందీలుగా మార్చిన సాయుధుడు..




**అమెస్టర్‌డామ్(జనంసాక్షి):**నెదర్లాండ్స్‌లో ఓ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఇడె(ఇటవ) పట్టణంలోని పలువురు పౌరులు బందీలుగా మారారు. ఆయుధాలు, పేలుడు పదార్థాలతో వచ్చిన ఓ వ్యక్తి వారిని ఒక క్లబ్‌లో బంధించినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ వార్త కలకలం సృష్టిస్తోంది.ఈ విషయం వెలుగులోకి రాగానే భద్రతా దళాలు రంగంలోకి దిగాయి. రిమోట్ కంట్రోల్డ్ రోబో, పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసే బలగాలను మోహరించారు. దగ్గర్లో ఉన్న 150 ఇళ్లను ఖాళీ చేయించారు. ఎవరూ ఉద్రిక్త ప్రాంతం వైపు రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు. అయితే ఈ ఘటన వెనక ఉగ్రకోణం ఉందని చెప్పడానికి ఎలాంటి ఆనవాలు లేవని పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఇంతకుమించి వివరాలు వెల్లడించేందుకు నిరాకరించారు. అమెస్టర్‌డామ్‌కు 85 కి.మీ.దూరంలో ఉన్న ఇడె పట్టణంలోని నైట్‌క్లబ్‌లో బందీలను ఉంచినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ ప్రాంతానికి రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# తాగునీరు,కరెంటు కష్టాలు ఉండొద్దు



చుగా ఇదే స్థాయిలో డిమాండ్ ఉంటుందని విద్యుత్తు అధికారులు అంచనా వేశారు. వేసవి అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు సరఫరా చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా, పంటలు ఎండిపోకుండా, పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు. గత ఏడాది (2023) జనవరి నుంచి మార్చి వరకు సగటున రోజుకు 239.19 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయింది. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల్లో రోజుకు సగటున 251.59 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా జరిగింది. గత ఏడాది మార్చి 14న 297.89 మిలియన్ యూనిట్లు సరఫరా అత్యధిక రికార్డు కాగా.. ఈ ఏడాది 308.54 మిలియన్ యూనిట్లతో కొత్త రికార్డు నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ గత ఏడాదితో పోలిస్తే విద్యుత్తు సరఫరా మెరుగు పడింది.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బోర్ వెల్స్, బావులన్నింటినీ తాగునీటి అవసరాలకు వాడుకోవాలని, సమీపంలో ఉన్న నీటి వనరులన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సమస్య ఉన్న చోట తక్షణ పరిష్కారాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. వేసవి కోసం ప్రత్యేకంగా గ్రామాల వారీగా డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని చెప్పారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర స్థాయి నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో తాగునీటి కొరతను అధిగమించేందుకు వాటర్ ట్యాంకులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ట్యాంకర్లు బుక్ చేస్తే ఆలస్యం లేకుండా 12 గంటల్లోపు అవసరమైన చోటికి చేరేలా చూడాలని, అందుకు సరిపడేన్ని ట్యాంకర్లు సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# భారాస.. అయోమయం.. జగన్నాథం

ప్రకటిస్తానని చెప్పినట్టు తెలిపారు. కడియం ఏ నిర్ణయం తీసుకున్నా మద్దతిస్తామని ఆయన అనుచరులు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా భారాస బలహీనపడిందన్న కడియం.. పార్టీ నేతల నుంచి సహకారం లభించలేదని తెలిపారు. ఓడిపోయే పార్టీ నుంచి పోటీ వద్దని కావ్య అనుకున్నట్టు చెప్పారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేయమని పిలుపు వచ్చిందని, అందరి అభిప్రాయం మేరకు నిర్ణయం ఉంటుందన్నారు. ఆరూరి రమేష్ వద్దంటేనే కావ్యకు టికెట్ ఇచ్చారని చెప్పారు. తనను విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదన్న ఆయన.. కావ్యను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈమేరకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక ప్రకటన చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తలతో కడియం శ్రీహరి శనివారం నాడు సమావేశం అయ్యారు. పార్టీ మారుదామా వద్దా అని కార్యకర్తలను కడియం అడిగారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోలేమని కడియంకు కార్యకర్తలు చెప్పారు. మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెంటే ఉంటామని ఏక వాక్య తీర్మానాన్ని కడియం శ్రీహరి అనుచరులు చేశారు. అయితే కార్యకర్తల నిర్ణయాన్ని బట్టి తాను నడుస్తానని కడియం తెలిపారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. తాను పార్టీ మారుతున్నానంటే బీఆర్ఎస్ పార్టీకి భయమెందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు పసునూరి దయాకర్, ఆరూరి రమేష్ పార్టీ మారితే లేని అభ్యంతరం తన విషయంలో ఎందుకని నిలదీశారు. తన రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి ఆరోపణ లేదని చెప్పారు. తనపై ఒక్క పెట్టి కేసు కూడా లేదన్నారు. తన కుమార్తె కడియం కావ్యకు ఎంపీ టిక్కెట్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. ఉద్యమ కారులకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉపయోగిస్తానని తెలిపారు. జిల్లాల్లో పక్క నియోజకవర్గాల్లో అభివృద్ధి జరిగిందని.. ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ మాత్రమే వెనుకపడిందని కడియం శ్రీహరి అన్నారు. అలాగే బీఆర్ఎస్‌పై కడియం కావ్య తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలు దందాలు ఎక్కువ చేస్తుంటారని ఆరోపించారు. పార్టీ మారక ముందే తమపై విమర్శలు చేస్తున్నారన్నారు. రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాము ప్రతిపక్షంలో ఉన్నట్లుండేదని చెప్పారు. ఇప్పుడు కూడా అధికారులు తమ మాట వినడం లేదని కావ్య తెలిపారు. ఎన్ని రోజులు ఈ పరిస్థితి అని కడియం శ్రీహరి ఆలోచించారని పేర్కొన్నారు. అందుకే కడియం శ్రీహరి సమక్షంలోనే బీఆర్ఎస్‌పై కావ్య విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నుంచి వచ్చిన ఆహ్వానంపై సమాలోచనలు జరిపామని తెలిపారు. గత కొంతకాలంగా పార్టీలో నాయకుల మధ్య వచ్చిన విభేదాల కారణంగానే తాము పార్టీ వీడేందుకు సిద్ధమైనట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తే తనను గెలిపించే వాతావరణం ఇక్కడ లేదని అయినా పార్టీ టికెట్ ఇస్తే పోటీ చేసేందకు సిద్ధపడినట్లు పేర్కొన్నారు. తమకు ఎవరూ మద్దతు ఇచ్చే పరిస్థితులు లేని కారణంగానే పోటీ నుంచి తప్పుకున్నట్లు వివరించారు. ఈ విభేదాలు, నాయకుల మధ్య సమన్వయ లోపమే బీఆర్ఎస్ ప్రతిష్ఠను దిగజారుస్తోందని తెలిపారు. తమ నియోజకవర్గాన్నికి ఈ మధ్య కాలంలోనే మాజీ మంత్రి హరీష్ రావు వచ్చినటప్పుడు కూడా సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపించిందన్నారు.

### కేటీఆర్‌పై క్రిమినల్ కేసు

రూ.2,500 కోట్లు వసూలుచేసి అధిష్ఠానానికి పంపారని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత బత్తిన శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హనుమకొండ స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేసి బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన మేయర్ విజయలక్ష్మి

పార్టీని వీడతారంటూ ప్రచారం జరుగుతోంది. ఇలా లోక్ సభ ఎన్నికల వేళ బిఆర్ఎస్ గట్టి షాక్ తగిలింది. జీహెచ్ఎంసీ మేయర్ జీ.విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. దీపాదాస్ మున్షీ సమక్షంలో మాఎ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు, భారాస స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కూడా హస్తం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. త్వరలోనే వీరు పార్టీలో చేరనున్నట్లు సమాచారం. అంతకుముందు మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికలు పోరుగా కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హస్తం కండువా కప్పి ఆమె పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్.. దీపాదాస్ మున్షి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ జాయిన్ అయ్యారు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ కె కేశవరావు కూడా రోజు కాంగ్రెస్ లో చేరనున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ను వీడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇక, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా పార్టీకి గుడ్ బై చెప్పనున్నారు. కడియం కూతరు వరంగల్ బీఆర్ఎస్ ఎంపీగా పోటీ చేయలేనని తప్పుకున్న సంగతి తెలిసిందే. ఇకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ ఇకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎక్కువమంది గెలిచారు. దీంతో గ్రేటర్ పరిధిలో ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడం ద్వారా రానున్న లోక్‌సభతో పాటు.. కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొంద చ్చనే అంచనాలో హస్తం పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. కీసరలోని ఓ ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గం నేతలతో కాలేరు వెంకటేశ్ ఆదివారం సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. తన భవిష్యత్తు కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ నేతలతో కాలేరు వెంకటేష్ టచ్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. గత నాలుగు రోజులుగా కాలేరు వెంకటేష్ పార్ట కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అందుబాటులో లేకపోవడంతో ఇవాల్టి కేటీఆర్ అంబర్ పేట పర్యటన వాయిదా వేసుకున్నారు. రెండు, మూడు రోజుల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కూడా బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లోకి వెళ్తారనే ప్రచారం జరుగుతోంది.

### తిరుమల ఘాట్‌రోడ్‌లో ప్రమాదం..

మహిళ మృతి

**తిరుమల(జనంసాక్షి):**తిరుమల మొదటి ఘాట్‌రోడ్‌లో జరిగిన ప్రమాదంలో ఓ మహిళా భక్తురాలు మృతి చెందింది. ఏనుగుల ఆర్చి సమీపంలో కారు అదుపుతప్పి డివైడర్‌ను దాటుకొని చెట్టును ఢీకొట్టింది.ఈ ఘటనలో బెంగళూరుకి చెందిన భవాని మృతి చెందింది. అశ్విని ఆసుపత్రిలో బాధిత కుటుంబాన్ని ఈవో ధర్మారెడ్డి పరామర్శించారు. శ్రీవారిని దర్శించుకొని వస్తుండగా తిరుగు ప్రయాణంలో ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

### కేజ్రీవాల్ సతీమణికి.. కల్పనా సోరెన్ సంఘీభావం

**దిల్లీ(జనంసాక్షి):**మద్యం విధానం కేసులో అరెస్టయిన ఆప్ చీఫ్ కన్వీనర్, దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే జేఎంఎం అధినేత, ఝార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్ శనివారం సునీతా కేజ్రీవాల్‌ను కలిశారు. దిల్లీలోని నివాసానికి చేరుకుని.. ఆమెకు సంఘీభావం తెలిపారు. ఈ ఇద్దరు శక్తిమంతమైన మహిళల భేటీని చూసి భాజపా భయపడుతుందని దిల్లీ మంత్రి ఆతిశీ 'ఎక్స్' వేదికగా వ్యాఖ్యానించారు."సునీతను కలిసి.. ధైర్యం చెప్పాను. స్నేహితురాలిగా వారి సమస్యలను అర్థం చేసుకోగలను. ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన ముఖ్యమంత్రులను లోక్‌సభ ఎన్నికల వేళ అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య దేశంలో సాధారణ విషయం కాదు. ప్రస్తుత సంక్షోభ సమయంలో మొత్తం ఝార్ఖండ్.. దిల్లీ ముఖ్యమంత్రికి అండగా నిలుస్తోంది. కలిసికట్టుగా ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నాం" అని కల్పన పేర్కొన్నారు. ఈ భేటీపై ఆతిశీ స్పందిస్తూ.. "తమ భర్తలపై కేంద్ర సంస్థల అధికార ఒత్తిడికి బెదరని ఈ ఇద్దరు మహిళల సమావేశాన్ని చూసి భాజపా భయపడుతుంది. వారిద్దరి ధైర్యానికి సెల్యూట్" అని ట్వీట్ చేశారు.ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీ వాల్ అరెస్టును ఆయన సతీమణి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

# నేటి నుంచి కేసీఆర్ జిల్లాల పర్యటన

వ్యాప్తంగా పర్యటించనున్నారు. కెసిఆర్ పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు చేశారు. కెసిఆర్ వెంట భారీగా వచ్చేందుకు వీలుగా కార్యకర్తలను తరలించనున్నారు. ఎక్కడికక్కడే కార్యకర్తలను సమీకరించాలని నిర్ణయించారు. పర్యటలనో భాగంగా కెసిఆర్ నేరుగా రైతుల వద్దకు వెళ్లి, వారి బాధలు అడిగి తెలుసుకోనున్నారు. ఈ క్రమంలో ఆయన రైతులకు భరోసా, ధైర్యం కల్పించనున్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటనలో కేసీఆర్ సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించి, పంట పొలాలను పరిశీలించనున్నారు. ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిన పొలాలను పరిశీలించ నున్నారు. 11:30కు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, అర్వపల్లి, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 1 గంటలకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1:30 వరకు సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు.మధ్యాహ్నం 2 గంటలకు క్యాంపు ఆఫీసులోనే భోజనం చేస్తారు. 3 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30కు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి తిరిగి ఎర్రవెల్లికి బయల్దేరతారు. రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించి రాత్రి 9 గంటలకు ఫాంహౌజ్ చేరుకుంటారు. సాగునీరు అందక పంటలు ఎండిపోయి, అకాల వర్షాలతో దెబ్బతిని అల్లాడుతున్న రైతాంగానికి ధైర్యాన్ని నూరిపోసేందుకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖం రావు స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. పలు జిల్లాల్లో ఎండిన పంటలను పరిశీలించి రైతులను ఓదార్చనున్నారు. ఆదివారం ఆయన నేరుగా రైతుల వద్దకు వెళ్లి, మీకు మేము అండగా ఉంటామన్న భరోసా కల్పించ నున్నారు. సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాల్లోని పలు మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. 11:30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండలం, అర్వపల్లి మండలం, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1:30 గంటల వరకు సూర్యాపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే లంచ్ చేయనున్నారు. 3 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. మధ్యా హ్నం 3:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి ఎర్రవెల్లికి బయల్దేరనున్నారు.

### మే రికార్డులు.. మార్చిలోనే బద్ధలు

నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మొదట సీఎండీలు, సీజీఎంలు, ఎస్?ఈలతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత సీజీఎంలు ఎస్ఈలు, ఈడీలు, ఏఈ స్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. డీఈలు, ఏఈలు క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షలు నిర్వహిస్తున్నారు. విద్యుత్ సరఫరా తీరుపై ప్రతి రోజూ ఉదయం 8:30 గంటలకు అన్ని జోన్ల సర్కిళ్ల సీజీఎం, ఎస్ఈలతో ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో గతేడాది మార్చిలో 15,497 మెగావాట్లుగా ఉన్న గరిష్ఠ విద్యుత్ డిమాండ్, ఈనెల 08వ తేదీన 15,623 మెగావాట్ల డిమాండ్ ఏర్పడింది. గతేడాది మార్చి 14న 297.89 మిలియన్ యూనిట్లు అత్యధిక విద్యుత్ వినియోగంగా నమోదవగా, ఈ ఏడాది మార్చి 14వ తేదీన 308.54 మిలియన్ యూనిట్ల అత్యధిక డిమాండ్ నమోదు అయ్యింది. రాబోయే రోజుల్లో మరింత డిమాండ్ పెరగనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

### మరో ఆప్ మంత్రిని ప్రశ్నించిన ఈడీ

కేబినెట్‌లో హోం, రవాణా, న్యాయ శాఖ మంత్రిగా ఉన్నారు. మద్యం విధానంపై ముసాయిదాను తయారు చేసే సమయంలో అప్పటి ఆప్ కమ్యూనికేషన్ ఇంఛార్జ్ విజయ్ నాయర్.. గహ్లోత్ అధికారిక నివాసాన్ని వినియోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 1తో ఆయన కస్టడీ ముగియనుంది. ఇటీవల కోర్టు విచారణ సందర్భంగా జడ్జి అనుమతితో సీఎం స్వయంగా తన వాదనలు వినిపించారు. కేవలం నాలుగు వాంగ్మూలాలతోనే తనను అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు ఆప్ నేతల ఇళ్లల్లో దర్యాప్తు అధికారులు సోదాలు జరిపారు.కస్టడీలో ఉన్నప్పటికీ సీఎం అక్కడి నుంచే పాలన సాగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల తన సహచర మంత్రులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అయితే, కేజ్రీవాల్‌ను పదవి నుంచి తొలగించాలని తాజాగా దిల్లీ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. ఇదే విషయంపై గతవారం కూడా పిటిషన్ దాఖలవ్వగా.. న్యాయస్థానం దాన్ని కొట్టేసింది.

# ఎన్నికల మేనిఫెస్టో కమిటీ

### జాబితాను ప్రకటించిన భాజపా

**దిల్లీ(జనంసాక్షి):**రానున్న లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టో కమిటీ జాబితాను భారతీయ జనతా పార్టీ(భాజపా) శనివారం ప్రకటించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో 27మంది సభ్యుల కమిటీని భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారు.ఈ కమిటీకి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కన్వీనర్‌గా, పీయూష్ గోయల్‌ను కో కన్వీనర్‌గా పార్టీ నియమించింది.ప్యానెల్ సభ్యులలో వసుంధర రాజే, స్మృతి ఇరానీ, శివరాజ్ సింగ్ చౌహాన్, ధర్మేంద్ర ప్రధాన్, అర్జున్ ముండా, అశ్విని వైష్ణవ్, కిరెన్ రిజిజు మొదలైన భాజపా అగ్రనేతలు ఉన్నారు. కమిటీలో వీరితో పాటు అదనంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ, ఛత్తీస్‌గఢ్, గుజరాత్ ల ముఖ్యమంత్రులు విష్ణుదేవ్ సాయి, భూపేంద్ర పటేల్ సభ్యులుగా ఉన్నారు.ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి




లోక్‌సభలో 400 కంటే ఎక్కువ సీట్లు సాధించాలనే లక్ష్యంతో అధికార ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల బరిలోకి దిగింది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దించి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని ఇండియా కూటమి ప్రయత్నాలు మొదలుపెట్టింది.లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు విడతల్లో జరగనున్నాయి. దాదాపు 97 కోట్ల మంది అర్హులైన ఓటర్లు 543 మంది సభ్యులున్న పార్లమెంటు దిగువ సభకు ప్రతినిధులను ఎన్నుకోవడానికి తమ ఓటు హక్కును వినియోగించుకోన్నారు. జూన్ 4న ఫలితాలు వెలువడతాయి.

### నేడు కాంగ్రెస్‌కు.. రేపు ఇతరులకు

పార్టీలను హెచ్చరించారు."ఎన్నికల బాండ్ల ద్వారా భాజపా రూ.8,250 కోట్లు సంపాదించింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీపై ఆ ప్రభుత్వం రూ.135 కోట్ల ఫైన్ వేసింది. ఇది రాజకీయ పార్టీలు, ప్రజలకు ఓ హెచ్చరిక. భాజపా అన్ని పార్టీలను నిర్వీర్యం చేయాలని భావిస్తోంది. దాని అజెండా అయిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అసలు ఉద్దేశం 'ఒకే దేశం- ఒకే పార్టీ" అని విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ పార్టీకి ఐటీ విభాగం నుంచి వరుసగా నోటీసులు వస్తున్నాయి. 2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను(ఐటీ) విభాగం చేపట్టిన పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను ఇటీవల దిల్లీ హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. ఆ వెంటనే ఆయా మదింపు సంవత్సరాలకు పెనాల్టీ, వడ్డీ వసూలు నిమిత్తం హస్తం పార్టీకి రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు అందాయి.అంతకుముందు 2014-15 నుంచి 2016-17 మధ్య కాలానికి సంబంధించి ఆదాయపు పన్నుశాఖ చేపట్టిన పునఃపరిశీలనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కూడా హైకోర్టు తిరస్కరించింది. దీనికి సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి రూ.135 కోట్లను ఐటీ విభాగం రికవరీ చేసింది.

### బీజేపీ ఎమ్మెల్యేలను ముట్టుకోవద్దు

తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి, దిల్లీలో నితిన్ గడ్కరీని, అమిత్‌షాతో సమావేశమై షిందే పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారని మహేశ్వర్?రెడ్డి ఆరోపించారు. కోమటిరెడ్డిపై నమ్మకం లేక బీజేపీ పక్కన పెట్టిందని తెలిపారు. ఏ మంత్రి ఎప్పుడు తన సీటుకు ఎసరు తెస్తారోనని, సీఎం రేవంత్ రెడ్డికి భయంతో నిద్ర పట్టడం లేదని ఆయన ఎద్దేవా చేశారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ పార్టీ అభద్రతా భావంలో ఉందని మహేశ్వర్ రెడ్డి దుయ్యబట్టారు. సీఎం హోదాలో ఉండి కూడా కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు ఎందుకివ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. టెలిఫోన్ యాక్ట్ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదని, ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కొత్తగా ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తిన మహేశ్వర్‌రెడ్డి, ఆర్ అంటే రేవంత్ ట్యాక్సా లేక రాహుల్ ట్యాక్సా లేక రాజీవ్ ట్యాక్సా ఏంటో తమకు తెలియడం లేదని దుయ్యబట్టారు. రేవంత్ వసూళ్ల చిట్టా బీజేపీ నాయకుల వద్ద ఉందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ డబ్బును దేశ రాజకీయాలకు వాడుతున్నట్లు ఆయన ఆరోపించారు. భువనగిరి సీటును బీజేపీ రెండు లక్షల మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయులకు అభినందన ప్రోత్సాహకాలు, పలువురు ఉపాధ్యాయులకు సన్మానం




(ప్రత్యేక ప్రతినిధి/జనంసాక్షి)

విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి,ఉత్తమ ఫలితాల సాధనకై అంకితభావంతో కృషి చేస్తున్న పలువురు ఉపాధ్యాయులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ ఆధ్వర్యంలో 'ప్రతినెల అభినందన' పేరుతో ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సంధర్బంగా మార్చి నెలలో ముగ్గురు ఉపాధ్యాయులు ,పి.వాణిశ్రీ, విలాస్ జాదవ్, కాసుల సంతోష కుమార్ లను"ఉత్తమ సేవా ప్రతిభా ప్రశంసా పత్రము' జ్ఞాపిక , శాలువా ,పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించి ఉపాదాయుల, విశిష్టతలను సేవలను కొనియాడారు. సమాజానికి వెన్నెముక లాంటి ఉపాధ్యాయులను గౌరవిస్తే సమాజన్ని గౌరవించినట్టు నిర్వహించినట్టని అన్నారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి ప్రోత్సహిస్తే అన్ని రంగాల అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చినట్టు అవుతుంది అన్నారు. పారుపెల్లి ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాల సాధనకు విద్యార్థులు బంగారు భవిష్యత్తు కోసం, జ్ఞాన జ్యోతులను వెలిగించడానికి మరింత ఉత్సాహంగా పనిచేయాలని ఆకాంక్షించారు. వచ్చే ఏడాది ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాలలో అధిక ప్రవేశాలు జరగటానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.పావని, బి.బిక్కు, బాధావత్ నర్సింగ్, ఏ.సతీష్ కుమార్ పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితుల ఫిర్యాదులకు వెంటనే స్పందించాలి

- ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులలో త్వరితగతిన ఛార్జ్ షీట్ వేయాలి!
- నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి కన్విక్షన్ రేట్ పెంచాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్





(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పరిశోధనతో సమగ్ర విచారణ చేపట్టి నేరాల నియంత్రణ చేసి చట్టపరంగా సమగ్ర సాక్ష్యాధారాలతో నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలని అధికారులకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోనీ డీసీపీలు, ఏసీపీలు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ అధికారులతో కమిషనరేట్‌లో యుఐ కేసులు, గ్రేవ్ యుఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ యుఐ కేసులు, విమెన్ ఎగ్రెనెస్ట్ కేసులు, పిఓసిఎస్ఓ కేసుల పరిష్కారం, ఎన్ డి పిఎస్ యాక్ట్ కేసుల, ఎన్‌హెచ్ అర్సీ, ఎన్‌హెచ్ ఆర్సి, మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై సమీక్షా నిర్వహించారు. ఈసందర్బంగా సీపీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ 60 రోజులలో పూర్తిచేసి కోర్ట్ లో చార్జీషీట్ వేయాలని సూచించారు.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతోపాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రియ ఆధారాలతో దర్యాప్తు చేయాలి తద్వారా చట్టపరిధిలో నిందితులకి కఠినమైన శిక్షలు పడేలా చూడాలన్నారు. బాధితుల నుండి ఫిర్యాదులకు వెంటనే స్పందించాలి. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి. ఓల్డ్ పెండింగ్ ఉన్న కేసులలో ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తిచేసి త్వరగా డిస్పోజల్ చేయాలని లాంగ్ పెండింగ్ ఉన్న కేసులను రివ్యూ నిర్వహించి సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. ప్రతి సిడిపై లో ప్లాన్ అఫ్ యాక్షన్ ఉండాలని తెలిపారు. పెండింగ్ ఉన్న నాన్ బేలబుల్ వారెంట్స్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలన్నారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణలో, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులందరూ సమిష్టిగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలియజేసారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల,రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మద్య%శీ%,నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. అలాగే సరి హద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో కాంటాక్ట్ లో ఉంటూ అక్రమ రవాణాను సంబందించిన సమచారం షేర్ చేసుకోవాలని, సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేసి సీజ్ చేసిన నగదును డిస్ట్రిక్ట్ రిడ్రీసల్ కమిటీకి అప్పగించాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా మద్యం , నగదు అక్రమ రవాణ జరగకుండా ప్రత్యేక గస్తీ నిర్వహించి నిఘా ఉంచాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ వర్క్ బాగా చేయాలని సూచించారు. ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘువేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, సిసిఎస్ ఏసీపీ వెంకటేశ్వర్లు,ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, కమీషనరేట్ పరిధిలోని సీఐ, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## దుష్టశక్తుల ఆగడాలను తెలంగాణలో సాగనీయం

- మతాల మధ్య వైషమ్యాలు సృష్టించే రాజాకార్ సినిమాను బ్యాన్ చేయాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర




**హైదరాబాద్, మార్చి 30 (జనంసాక్షి) :** మత విద్వేషాలు రెచ్చగొడుతున్న దుష్టశక్తుల ఆగడాలను తెలంగాణలో సాగనీయమని, చరిత్రను వక్రీకరిస్తూ మతాల మధ్య వైషమ్యాలు సృష్టించే రాజాకార్ సినిమాను బ్యాన్ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ కె. ధర్మేంద్ర పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం హిమాయత్ నగర్‌లోని సత్య నారాయణ రెడ్డి భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్రలు సంయుక్తంగా మాట్లాడుతూ గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాలలో బీజేపీ ప్రజల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొడుతూ చీలికలు తెచ్చి అశాంతిని నెలకొల్పుతున్నదని, అదే విధానాలను తెలంగాణలోనూ అమలు చేయాలని ప్రజల మధ్య మతం రంగుతో అల్లర్లు నిర్వహించాలని బీజేపీ కుట్రలు పన్నుతున్నదని, ఈ దుష్ట చర్యలను రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలని, బీజేపిని రాష్ట్రం నుండి తరిమికొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఇటీవల మేడ్చల్ జిల్లా చెంగిచర్ల ప్రాంతంలో జరిగిన ఘటన అదే కోవలోకి వస్తుందని, రెండు మతాల మధ్య వైరుధ్యాలను సృష్టించి ఘర్షణలకు బీజేపీ తెరలేపిందని ఆరోపించారు. కేవలం ఎన్నికల సమయంలోనే బీజేపీ ఈ నీచపు అకృత్యాలకు పాల్పడటం సిగ్గు చేటు అన్నారు. అదే విధంగా రాజాకార్ సినిమాలో తప్పుడు చరిత్రను చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. అశేష త్యాగాలు చేసిన కమ్యూనిస్టుల త్యాగాల గురించి ఈ సినిమాలో ఎక్కడా చూపించలేదని విమర్శించారు.కమ్యూనిస్టుల నాయకత్వంలోనే ప్రజలు గ్రామ రక్షణ దళాలను ఏర్పాటు చేసుకొని పోలీసు, రజాకార్ల దాడులను తిప్పికొట్టారని గుర్తుచేశారు. గెరిల్లా దళాలు ఏర్పాటు చేసి బందూకు శిక్షణ నేర్పింది కమ్యూనిస్టులేనని వారు ఉద్ఘటించారు. ఈ దెబ్బతో దొరలు గ్రామాల నుండి పారిపోయారని, కమ్యూనిస్టులు భూసంస్కరణలు అమలు జరిపి 12 లక్షల ఎకరాల భూమి పంచారన్నారు. వెట్టి చాకిరి, బానిస విధానం రద్దైంది, రుణాలు, రుణ పత్రాలు, అప్పులు, వడ్డీలు రద్దయ్యాయని, స్త్రీలకు సమాన హక్కులు కల్పించబడ్డాయన్నారు. అంటరానితనం పోయి, కుల, మత వివక్షత లేకుండా కలిసికట్టుగా దొరలపై నాడు పోరాటం చేశారన్నారు. కమ్యూనిస్టు పోరాటం వలన గ్రామాల్లో పీడన, బానిసత్వం నుండి విముక్తి దొరికిందన్నారు. "దున్నేవాడికే భూమి" అనే నినాదం కమ్యూనిస్టులదని, దోపిడీకి వ్యతిరేకంగా భూస్వాములపై ఎర్రజెండా నీడలో పోరాడారన్నారు. గడీలు బద్దలు కొట్టి ప్రజలంతా కుల, మతాలకతీతంగా నిజాంపై పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులదని వారు అన్నారు. ఈ మట్టి మనుషుల త్యాగాల చరిత్ర వక్రీకరించడం, కేవలం మతకోణంలో ఈ పోరాటాన్ని చూపడం దుర్మార్గపు చర్యఅని, పీడనకు వ్యతిరేకంగా పీడితులు చేసిన గొప్ప పోరాటం నేటి మన తరాలకు ఆదర్శమని అన్నారు. అసలైన చరిత్ర పేరుతో ఈ వక్రీకరణలను చేస్తున్న కుట్రలను తెలంగాణ రాష్ట్ర యువత, ప్రజలు తిప్పికొట్టాలని, చరిత్ర ను వక్రీకరించే దుష్టశక్తులను భూగర్భంలో పాతరవేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ కునుకుంట్ల శంకర్, బిజ్జ శ్రీనివాసులు, టి.సత్యప్రసాద్, పేరబోయిన మహేందర్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

### యూజీసీ జారీ చేసిన నూతన మార్గదర్శకాలను
## వెనక్కి తీసుకోవాలి : పీడీఎస్‌యూ



**హైదరాబాద్, మార్చి 30 (జనంసాక్షి) :** యూజీసీ జారీ చేసిన నూతన మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు కోరారు. మార్చి 13వ తేది నాడు న్యూఢిల్లీలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్(యుజిసి) ఉన్నత స్థాయి సమావేశంలో వివిధ యూనివర్సిటీలు సొంతంగా నిర్వహించే పీహెచ్డీ ప్రవేశ పరీక్ష స్థానంలో జాతీయస్థాయిలో ఏక పరీక్ష (నెట్)ను ప్రవేశ పెట్టారు.ఇది ముమ్మాటికి ఆర్‌ఎస్ఎస్ డాక్యుమెంట్‌లోని మనువాద భావజాలాన్ని అమలు చేస్తూ ఒకే దేశం - ఒకే భాష-ఒకే మతం- ఒక పరీక్ష వంటి విధానాలు విద్యార్థులపై రుద్దడమేనన్నారు. ఈ నూతన పరీక్ష విధానంలో నెట్ ను మూడు కేటగిరీలుగా విభజించి అందులోని ఒకటవ కేటగిరిలో జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి అర్హత ఇచ్చారని, రెండో కేటగిరిలో ఫెలోషిప్ ఇవ్వకుండా కేవలం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి అర్హత ఇచ్చి మూడో కేటగిరిలో ఫెలోషిప్ గాని, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి అర్హత గాని ఇవ్వకుండా కేవలం పీహెచ్డీ కోర్సులో చేరేందుకు మాత్రమే అర్హత ఇచ్చారని గుర్తు చేశారు. అదీ ఒక సంవత్సరానికే పరిమితి విధించారన్నారు. నెట్ పరీక్ష ఇంగ్లీష్, హిందీ భాషలో ఉండడంతో దక్షిణ భారతదేశ విద్యార్థులు ఈ పరీక్షల్లో అధిక మార్కులు సాధించలేరన్నారు. దాంతో కేటగిరి వన్ లో వీరు ఫెలోషిప్ పొందలేరని, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి అర్హత కూడా కోల్పోతారని, వివిధ యూనివర్సిటీలలో ప్రతి ఏడాది పీహెచ్డీ ఖాళీలు భర్తీ చేసేందుకు తప్పని సరిగా పరీక్షలు నిర్వహించాలనే విధానం లేకపోవడం వలన యూజీసీ నెట్ లోని మూడవ కేటగిరి సాధించినప్పటకీ విద్యార్థులు ఏడాది కాలపరిమితి నిబంధన వలన కనీసం అడ్మిషన్ కూడా పొందలేని పరిస్థితి ఏర్పడనుందని తెలిపారు. యూజీసీ చైర్మన్ గా స్వయానా ఆర్ఎస్ఎస్ సభ్యులైన జగదీష్ కుమార్ ఉండడంతోనే ఈ ఏకపరీక్ష విధానం అతివేగంగా ముందుకొచ్చింది పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత ఈ విషయాన్ని బహిర్గతం చేసిన యూజీసీ సంస్థ విద్యార్థుల ఆందోళనలను ఎలక్షన్ కోడ్ పేరుతో అణచివేసే ఉద్దేశంతోనే ఇచ్చిందని, కొత్త విద్యా విధానంలోనే యుజిసిని రద్దు చేయాలని ఆ స్థానంలో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడిచే హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేయాలని ఉందని, కొన్నేల్లుగా ఎంతోమంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించిన యూజీసీని కూడా కనుమరుగు చేసే పరిస్థితి నేడు నెలకొందని, విద్య కాషాయీకరణ,ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణతో పూర్తిగా బ్రాహ్మణీకరించి, కేంద్రీకరణకు పూనుకున్నది.బ్రాహ్మణీయ మతోన్మాద సంస్థ ఆర్‌ఎస్ఎస్ కనుసనల్లో మోడి నాయకత్వంలో అనుసరిస్తున్న పాలకుల రాజకీయ కేంద్రీకరణ విధానాలతో ఈ 10 ఏళ్ల కాలంలో విద్యావ్యవస్థ భ్రష్టు పట్టిపోయింది.ఈ మతోన్మాద బ్రాహ్మణీయ బిజెపిని గద్దె దించితేనే రానున్న రోజుల్లో విద్యార్థుల యొక్క ప్రయోజనాలు రక్షించబడతాయన్నారు. దళిత బహుజనులకు చదువుకునే హక్కు పూర్తిగా కాలరాయబడుతుంది.ఏకపరీక్ష విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసాతూ దేశవ్యాప్తంగా విద్యార్థులు పోరాడేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## తాగునీటి సమస్య కనిపించొద్దు

- అత్యవసరం అయితే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** గ్రామాలలో తాగునీటి సమస్య కనిపించొద్దని, మంచినీటి సరఫరాలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే అందుకు ప్రత్యామ్నాయంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం వేసవిలో తాగు నీటి ఎద్దడి నివారణకు చేపట్టాల్సిన చర్యలు, వివిధ దశలలో ఉన్న పనుల పురోగతిపై ఆర్.డబ్ల్యూ.ఎస్, గ్రిడ్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడిఓలతో గ్రామ పంచాయితీల వారీగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 241 గ్రామ పంచాయితీలలో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సమీక్షలో గ్రామ పంచాయతీల వారిగా పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను మంచినీటి సరఫరా వివరాలను అడిగి తగిన సూచనలు చేశారు. గ్రామాలలో రిపేరులో ఉన్న బోర్లు, చేతి పంపులు, మంచినీటి పైపులైన్ల లీకేజీ మరమ్మత్తులు, నూతన పైపు లైన్ల నిర్మాణానికి ప్రత్యేకంగా (ఎస్.డి.ఎఫ్) డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి అన్ని గ్రామ పంచాయితీలకు 3.91 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. మంచినీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి పంచాయతి రాజ్, ఆర్ డబ్లుఎస్ అధికారులు అందచేసిన నివేదికల ఆధారంగానే నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఎక్కడైనా మంచినీటి సరఫరాలో ఇబ్బంది వస్తే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వేసవిలో నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైనప్పుడు ప్రత్యామ్నయ ఏర్పాట్లతో నీటి సరఫరాకు చేసేందుకు సిద్దంగా ఉండాలని కోరారు. మంచినీటి వనరులే కాకుండా ప్రైవేటు బోర్లు, బావుల ద్వారా గ్రామాలలో నీటిని అందించడానికి సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో ప్రైవేటు బోర్లు, బావులు ఇతర నీటి వనరుల వివరాలు సేకరించి నివేదికలు అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర పరిస్థితులలో వాటి ద్వారా గ్రామాల ప్రజలకు నీటిని సరఫరా చేయాలని అన్నారు. గ్రామాలలో ప్రజల అవసరాలకు ఎన్ని లీటర్ల నీరు అవసరం, గ్రామంలో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుల సామర్థ్యం ఎంత, ఎన్ని గంటలు బోర్లు నుండి ట్యాంకులు నింపవచ్చు, అనే అంశాలపై ప్రతి గ్రామ పంచాయితీ కార్యదర్శికి సమగ్రమైన అవగాహన ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలలో మరమ్మతులు జరుగుతున్న బోర్లు, చేతి పంపులను ఏప్రిల్ 4 వరకు పూర్తి చేసి నివేదికలు అందచేయాలని, ఎక్కడైనా మరమ్మత్తులు పూర్తికాకపోతే అందుకు కారణాలను ఎంపిడిఓ, ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బంది సంయుక్తంగా ధృవీకరణతో నివేదికలు అందచేయాలని ఆదేశించారు. వేసవి కాలం ముగిసేంత వరకు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎక్కడా త్రాగునీటికి ఇబ్బంది రావొద్దని ఆయన పేర్కొన్నారు. పురోగతిలో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని, మరమ్మత్తులకు వినియోగించే సామగ్రి నాణ్యతగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్పీ సిఈఓ విజయలక్ష్మి, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈఈ నిర్మల, డి.పి.ఓ నారాయణరావు, మండల ప్రత్యేక అధికారులు, ఎం.పీ.డి.ఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిపై వేటు

- జనంసాక్షి కథనానికి స్పందించిన అధికారులు


జనంసాక్షి
'అంతా నా ఇష్టం'గా ప్రధానోపాధ్యాయుడి తీరు
- మద్యం మత్తులో వచ్చి పాఠశాలలనే నిద్ర...

**మంగపేట మార్చి 30(జనంసాక్షి) :** ఈనెల 29 వ తేదిన జనం సాక్షి దినపత్రికలో 'అంతా నా ఇష్టం'గా ప్రధానోపాధ్యాయుడి తీరు అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించారు.మద్యం సేవించి పాఠశాల విధులకు హాజరై తరగతి గదిలోని బల్లాపై నిద్రించిన గంపోనిగూడెం ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయుడు సూరటి నాగేశ్వర్ రావు పై ఉన్నతాధికారులు కొరాడ జులిపించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న నాగేశ్వర్ రావు పై సస్పెన్షన్ వేటు వేస్తూ శనివారం జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులను జారీ చేశారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ బ్యూరో, మార్చి 30 (జనంసాక్షి) :** జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధించిన దస్త్రాలను పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. అలాగే రికార్డు రూంను తనిఖీ చేసి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తులపై ఆరా తీశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రికార్డులను డిజిటైజ్ చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ తనిఖీలో మండల తహసీల్దార్ విశాలాక్షి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహాజన సభ రసాభాస

- ప్రతిపక్షం ఓ వైపు... అధికారపక్షం మరోవైపు
- రైతు సభలో రాజకీయాలెందుకు!? : పాక్స్ చైర్మన్ మధుకర్ రెడ్డి
- సొసైటీ సభ్యత్వ సమావేశంలో రాజకీయాలెందుకు!?
- పాక్స్ చైర్మన్ ను బర్తరఫ్ చేయాలి : ఉపాధ్యక్షుడి డిమాండ్
- డైరెక్టర్ల సమావేశంలో ఇన్నిరోజులు ఏం చేశారు?
- డైరెక్టర్లను ప్రశ్నించిన రైతులు



**బయ్యారం, మార్చి 30 (జనంసాక్షి):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పాక్స్) ఆధ్వర్యంలో శనివారం సొసైటీ సభ్యత్వం కలిగిన రైతులతో మహాజన సభ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో సొసైటీ ఆడిటర్స్ రాజశేఖర్ రెడ్డి,పత్య నాయక్,పాలకవర్గ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరవగా... సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై పాక్స్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి వివరణ ఇచ్చారు.ఈ క్రమంలో ఒక్కసారిగా కొందరు డైరెక్టర్లు పాక్స్ చైర్మన్ రూ.43 లక్షలను లెక్కల్లో మాయం చేశారంటూ ఆరోపించడంతో ఒక్కసారిగా సభ అంతా రసాబాసగా మారింది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొందరు సొసైటీ కి సంబంధించిన పలు లావాదేవీలపై ప్రశ్నించడంతో కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వివాదం జరగడంతో సభ ప్రాంగణం దద్దరిల్లింది. ఈ నేపథ్యంలో సొసైటీ ఉపాధ్యక్షులు,కొందరు డైరెక్టర్లు పాక్స్ చైర్మన్ ను బర్తరఫ్ చేయాలంటూ అధికారులను డిమాండ్ చేశారు. నెల నెలా సొసైటీ డైరెక్టర్ల సమావేశంలో స్పందించకుండా ఇంతకాలం ఎందుకు మిన్నకున్నారని సభ్యత్వం కలిగిన కొందరు రైతులు డైరెక్టర్లను నిలదీశారు.అధికారుల చొరవతో వాదన సర్దుమనగడంతో సభ పునః ప్రారంభం కాగా సొసైటీ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ...పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు సొసైటీ అభివృద్ధి గానీ,సంఘం ద్వారా రైతులకు ప్రయోజనం కలిగే విధంగా ధాన్యం కొనుగోలు మరియు ఎరువుల అమ్మకాలుగానీ ఇతర వ్యాపారాల ద్వారా వచ్చినటువంటి లావాదేవీలను ప్రతి విషయంపై పూర్తి వివరాలతో లిఖిత పూర్వకంగా సొసైటీ ఆడిట్ చేయించామని,గత కొద్ది రోజులుగా బయ్యారం సొసైటీలో తప్పిదాలు జరిగాయని కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో ఉద్దేశ్యపూరకంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.వాటి పై సొసైటీ సభ్యులు కూలంకశంగా అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎవరలాంటి వారో మీరు తెలుసుకుని సొసైటీ పై, పాలకవర్గంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వ్యక్తులను నిలదీయాల్సిన బాధ్యత సంఘ సభ్యులకు ఉందని ఆయన అన్నారు.కావాలనే కొందరు వ్యక్తులు సొసైటీ అభివృద్ధిని జీర్ణించుకోలేక పాలకవర్గంపై, చైర్మన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఏదైనా అవినీతి నిజంగా జరిగి ఉంటే ఆధారాలతో ఆ వ్యక్తులు ఈ మహాజన సభకు వచ్చి సంఘ సభ్యుల ముందు ఎందుకు నిరూపించలేకపోయారు!? కావాలని సోషల్ మీడియాలో బద్నామ్ చేయడమే లక్ష్యంగా,సొంత ప్రయోజనాల కోసం సమాజాన్ని పక్కదారి పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

## ఓ విశ్వాసీ.. ఎక్కడికి నీ పరుగు?

ఓ విశ్వాసీ !
ఎక్కడికి నీ పరుగు ?
ఎక్కడి వరకు నీ పయనం ?
అక్కడి వరకు...
అంటే ఎక్కడి వరకు ?
కడవరకు కలువరి గిరి వరకు...
పరిశుద్ధుడు...
రక్షకుడు ప్రేమామయుడు...
పరమపావనుడని పిలువబడినా
ఏ పాపం ఎరుగకపోయినా...
రోమా సైనికులచే తిట్టబడిన...
క్రూరంగా కొరడాలతో కొట్టబడిన...
శిరస్సుపై ముళ్ళకిరీటం పెట్టబడిన...
ప్రక్కలో బల్లెంతో చెక్కబడిన...
చిత్రహింసలకు గురిచేయబడిన...
శిలువ వేయబడిన...
గొర్రెపిల్లలా వధింపబడిన...
సమాధి చేయబడిన...
మృత్యువును జయించి
మూడోదినాన తిరిగిలేచిన
నా దైవాన్ని దర్శించేంత వరకు...
కనులారగాంచి తరించేంత వరకు...
ఆ ప్రభువు పరిశుద్ధరక్తంతో
నా సకల పాపాలన్నీ
సంపూర్ణంగా కడగబడేంత వరకు...
ఆయన కృప ప్రేమ కరుణ
జాలి శాంతి సమాధానాలు
సదా నాపై కుండపోతగా
కుమ్మరించబడేంత వరకు...
నిత్య సత్యమైన స్వర్గతుల్యమైన
ప్రశాంతకరమైన జీవితాన్ని
నాకు ప్రసాదించేంత వరకు...
ప్రతినిత్యం ఆయన
సన్నిధిలో నిలబడి
పరిశుద్ధ గ్రంథాన్ని పఠించి...
దివారాత్రములు ధ్యానించి...
కన్నీటితో ప్రార్థనచేసి...
రక్షణభాగ్యాన్ని పొందేంత వరకు...
పరలోకరాజ్యంలో ప్రభువు
కుడిపార్శ్వాన కూర్చునేంత వరకు...
ఆగదు ఆగదు నా పరుగు...
ఆగదు ఆగదు నా పయనం..

**"కవి రత్న", "సహస్ర కవి**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**


# కాంగ్రెస్‌లోకి నిలువ నీరు

కాంగ్రెస్ పార్టీ మహా సముద్రం లాంటింది! ఎన్నో పిల్ల కాలువలు అందులో కలుస్తూ ఉంటాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది. గత తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన వెంటనే, ఆ పార్టీలో అధికారంలో ఉన్నపుడు పాల్పడిన పలు మద్యం, ఫోన్ టాపింగ్ లాంటి స్కాములు వెలుగు చూడడంతో, ఆ పార్టీ మనుగడ ఇబ్బందుల్లో పడింది. దీనితో అందులోని ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్సీలు, ఆగమాగం అయిపోతున్నారు. 90శాతం మంది జంప్ జిలానీలు అయిపోయారు. పార్టీలు మారుతున్నారు. కొందరు బీజేపీ లోకి కూడ వెళ్లిపోయారు. అయితే కాంగ్రెస్ పార్టీ లో సహజంగానే ఎక్కువ మంది చేరుతున్నారు. ఈ చేరికలు ఎలాంటి పరిశీల నలు లేకుండానే, విచ్చలవిడిగా జరుగుతున్నాయి. పార్టీలోకి పారే నీటి కన్నా ఎక్కువ నిలువ నీరు కూడ వచ్చి భారీగా చేరుతున్నది.

**అవుట్ డేటెడ్ నేతలతో...**

స్టాగ్ నేటెడ్ వాటర్ ఫ్లో లాంటి, ఎందుకు పనికి రాని అవుట్ డేటెడ్ నేతల చేరికలే ఎక్కువ కనిపిస్తున్నాయి. మా తాతలు నేతిని తిన్నారు, మా మీసాల వాసన చూడండి అనే వారే ఎక్కువ కనిపిస్తున్నారు. పైగా వీళ్ళు అంతా మూడు నాలుగు ఏండ్లుగా జనం నుంచి దూరంగా ఉన్న వారే, కొందరు అయితే





ఇంట్లో కూర్చున్నవారే సడన్ గే లేచి వచ్చి కాంగ్రెస్ లో చేరుతున్నారు.కొందరి చేరికలను సీనియర్ క్యాడర్ వ్యతిరేకిస్తున్నారు!వారి గురించి బాహాటంగా విమర్శలు చేస్తూ, పార్టీ నాయకత్వం ను తప్పు పట్టే పరిస్థితి వచ్చింది.

**వీరి వల్ల ఎవరికి ఉపయోగం?**

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ మంత్రులు కూడ ఉంటున్నారు. బర్త్ లు ఫుల్, డబ్బా ఫుల్ అనే పరిస్థితి ఉంది. ఏ పార్టీ నుంచి వీరు వస్తున్నారో, ఆ పార్టీకి, ఇప్పుడు వచ్చి చేరిపోతున్న తున్న పార్టీ,దేనికి, ఎవరికి ఈ జంప్ జిలానీలు పనికి రారు. చాలా మంది పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల వద్ద కొంత దండుకుందామని భావిస్తున్నవారే కనిపిస్తున్నారు. వీళ్ళ జీవితాలే సంపాదన కోసం అనే విధంగా పలువురు జంప్ జిలాని లు గా పేరు ఉన్న నాయకులే ఎక్కువ కనిపిస్తున్నారు.

**జంప్ జిలానీల కాలం :** ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి చేరిపోవడం అలవాటు ఉన్న నేతలకు మన దేశంలో కొదువ లేదు. ఇలాంటి వారు అంతా మన రాజకీయ నేతలు, అని చెప్పుకోడానికి సిగ్గు పడాల్సిన పరిస్థితి! అయినా రాజకీయ పార్టీలకు ఇలాంటి నడవలేని, కూర్చోలేని, సగం కాలు బయట, సగం బొంద లో అనే వారికే పదవులు కావాలి, సచ్చే దాకా పదవుల వ్యామోహం వీరికి పోదు, పదవులు లేకుంటే వీరు బతుకలేరు.

**చెత్త కొట్టుకొస్తున్నది..**

సీఎం రేవంత్ రెడ్డి జరా జాగ్రత్త పడాలి. క్రీం తక్కువ, చెత్త ఎక్కువ కాంగ్రెస్ లోనికి ఒక తుఫాన్ మాదిరి కొట్టుకుని వస్తున్నది. ఇలాంటి వాళ్ళు ప్రోటోకాల్‌ల పేరిట కాంగ్రెస్ లోని కుటుంబంలో చిచ్చు పెట్టకుండా చూడాలి! ఇదే స్టోరీ మళ్ళీ అవతల రిపీట్ కాకుండా చూసుకోవాలి! అవలి దొంగ, ఈ వలికి అనే పరిస్థితి తెచ్చుకోకుంటే మంచింది! పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ దర్వాజ తెరిచిందో లేదో నానా చెత్త అంతా దర్వాజ లోకి వచ్చేసింది!అదే గత పైరవీల పరంపరను మొదలు పెట్టేసింది! పాత క్యాడర్‌ను పక్కన తోస్తూ, ఈ ప్రోటోకాల్, కొత్త బిచ్చ గాండ్లు, ఎమ్మెల్యేల, మంత్రుల చుట్టూ తిరగడం, ఈ తురుమ్ ఖాన్ లు తమ స్థానం పదిలం చేసుకోడానికి నానా యాతన పడడం కొసమెరుపు.



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

# నేటి బాలలే రేపటి పౌరులు

నిర్బంధ విద్యాహక్కు చట్టం వచ్చి 14 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వ్యాసం. 6 నుంచి 14 ఏళ్ల వయస్సున్న పిల్లలకు ఉచితంగా విద్యనందించడమే ఈ చట్టం ముఖ్యోద్దేశం. ఈ చట్టం ఏప్రిల్ 1, 2010 నుంచి అమల్లోకి వచ్చింది. అమల్లోకి వచ్చింది అనేకంటే లోక్‌సభలో ఆమోదం పొంది 14 ఏళ్ల నుంచి అక్కడే ఉంది అనాలి. ఎందుకంటే ఎక్కడి వీధి బాలుడు అక్కడే ఏదోక నేరం చేసి దొరికితే జైల్లో ఉంటున్నాడు (జువైనల్ హోం). దొరకని వాళ్లు ఎందరో రౌడీలు, గుండాలు, రేపిస్టులుగా మారి సమాజానికి చీడపురుగుల్లా తయారవుతున్నారు. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దన్ క్యూర్. జైళ్లన్నీ నేరస్తులతో నింపి అక్కడ వారికి చదువులు చెప్పించి వారిలో పరివర్తన తెచ్చి



సంస్కరిస్తామనే బదులు ఆల్‌రెడీ వున్న ఈ విద్యాహక్కు చట్టంను పకడ్బందీగా అమలు పరిస్తే రౌడీలు, గూండాలు తయారవరు కదా. ఒకప్పుడు కుష్టువ్యాధి నిర్మూలనకు ఎన్ఎంఎ (నాన్ మెడికల్ అసిస్టంట్స్)లను నియమించి కుష్టువ్యాధిని నిర్మూలించినట్టుగా, ఈ వీధి బాలల కోసం ఒక ప్రత్యేక ఫోర్స్ ఏర్పాటుచేసి నిర్బంధ విద్యను అమలు చేయాలి. ఒక 10 సంవత్సరాల్లో నైతిక విలువలు కలిగిన, విద్యావంతులైన ఒక తరం బయటకొచ్చి నేరరహిత సమాజం ఏర్పడుతుంది. ఈ విషయంపై రేవంత్‌రెడ్డి, మన కొత్త ముఖ్యమంత్రి తగు శ్రద్ధ తీసుకుని ఆర్‌టీఈ చట్టం వచ్చిన 14 సంవత్సరాల్లో ఏ ముఖ్యమంత్రీ చేయనిపనిచేసి నేర రహిత సమాజం ఏర్పరిచిన ముఖ్యమంత్రిగా కీర్తి గడిస్తారని ఆశిద్దాం.

**రూబెన్**
**9390250658**

## నేడు తల్లిగర్భంలో.. రేపు కాలగర్భంలో..

నేడు తల్లిగర్భంలో పుట్టి
రేపు కాలగర్భంలో కలిసిపోయే
ఈ మట్టి మనిషి
తన జ్ఞానంతో ఆర్జించిన
విజ్ఞానంతో ప్రకృతిలోని
పంచభూతాలను సైతం ఒకఆట
ఆడించగలనని తలపోస్తున్నాడు
నిజానికి...
ఈ రెండుకాళ్ళ వింతజీవి
ఒక విజ్ఞాని కాదు ఒక అజ్ఞానే...
గాఢాంధకారంలో తిరిగే ఒక
గబ్బిలమే..
ఎందుకు...?
తానొక అఖండజ్యోతినని అనంత
శక్తి
సంపన్నుడనని
విర్రవీగుతున్నందుకు...

తాను ఒక పాత్రధారినన్న...
ఆ సృష్టికర్తయే సూత్రధారియన్న
ఒక నగ్నసత్యాన్ని
గ్రహించకున్నందుకు...

తాను ధనం చేతిలో...
కాలం చేతిలో...కీలుబొమ్మన్న
ఒక పచ్చినిజాన్ని
మరిచిపోతున్నందుకు...

**"సహస్ర కవి"**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**

# రజాకార్ రాజకీయం..!

*రాజకీయ ప్రయోజనాల కోసం తీసినటువంటిది రజాకార్ సినిమా అనడానికి ఎలాంటి సందేహం అవసరం లేదు. సినిమా వినోదాన్ని, విజ్ఞానాన్ని కూడా పంచ లేకపోయింది. అధికారానికి మతం అండదండలు. మతం మానవత్వం మరచి, అధికారానికి అండగా నిలుస్తుందని చూపిన తీరు ప్రశంసనీయం. అన్ని కాలాల్లో జరిగింది. నేడు జరుగుతున్నది కూడా అదే! మత పెద్దలు అధికారంతో జతకట్టిన తీరు, ప్రజల మధ్య, మతాల మధ్య విద్వేషాన్ని ఎలా రేకెత్తించగలరో, ప్రజలను ఏ విధంగా తప్పుదారి పట్టిస్తారో దీనిద్వారా మనం అర్థం చేసుకోవచ్చు.*

స్వంత మతానికి చెందిన వారిని కూడా తమ అధికారానికి అడ్డం వస్తే చంపడానికి వెనకాడరని గ్రహించాలి. నిజాం పాలనలో జరుగుతున్న దుర్మార్గాలను, ప్రజల కష్టాలను, రజాకారుల అరాచకాలను, నిర్భయంగా వెల్లడించి, ప్రజల పక్షాన వార్తలు రాసే ఎడిటర్ షోయబుల్లాఖాన్ హత్యను రజాకార్ సినిమాలో చూపిన తీరు మనం గుర్తుంచుకోవాలి. రాజ్య విస్తరణ కాంక్షతో అంతులేని ఆగడాలు చేయటం, ధనరాశులను పోగు చేసుకోవటం, అందుకు ప్రజల కష్టార్జితాన్ని దోచుకోవడం, సహజ వనరులను కొల్లగొట్టడం అందులో భాగమే, అనే విషయాన్ని కూడా సినిమాను జాగ్రత్తగా గమనిస్తే అర్థమవుతుంది.

**ప్రజలంటే బానిసలే!**

అధికార పీఠంపై కూర్చున్న ఎవరైనా ప్రజలు తమ శాసనానికి లోబడి పని చేయాలని, అధికార పగ్గాలు చేపట్టిన ప్రభువు పాలనకు బానిసలుగా మసులుకోవాలని కోరుకుంటుంది. వారి అధికారాన్ని సవాల్ చేసే వారిని అంతమొందించ చాలని కుట్రలు పన్నుతుంది. స్వకుటుంబం, తన మతం లేదా సొంత పార్టీ నుండి అసమ్మతి తలెత్తితే సామ,ధాన, భేద దండోపాయాలను ఆచరిస్తారు. అయినా దరికి రాకుంటే చంపడానికి వెనుకాడరు. వ్యతిరేక వర్గీయులు, ప్రత్యర్థి పార్టీల వారైతే ఆ నాయకుడిని, ముఖ్యులను చంపడానికి లేదా ఆ కుటుంబంలోని మహిళలను మానభంగం చేయడానికి, ఇళ్లను కూల్చి నిలువ నీడ లేకుండా చేయడానికి కూడా సంసయించరు. వీరి ఎడల అధికారం వ్యవహరించిన తీరు చూసి ప్రతి ఒక్కరు భయంతో వణికి పోవాలని, రాజ్యానికి వ్యతిరేకంగా ప్రశ్నించే గొంతులు తలెత్తకూడదని భావిస్తుందని అర్థం చేసుకోవచ్చు.

**గుజరాతీలే దేశభక్తులుగా చూపే ప్రయత్నం**

సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను గొప్ప దేశభక్తుడిగా, ప్రజాపక్షపాతిగా చూపించే ప్రయత్నం పెద్ద ఎత్తున జరిగింది. నెహ్రూ ఒక మతానికి అండగా నిలబడి, నిజాం దుర్మార్గాలను అడ్డుకోలేక పోయాడని చూపించడానికి తీవ్రంగా శ్రమించారు. ఈనాడు దేశంలో ప్రభుత్వాన్ని నడుపుతున్నది, ఆర్థిక రంగంలో నంబర్ వన్, టూ స్థానంలో నిలబడింది గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారేననిచెప్పకనే చెబుతున్నారు. వీరి వలన ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని, దేశం ఆర్థికంగా పురోభివృద్ధి చెందుతున్నదని, శత్రుదేశాల నుంచి ముప్పును సమర్ధవంతంగా తిప్పికొడుతున్నదనే ప్రచారాన్ని పెద్ద ఎత్తున చేసే ప్రక్రియలో భాగమే రజాకార్. చరిత్ర ఆధారంగా, ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు కూడా అంచనా వేయాలి. నిజాం ప్రభువు తన అధికార పీఠాన్ని కాపాడుకోవడానికి వేసిన ఎత్తులు, చేసిన కుయుక్తులు అర్థం చేసుకోవాలి.

**మతకోణం వైపు మొగ్గు**

తెలంగాణలో నిజాం పాలనలో జరిగిన అరాచకాలు, ఆకృత్యాలు, మహిళలు, పసిపిల్లల ఎడల జరిగిన దారుణాలు అనేకం విస్మరణకు గురయ్యాయి. అరకొర చూపించినవి కూడా మతకోణంలో చూపించారు. ప్రపంచ పోరాట చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పూర్తిగా విస్మరణకు గురైంది. వెట్టి చాకిరి, దొరలు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కుల,మతాలకు అతీతంగా హిందువులు, ముస్లింలు, ఆధిపత్య కులాలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి. దున్నే వాడికి భూమి కావాలని, భూమి శిస్తూ రద్దు చేయాలని, వెట్టి నుంచి విముక్తి కావాలని, దొరల ఆధిపత్యాన్ని అంతం చేయాలని సాగిన చిరస్మరణీయ పోరాటాల ఉసెత్తలేదు.పోరాట యోధులు, అమరులు, త్యాగధనుల ప్రస్తావనే లేదు.

**హత్యలు, అరాచకాలు చేసిందెవరు?**

తెలంగాణలో ముస్లిం రాజు పాలన కొనసాగింది. అధికార సౌదంలో ముస్లింలే ఉద్యోగులుగా పెద్ద సంఖ్యలో పనిచేశారు. నిజాం రాజుకు సామంతులుగా వ్యవహరించిన దొరలు, భూస్వాములు ఏ కులానికి చెందిన వారు, ఏ మతానికి చెందినవారు అనేది చెప్పలేదు. జాగీర్దార్, జమీందార్, దేశ్ ముఖ్ లు ఏ మతంలో ఉండి, ఎవరికి ఊడిగం చేశారు అనేది కూడా లేదు. రజాకార్లు లేదా నిజాం సైన్యం చేసిన అంతులేని ఆగడాలకు మద్దతుగా నిలబడింది హిందూ మతానికి చెందిన ఆధిపత్య కులాల వారు కాదా? గడీలు ఏర్పాటు చేసుకున్న ఆదిపత్య కులాలకు చెందిన వారే కదా! మహిళలను,పెద్ద మనిషి అయిన వెంటనే ఆడబిడ్డల పశువుల మాదిరిగా అత్యాచారం చేసింది,పెళ్లి చేసుకున్న తర్వాత శోభనం భర్తతో కాకుండా ఈ కసాయి మూకలతో జరిపించింది ఎవరో తెలియదా.




ప్రజల పక్షాన పోరాడిన ఉద్యమకారులను చిత్రహింసలకు గురిచేసి,వారి ఇళ్లను ధ్వంసం చేసి,మేకలను,కోళ్లను కోసుకు తిని,వారి కుటుంబాల ఆడవాళ్ళను మానభంగం చేసి, చెట్లకు కట్టి ఉరితీసి అతి కిరాతకంగా చేసిన హత్యలకు అడ్డాలు దొరల గడిలే కదా, ఆ దొరలు మెజారిటీగా రెడ్డి, రావులే కదా! గడీల దారుణాలకు వ్యతిరేకంగా నాయకత్వం వహించింది కూడా రెడ్డి రావులే. వీరితో పాటు కొందరు ముస్లింలు,బీసీలు కూడా వున్నారు. తుపాకీ ఎత్తి, బరిసె పట్టి, కర్ర తిప్పి, కత్తుల కోలాటం ఆడడంలో ముందు వరుసగా నిలబడి, కలబడి, కవాతు నడిపి దొరతనాన్ని అంతం చేయడానికి ప్రాణాలను, కుటుంబాలను త్యాగం చేసింది దళితులు, కింది కులాల వారే!

**చరిత్రను మార్చలేరు....**

రాజాకార్ సినిమాపై జరిగిన చర్చలు, వచ్చిన విమర్శలు ఆలోచనపరులకు కొంత పని కల్పించింది. నడుస్తున్న ప్రచార పటాతోపం, వాట్సాప్ యూనివర్సిటీ అబద్ధాలు, అసత్యాలు, అర్థసత్యాలను పుంఖాను పుంఖాలుగా రాసి ప్రచారంలో పెట్టారు. కానీ చరిత్రను మరుగుపరచటం సాధ్యం కాదని మరోమారు తేలిపోయింది. వాస్తవాన్ని పాతరేసి అబద్ధాలను అందంగా చెప్పటంలో, నిసిగ్గుగా వాదించడంలో ఆరితేరిన ఓట్ల వేటగాళ్లు నేడు సిగ్గుతో తలదించుకోవలసి వచ్చింది.

నరహంతక నిజాంపై బాంబులు వేసింది ఎవరు. ప్రాణ భయంతో పరుగు పెట్టేలా చేసింది ఎవరు. హైదరాబాద్ నడి వీధిలో రజ్వి పరిగెత్తినప్పుడు రాళ్లు వేసింది ముస్లిం బిడ్డలేనని చూపించింది రజాకార్ సినిమాలోనే కదా! ఆ సీన్ లో కూడా ఖాసీం రజ్వి ముస్లిం ప్రజలలో మత విద్వేషాన్ని రగిలించడానికి చేసిన కుట్ర గమనించవచ్చు. కానీ ప్రజలకు మత విశ్వాసాల కంటే సాటి మనుషుల కష్టాలను, కన్నీళ్లను ఎక్కువగా ప్రేమిస్తారు. బాధితుల పక్షాన నిలిచి పనిచేస్తారని చరిత్ర గుర్తుచేస్తుంది. అందుకే నిజాం వ్యతిరేక పోరాటంలో మతం లేదు. సబ్బండ వర్గాలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి. హిందూ మతంలోని భిన్న కులాల వారితో పాటు ముస్లిం బిడ్డలు ఉన్న విషయాన్ని రజా కార్ సినీ దర్శక, నిర్మాతలు, నిర్వాహకులు ,మర్చిపోయినట్టు చేసినా, పౌర సమాజం, ముఖ్యంగా తెలంగాణ పౌర సమాజం గుర్తుంచుకోవాలి. గుర్తుంచుకుంటుంది కూడా. ఆ ఘటనలు మర్చిపోతే, పదేపదే గుర్తుకొచ్చేవి. మానని గాయాలు. అది "రాచపుండే". తెలంగాణను పాలించిన నిజాం రాజుల పాలనపై 1940 కాలం నుండి ఉధృతంగా సాగిన ప్రజా పోరాటాలు కేవలం హిందూ ముస్లింలు మధ్య జరిగిన వాటిగా చూపించడానికి ప్రయత్నించారు.

**వక్రీకరించే కుట్ర.. ఎన్నికల రంగుల కల**

నిజాంపాలనలో జరిగిన అరాచకాలు, రజాకార్ల ఆగడాలు, దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పూర్తిగా మర్చిపోయినట్టు నటించారు. వందలాదిమంది అమరులను అవమానపరిచారు ఆపరేషన్ పోలో పేరిట ఆనాటి నెహ్రూ నేతృత్వంలోని ప్రభుత్వం జరిపిన పోలీస్ చర్య వలన తెలంగాణను భారతదేశంలో విలీనం చేయడానికి నిజాం ఒప్పుకున్నాడు. దాని తర్వాత కూడా నాలుగేళ్లు సైన్యం మకాం వేసి తెలంగాణ ప్రజా పోరాటంపై ఎందుకు తుపాకులు ఎక్కుపెట్టిందో చెప్పలేదు. ప్రజలపై పన్నులు వేసి దుర్మార్గంగా వ్యవహరించిన నిజా%శీ% రాజును, తెలంగాణ ఆడపడుచులను మానభంగం చేసి, ప్రజలను ఊచకోత కోసిన ఖాసీం రజ్విని విదేశాలకు పారి పోవడానికి అవకాశం ఇచ్చారు. ఉక్కుమనిషి పటేల్ ఎందుకు అలా చేశాడో వివరించి చెప్పలేదు. ఇది పూర్తిగా తెలంగాణ ప్రజలను అవమానించింది. కేవలం రాబోవు ఎన్నికల్లో ఒక పార్టీ కొమ్ము కాయడానికి, మత విద్వేషాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవడానికి చేసిన ప్రయత్నంగానే భావించవచ్చు.

**నేను సినిమాలు చూడడం చాలా తక్కువే.**

రజాకార్ సినిమాపై జరుగుతున్న వాదోపవాదాల నేపథ్యంలో మా ఊరు గోదావరిఖనిలో ఈనెల 27న సెకండ్ షో సినిమా చూడాలని థియేటర్ వెళ్తే మనుషులు లేక షో రద్దు చేశారు. ఉదయం షో, మధ్యాహ్నం షో, ఫస్ట్ షో కూడా కేవలం 6, 18,26 మంది ప్రేక్షకులు మాత్రమే హాజరయ్యారని అక్కడి సిబ్బంది పేర్కొన్నారు. ఆఖరి రోజు సినిమా చూడడానికి రాత్రి తొమ్మిదిన్నార గంటలకు వెళ్తే నేను, నా మిత్రుడు శ్రీనివాస్ తప్ప ఎవరూ లేరు.ఇది ప్రజల నుంచి, ప్రేక్షకుల నుంచి ఈ సినిమాకు వచ్చిన మద్దతుగా భావిస్తున్నాను.

**మాదాసి రామమూర్తి**
**సామాజిక విశ్లేషకులు**

# చట్టసభల్లో మహిళా భాగస్వామ్యం పెరిగేదెప్పుడు?

ప్రపంచ దేశాలు మహిళా ప్రాతినిధ్యం 2022 లెక్కల ప్రకారం.అమెరికా' ఐరోపా 'సహారా ఎడారికి 'దక్షిణాన వుండే సబ్ సహారా 'ఆఫ్రికా ప్రాంతాలలో జాతీయ పార్లమెంట్లో ప్రపంచ సగటు 26.2 శాతం కన్నా ఎక్కువే మహిళలు ఎంపిలుగా వున్నారు.నేపాల్ లో 34 శాతం బంగ్లాదేశ్ 21 శాతం పాకిస్థాన్ 20 శాతం భూటాన్ 17 శాతం మన దేశం కన్న మెరుగుగా ఉన్నాయి.ఆసియా దేశాల్లో 19.2 శాతం అరబ్ దేశాల్లో 18.4 శాతం పసిఫిక్ దేశాల్లో 13.5 శాతం వుంది. మాన దేశం లో 10 నుండి 15 శాతం లోపు మహిళా ఎం 'పిలు వున్నారు..

ప్రపంచం మొత్తం మీద కేవలం రెండు దేశాల్లో మాత్రమే పార్లమెంట్లో 50 శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతినిధ్యం కలిగి వున్నారు. 2016జూన్ గణాంకాల ప్రకారం రువాండా దేశంలో 63.8శాతం బోలివియా లో 53.1 శాతం వుండగా 30 శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతినిధ్యం గల.దేశాల సంఖ్య పెరిగింది. రాజకీయాలలో మహిళల ప్రాతినిధ్యం ఇవ్వడంలో ఇతర దేశాల కంటే మన దేశం చాలా వెనుకబడి వుంది. పురుషులతో సరిసమాన సంఖ్యలో వున్న మహిళలు ఓటు హక్కును పురుషులతో పాటు సమానంగా వినియోగించుకున్నప్పటికి మహిళలకు చట్ట సభల్లో సముచిత స్థానం దొరకడం లేదు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ ఉన్నపటికీ 90 శాతం మగవారే పెత్తనం చెలాయిస్తున్నారు. సతుల స్థానములో పతులు అధికారం చెలాయిస్తున్నారు.

**ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు**

ప్రభుత్వం రాజకీయ రంగములో మహిళలను ప్రోత్సహించాలి. అందుకు అనువైన పాలన సామాజిక వాతావరణాన్ని కల్పించాలి. ఎన్నికల్లో పోటీ చేస్తే పురుషుల కన్న మహిళలకే విజయావకాశాలు ఎక్కువ వుంటాయి.మహిళలు పోటీ చేస్తున్న స్థానాలలో ఎన్నికల వ్యయం తక్కువ వుంటుంది. సమాజములో సగ బాగమున్న మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఇవ్వడం ద్వార మహిళలకు ప్రజాస్వామిక న్యాయం జరుగుతుంది. ప్రాతినిధ్య ప్రజాస్వామ్య లక్ష్యం నెరవేరుతుంది. మహిళలు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైతె నేర రహిత రాజకీయాలు అవినీతి రహిత పాలనను అందించవచ్చు. రాజ్యాంగంలో పొంద పరచిన స్త్రీ 'పురుష సమానత్వం అందరికీ సమాన అవకాశాలు కల్పించబడి సామాజిక 'ఆర్థిక 'రాజకీయ పంపిణీ న్యాయం సిద్ధిస్తుంది.

**ఎన్నికల కమిషన్ సమగ్ర సంస్కరణలు**

రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో కచ్చితమైన శాతాన్ని రిజర్వ్‌చేస్తేనే ఆయా పార్టీల గుర్తింపు కొనసాగుతుందనే నిబంధన ఎన్నికల కమిషన్ విధించాలని గిల్ ఫార్ములా సిఫారసు చేసింది. ఈ దిశగా ఎన్నికల కమిషన్ సమగ్ర సంస్కరణలు అమలు చేయాలి. పార్టీలు మహిళలకు సముచిత స్థానం అన్ని రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో వారి జనాభా



దామాషా ప్రకారం టికెట్లు ఇచ్చి వారికి చట్ట సభల్లో సముచిత స్థానం ఇవ్వాలి.పార్టీలు అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పాటిస్తూ మహిళలకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి.

ప్రభుత్వం మహిళా సాధికారిత కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాల మంత్రివర్గములో మహిళలకు స్థానం ఇవ్వాలి . నీతి ఆయోగ్ లాంటి ఉన్నత స్థాయి సంస్థల్లో రాజకీయ నిర్ణయాలలో స్త్రీ పురుషులకు సమాన భాగస్వామ్యాన్ని కలిపించాలి .లింగ వివక్షత స్త్రీ పురుషుల ఉపాధి 'ఉదోగ కల్పనలో వున్న అసమానతలు లింగ 'వివక్షత రూపుమాపాలి. మహిళా సాధికారిత సాధనకు మహిళలు పనిచేసే ప్రదేశాల్లో అనువైన వాతావరణాన్ని సృష్టించాలి. మహిళల మీద బాలికల మీద జరుగుతున్న హింస అత్యాచారాలను అరికట్టాలి. స్త్రీలకు పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించాలి. ప్రజా జీవితంలో రాజకీయ ఆర్థిక సామాజిక నిర్ణయాలలో శాసన నిర్మాణములో మహిళలకు క్రియ శీల ప్రాతినిధ్యం కల్పించాలి.స్త్రీలకు పురుషులతో పాటునాయకత్వానికి సమాన అవకాశాలు కల్పించాలి. మహిళా సాధికారిత ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గి సుస్థిరాభి వృద్ధి తో కాలుష్య రహిత పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతుంది. మహిళలు రాజకీయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి.మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి. మహిళలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలి. పాలనా సంస్థల్లో సహకార ఉద్యమంలో పౌర ఉద్యమాలలో మహిళలు చురుకుగా పాల్గొనాలి.

ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆశించి భంగపడకుండ మహిళలు తమ హక్కుల రక్షణ భద్రత సంరక్షణ సంక్షేమ పథకాల మీద చట్టాల మీద అవగాహన చైతన్యం పెంచుకోవాలి. ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రత్యక్ష ఎన్నికల్లో1/3 వంతు సీట్లు మహిళలకు కేటాయిస్తూ ప్రవేశ పెట్టిన చట్టాలు సమర్థవంతంగా అమలు చెయ్యాలి. రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో టికెట్లు ఇవ్వడానికి పార్టీల పరంగా విధి 'విధానాలు 'నియమ నిబంధనలు ఏర్పాటు చేసుకోవాలి. రాజకీయ పార్టీలు అనుబంధ విభాగాలలో పార్టీల రాష్ట్ర 'జిల్లా స్థాయి ఆఫీస్ భేరర్లలో మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలి.

(తరువాయి భాగం రేపు..)

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక కరీంనగర్**
**9440245771**



# జిల్లాలో రూ. 2,93,46,200 నగదు సీజ్





## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, మార్చి 30 (జనం సాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా హైదరాబాద్ జిల్లాలోని రెండు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఇప్పటి వరకు 2 కోట్ల 93 లక్షల 46 వేల 200 రూపాయల నగదు, రూ.52,27,165 విలువల గల ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఆరు గంటల నుండి శనివారం ఉదయం 6 గంటల వ్యవధిలో 6 లక్షల 47 వేల 500 నగదు, రూ.50,330 విలువ గల ఇతర వస్తువులు, 28.29 లీటర్ల మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. నగదు, ఇతర వస్తువుల పై 8 ఫిర్యాదులు రాగా అన్నింటిని పరిష్కరించామని, 7 గురి పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి జిల్లాలో ఇప్పటి వరకు 1545.76 లీటర్ల మద్యం పట్టుకోగా, ఈ సందర్భంగా 115 కేసులు నమోదు చేసి, 116 మందిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు.

# గెలిచి నిలిచేది దేశంలో నరేంద్రమోది..చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తేల్లి అనంతరెడ్డి



**చేవెళ్ల,మార్చి 30 (జనం సాక్షి)**
దేశంలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ళలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు తథ్యమని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తేల్లి అనంతరెడ్డి వెల్లడించారు. దేశంలో మోది గెలుపును చేవెళ్ల కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో గెలిచి నిలిచేది నరేంద్ర మోదీ అయితే చేవెళ్ళలో గెలిచి నిలిచేది కొండా విశ్వేశ్వర్ రెడ్డి అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మీడియాతో మాట్లాడుతూ... ప్రజలకు కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వెల్లడించారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి మచ్చలేని నాయకుడని ప్రజాసేవ సంకల్పంగా ఆయన ప్రజా ప్రస్థానం సాగుతుందని ప్రభుత్వ స్కూళ్లలో శానిటేషన్ ప్రోగ్రామ్స్ ఆయన జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచితంగా అందిస్తున్న కుట్టు మిషన్ లు యువతను చైతన్యం చేసేందుకు పార్లమెంటు స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉంటూ పార్టీ తలపెట్టిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటు కార్యకర్తలకు సైతం మార్గదర్శి అన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై ఎంపీ ఎన్నికల బరిలో ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి నేతృత్వంలో బిజెపి జెండా ఎగరవేస్తారన్నారు.

# ఉద్యోగ జీవితంలో రిటైర్మెంట్ సహజమే

## ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



**మొయినాబాద్,మార్చి 30,(జనం సాక్షి):**
ఉద్యోగ జీవితంలో రిటైర్మెంట్ అనేది ఒక కాల గమనమని ఇది ఉద్యోగాలు చేసే వారందరికి వర్తిస్తుందని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎన్డీఎఫ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు యూ పోచయ్యలు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని తోల్కట్ట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసిన భీమ్ రెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని మండల విద్యాధికారి వెంకటయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమం తోల్కట్ట ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేయగా వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు, విద్యార్థులు, యూటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఎసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యూ. పోచయ్యలు పాల్గొని ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ పొందిన భీమ్ రెడ్డి ఆయన సతీమణి సమతను కలిపి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు ఉపాధ్యాయులు వీడ్కోలు సన్మానంలో పిల్లను బహుకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగ రిత్యా పదవీ విరమణ అనేది సహజమేనని పేర్కొన్నారు. ఉద్యోగ రిత్య నిజాయితీగా పని చేస్తే విద్యార్థులు ఎన్నటికి మరచిపోరని పేర్కొన్నారు. పదవీ విరమణలో పూర్వ విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు భీమ్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో తనవంతు విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తు వారి అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు. అందరి కృషితోనే ఉపాధ్యాయులు అందరూ పని చేస్తూ యూటిఎఫ్ సంఘంలో బాధ్యులుగా పని చేశానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, మాణిక్ రెడ్డి, తోల్కట్ట మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నార్సింగి ప్రధానోపాధ్యాయులు విజయ్కుమార్, అజీజ్నగర్ పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్, సుధాకర్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ రాజధానిగా హైదరాబాదుకు మార్గం సుగమం

- **ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ కాన్ఫరెన్స్ ప్రారంభం**
- **ఇది భారతదేశంలోనే అతిపెద్ద కాన్ఫరెన్స్**

హైదరాబాద్, మార్చి 30 (జనం సాక్షి)
భారతదేశంలో అతిపెద్ద కాన్ఫరెన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్)పై 'ఏఐ డేస్ 2024' శనివారం హైదరాబాద్‌లోని జేఎన్టీయూలో ప్రారంభమైంది. దీనిని 'ఏఐ4సొసైటీ' థీమ్‌తో నిర్వహిస్తున్నారు. భాగస్వాముల సహకారంతో స్వేచ్ఛ ఈ రెండు రోజుల కాన్ఫరెన్స్ ను నిర్వహిస్తుంది. ఈ సదస్సులో రెండు వేల మందికి పైగా ఐటీ నిపుణులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, విద్యార్థులతో పాటు ప్రముఖ టెక్ కంపెనీల నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఏఐ, ఎంఎల్ నిపుణులు హాజరయ్యారు. ఈ సదస్సుతో హైదరాబాద్ ఏఐ రాజధానిగా మారేందుకు మార్గం సుగమం అవుతుంది. ఏఐ డేస్ వివిధ రంగాలకు చెందిన నిపుణులను ఒక చోటకు చేర్చింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హెల్త్‌కేర్, అగ్రిటెక్, ఫిన్‌టెక్, సెమీ కండక్టర్స్, ఎడ్యుటెక్, వివిధ స్టార్టప్‌లు – సమాజ శ్రేయస్సు కోసం ఏఐని నిర్మించడంలో ముందుకు సాగే మార్గం కోసం గూగుల్, ఫేస్‌బుక్ (మెటా) మైక్రోసాఫ్ట్, క్వాల్కామ్, మైక్రాన్, ఓజోనెటెల్, టెక్ వేదిక, డిజీక్వాన్టా, ఆర్కా మీడియా వర్క్స్ వంటి ఇతర సంస్థల స్పీకర్‌లు చర్చలలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏఐ పాలన, విధానపరమైన అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ సదస్సులో తెలుగు ఏఐ వాయిస్ అసిస్టెంట్‌ను ప్రారంభించారు. రైతులు, ఫ్రంట్‌లైన్ హెల్త్‌కేర్ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, ఇతరులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను యాక్సెస్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ ప్రాజెక్ట్ మాతృభాషలో సొంత స్వరాన్ని ఉపయోగించి ఏఐతో పరస్పర చర్యకు అవకాశం ఇస్తుంది. ఈ కాన్ఫరెన్స్‌లో పొలాల్లోని నీటి పంపులను రిమోట్‌గా ఆపరేట్ చేయడానికి తెలుగు ఏఐ వాయిస్ అసిస్టెంట్‌ను ఉపయోగించడంపై ప్రత్యక్ష ప్రదర్శన జరిగింది.




దీంతో రైతులు నీటి పంపులను భౌతికంగా ఆన్, ఆఫ్ చేసేటప్పుడు ఏర్పడే కరెంట్ షాక్ మరణాలను నివారిస్తుంది. ఈ సదస్సులో అధిక పనితీరు కలిగిన డిస్ట్రిబ్యూటెడ్ సూపర్ కంప్యూటర్‌ను ఆవిష్కరించారు. ఇది తెలంగాణాలోని పదివేల కంప్యూటర్‌లను కలుపుతుంది. ఇంటెన్సివ్ ఏఐ/ఎంఎల్ అప్లికేషన్‌లను అమలు చేయడానికి వాటిని కలిపి సూపర్ కంప్యూటర్‌గా మారుస్తుంది. ఏఐ అప్లికేషన్‌ను అమలుకు రోజుకు వేల డాలర్లు ఖర్చు అవుతుంది. ఈ వినూత్న పరిష్కారంతో అప్లికేషన్‌లను ఖర్చులో కొంత భాగానికి అమలు చేయడానికి కంప్యూటర్‌ల ఉపయోగించని/విడి సామర్థ్యాన్ని ఉపయోగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి ప్రయత్నం చేయడం ఇదే తొలిసారి. రెండు రోజుల ఈ సదస్సులో ఏఐ, ఎంఎల్‌పై అనేక కీనోట్‌లు, అరవై పైగా సెషన్‌లు కలవు. ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ గౌరవ్ రైనా, తెలంగాణ అడిషనల్ డీజీపీ శిఖా గోయెల్, సేల్స్‌ఫోర్స్ వీపీ, ఇంజనీరింగ్ డాక్టర్ జైదీప్ గంగూలీ, కంప్యూటర్ సైన్స్ దిగ్గజం డాక్టర్ కృష్ణ పాలెం పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో మొదటి రోజు ప్రముఖ వక్తలు పద్మభూషణ్ డాక్టర్ వీఎస్ రామచంద్రన్, టైమ్ మ్యాగజైన్‌లో ప్రపంచంలోని వంద మంది అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల జాబితాలో ఉన్నారు. మొబైల్ పేమెంట్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ గౌరవ్ రైనా, ఫౌండర్ సీటీవో ఓజోనెటెల్ చైతన్య, టెక్ మహీంద్రా వీపీ నాగ్ మల్లాది, స్వేచ్ఛా వ్యవస్థాపకుడు వై కిరణ్ చంద్ర, సీనియర్ సలహాదారు, సాలమండర్ నాగి వీ, ఫేస్‌బుక్ ఇండియా డైరెక్టర్ సునీల్ అబ్రహం, టెక్ వేదిక ఫౌండర్ సీఈవో సాయి ఎస్, స్వేచ్ఛ కార్యదర్శి ప్రవీణ్ చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్స్, రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

**శంషాబాద్, మార్చి 30 (జనం సాక్షి)**
భారత విద్యార్థి ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 25వ మహాసభలను శనివారం శంషాబాద్‌లో నిర్వహించారు. మహాసభలకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గత 9 నెలలుగా ప్రభుత్వం డైట్ బిల్లులు ఇవ్వడం లేదనీ, డైట్ బిల్లులు ఇవ్వకుండా సంక్షేమ వసతి గృహాలను ఎలా నిర్వహించాలని ప్రశ్నించారు. బిల్లుల మంజూరు కేవలం తెల్ల పేపర్లలో చూసుకోవడానికే కనిపిస్తున్నాయనీ, సంక్షేమ వసతి గృహాల అధికారుల అకౌంట్లలో డబ్బులు ఎందుకు వేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆర్థిక సంవత్సరం పూర్తి కావస్తున్నా బిల్స్ చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిదర్శనం అన్నారు. 7 వేల కోట్లకు పైగా స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలున్నాయనీ, విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్నా ఇప్పటికే ట్యూషన్ ఫీజులు చెల్లించని కారణంగా ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఒత్తిడి చేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్రంగా స్పందిస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శంకర్, ఎస్ఎ ఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే ప్రణయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షులు మస్కు చరణ్, జిల్లా కార్యదర్శులు గుండే శివ, జిల్లా కమిటీ సభ్యులు విప్లవ, మద్దెల శ్రీకాంత్, అరుణ్, శ్రీకాంత్, వేణు, స్టాలిన్, శివ, అరుణ్, అరవింద్, సుమంత్, నవీన్, వంశీ, అబ్లిష్, రాకేష్, వంశీ, వేణు పాల్గొన్నారు.




# సామాజిక సేవలో నిరంతర భాగస్వామ్యాన్ని కోరుకుంటా

## హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండా విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి, మార్చి 30 (జనం సాక్షి) :**
పుట్టి పెరిగిన సమాజంలో వీలైనంతవరకు ఇతరులకు సహకరించాలన్నది తన అభిమతమని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈమేరకు సమాజంలో ప్రతి ఒక్కరు సేవా గుణం కలిగియుండాలని స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ అశోక్ నేత తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ హెూప్, హెూప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో శనివారం నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలకు అశోక్ హజరయ్యారు. పాపిరెడ్డి కాలనీకి చెందిన వికాలాంగుడు వెంకటయ్యకి వీల్ చైర్ నిమిత్తం రూ 20,000 వేల రూపాయలను మెజిస్ట్రేట్ అశోక్ చేతుల మీదుగా అందచేయడం జరిగింది. హెూప్ ఫౌండేషన్ ఆద్వ ర్యంలో 73 వారాలుగా ప్రతి శనివారం అన్నదాన కార్యక్ర మం నిర్వహించడం పట్ల కొండ విజయ్‌ని మెజిస్ట్రేట్స్ అశోక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లభ్ ఆఫ్ హెూప్ ఆద్యక్షుడు తొపుగుండ మహిపాల్ రెడ్డి, ట్రెజరర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత్

## రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



**శామీర్ పేట్ మార్చి 30 (జనం సాక్షి):**
ప్రపంచ దేశాలకు అన్నం పెట్టే దేశంగా మన భారతదేశం వ్యవసాయంలో అభి వృద్ధి చెందుతుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం శామీర్ పేట్ మండలం తుర్కపల్లి జినోమ్ వాలీ పరిధిలో ఏటిజీసీ బయోటెక్ అగ్రి ఇన్నోవేషన్ బ్లాక్ సి కోసం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ముఖ్య అతిధిగా పాల్గొని భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి ప్రొఫె సర్ అర్జుల రాం చంద్రారెడ్డి మరియు ఏటీజీసీ బయోటెక్ అధికారులు ఘనస్వాగతం పలికారు. మంత్రి ఏటీజీసీ బయోటెక్ సంస్థ సౌకర్యాలు–రీసెర్చ్ ల్యాబ్‌లు, ప్రొడక్షన్ యూనిట్లను, ఇన్నోవేషన్ సెంటర్లను సందర్శించారు. అనంతరం ఏటీజీసీ బయో ఫౌండేషన్ యొక్క కొత్త బ్లాక్ సికి మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. వ్యవసాయ దేశమైన మన దేశంలో వ్యవసాయాన్ని కాపాడుకుని ప్రపంచ దేశాల్లో చాలా దేశాల్లో తినడానికి తిండి లేని రోజుల్లో అత్యధిక జనాభ కలిగిన మన దేశంలో వ్యవ సాయం భాగా అభివృద్ధి చెందిందన్నారు. దేశాన్ని గడగడలాడించినటువంటి కరోనా టైంలో అన్ని పనులు ఆగాయి గాని రైతుల పని మాత్రం ఆగలేదన్నారు. మన జాతి ఔనత్యానికి నిదర్శనం వ్యవ సాయం అన్నారు. వ్యవసాయానికి సరికొత్త పరిజ్ఞానాన్ని ఏటీజీసీ సంస్థ అందిస్తూ, ఏటువంటి క్రిమి సంహారక పురుగు మందులు లేని పంటలకు హాని చేయని ఉత్పాదనలను తయారు చేస్తు న్నామని ప్రొఫెసర్ రాంచంద్రా రెడ్డి చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. మట్టితోనే మనకు వ్యసాయం నేర్పిన ఘనుడు పద్మశ్రీ అవార్డు గ్రహిత చింతల వెంకట్ రెడ్డి అని కొనియాడారు. 40 సంవత్సరాలుగా తాను కూడా వ్యవ సాయం చేస్తున్నానని నేను చేసే వ్యవసాయంలో ఎలాంటి యూరియా వేయ నని చెప్పారు. అనంతరం ప్రొఫెసర్ రాం చంద్రారెడ్డి మరియు ఏటీజీసీ బయోటెక్ సీఈఓ వీ.బీ.రెడ్డి మాట్లాడుతూ.. వ్యవ స్థాయం ద్వారా వచ్చే క్రిమిసంహారక పురుగు మందుల ద్వారా వచ్చే వాతా వరణ మార్పులు, పర్యావరణ విధ్వంసం లాంటి సమస్యలను ఆపడానికి నూతన ఆవిష్కరణలు ఈ ఫౌండేషన్ ద్వారా చేయబోతున్నామని తెలిపారు మరియు కొత్త ఉత్పాదనలు మేము చేసి నిరూ పించామని చెప్పారు. పురుగు మందులు వాడకుండానే పురుగుల సంహారాన్ని చేసి రైతులకు మేలు చేయవచ్చన్నారు. దీని ద్వారా రైతులు మంచి దిగుబడులను సాదిస్తారన్నారు. భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధు లుగా ఐ ఏ ఎస్ రామ చంద్ర తేజవత్, ప్రొఫెసర్ అప్పారావు పొడిలే, నీలిమ సహారా ఇంటర్నేషనల్ గ్రూప్, మెరెడ్డి రాహుల్ రెడ్డి, డాక్టర్ కేఆర్‌కే రెడ్డి, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, బయో ఎస్తేటిక్స్, జి వి రెడ్డి, రాజేష్, వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ నాటుకో, ఏటిజిసి సంస్థ అధికారులు డాక్టర్ మార్కండేయ, మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ వీ.బి.రెడ్డి సీఈఓ, డాక్టర్ శశిధర్ బూర్ల తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన రాచకొండ సీపీ

**మల్కాజిగిరి,మార్చి 30 (జనం సాక్షి)**
రాచకొండ పోలీసు కమిషనరేట్‌లో పనిచేసి సాధారణ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులు రవి కుమార్, అడిషనల్ డిసిపి ట్రాఫిక్ 1, మోహన్ రెడ్డి ఎస్ఐ, సిసిఆర్ బి శ్రీరామ్ రెడ్డి, ఊమెన్ పోలీస్ స్టేషన్, ఉప్పల్, యాదయ్య, ఏఆర్ఎస్ఐ అంబర్ పేట, స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన రుపెందర్ రెడ్డి, ఏఎస్ఐ నాచారం లక్ష్మా రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, అంబర్ పేటలను రాచకొండ సిపి కార్యాలయంలో కమిషనర్ తరుణ్ జోషి పుష్పవి చాలా అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఉద్యోగ నిర్వహణలో సుధీర్ఘ కాలంగా అంకిత భావంతో పనిచేసి పదవీ విరమణ చేస్తున్న అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సూచించారు. సమాజసేవలో పాలు పంచుకోవాలన్నారు. రిటైర్ మెంట్ డబ్బును భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని డబ్బులను ఆచితూచి ఖర్చు చేయాలన్నారు. ఈ సందర్భంగా కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ బెనిఫిట్ ఫండ్ క్రింద 30,000 మరియు సొసైటీ పొదుపు మొత్తాన్ని చెక్కులను కమిషనర్ వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో సుగుణ, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు భద్రా రెడ్డి, ప్రసాద్ బాబు, రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు పూర్తి అవగాహనతో నిర్వహించాలి

- **ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్**
- **ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం**
- **ఎన్నికలు సజావుగా జరిగేలా బాధ్యతగా పనిచేయాలి**
- **హైదరాబాద్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి**



**హైదరాబాద్ సిటీ, మార్చి 30(జనం సాక్షి):**
ఎన్నికల విధులు పూర్తి అవగాహనతో నిర్వర్తించినప్పుడే ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. శనివారం బంజారా హిల్స్ లోని బంజారా భవన్ లో సెక్టార్ ఆఫీసర్లు, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈవీఎం, వీవీ ప్యాట్, బ్యాలెట్ పేపర్, మాక్ పోలింగ్, పిన్ సీల్ వినియోగం, సెక్టోరల్, మాస్టర్ ట్రైనర్ల విధులు బాధ్యతలు, తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ..మాస్టర్ ట్రైనర్లు ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో పిఓ, ఏపిఓ లకు శిక్షణ ఇచ్చేప్పుడు వారి సందేహాలను నివృత్తి చేయాలని, అందుకు ముందుగా నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కు తీసుకుంటున్న శిక్షణలోని ప్రతి అంశంపై పట్టు ఉండాలన్నారు. ఎన్నికల సిబ్బంది ఎంత అవగాహనతో పని చేస్తే ఎన్నికలు అంత బాగా జరుగుతాయన్నారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సరైన శిక్షణ ఇవ్వకపోతే తప్పులు జరిగే అవకాశం ఉంటుందన్నారు. మాక్ పోలింగ్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పీఓ, ఏపీఓలకు అన్ని విషయాలపై ఏ ఎల్ టిఎంలు స్పష్టంగా అవగాహన కల్పించాలని తెలిపారు. మాక్ పోల్ నిర్వహణ, ఈవీఎం ఆపరేట్ చేయడం, ప్రిసైడింగ్ అధికారుల విధులు, బాధ్యతలను, ప్రీ పోల్, పోలింగ్ తర్వాత చేయాల్సిన పనులు విడమర్చి చెప్పాలని, నిబంధనలను వివరించాలని సూచించారు. అదే విధంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై ప్రిసైడింగ్ అధికారులు చేయవలసినవి, చేయకూడనివి స్పష్టంగా వివరించాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్, పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో నెలకొని ఉన్న పరిస్థితులను ముందుగానే గమనిస్తూ, ఎప్పటి కప్పుడు ఎన్నికల అధికారుల దృష్టికి తేవాలని సెక్టోరల్ అధికారులకు సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలు సజావుగా జరగాలంటే సెక్టార్ అధికారుల పనితీరుపై ఆధారపడి ఉంటుందన్నారు. పోలింగ్ నిర్వహించు సిబ్బందికి ఏప్రిల్ ఒకటి, రెండవ తేదీలలో ఏఆర్ఓ స్థాయిలో శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగు శిక్షణలో పిఓ, ఏపిఓలతో పాటు శిక్షణకు హాజరు కావాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే వారందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా సెక్టోరల్ అధికారుల విధులు బాధ్యతలను ఆయన వివరించారు. విధుల పట్ల అలసత్వాన్ని ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా శిక్షణకు హాజరు కాని వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికలలో ఎలాంటి తప్పిదాలు జరిగినా ఎలక్షన్ కమిషన్ చేపట్టే చర్యలకు గురికావాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్, ఎన్నికల అదనపు కమిషనర్ అలివేలు మంగతాయారు, సెక్టోరల్ అధికారులు, జిల్లాస్థాయి, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేస్తాం

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**శేరిలింగంపల్లి, మార్చి 30 (జనంసాక్షి) :**
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించి తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కెసిఆర్‌కు కానుకగా అందించాల్సిన అవసరం ఉందని చేవెళ్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు మియాపూర్ డివిజన్ పరిధి నరేన్ గార్డెన్స్‌లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అద్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో ఆమె ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, బిఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి తదితరులు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని, అందరూ కలిసి కట్టుగా సమిష్టి కృషితో పనిచేసి అఖండ మేజరిటీతో గెలిపించి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు కానుకగా అందించాల్సిన అవసరం ఉందన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా అరికెపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించిన విషయాన్ని గుర్తు చేస్తూ అదే స్ఫూర్తి, పట్టుదలతో కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపిగా ఢిల్లీకి పంపించాల్సిన అవసరాన్ని ఎత్తి చూపారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, సీనియర్ నాయకులు మొబైల్ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



## అందరూ సుఖసంతోషాలతో ఉండాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 30 (జనం సాక్షి)**

అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం మహబూబ్ నగర్ గ్రామీణ మండలం లోని ఫత్తేపూర్‌లో బొడ్రాయి ప్రతిష్ఠ పండుగ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫత్తేపూర్ లోని భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కొండపై వెలసిన రామలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, చెన్నయ్య, పాండు, నర్సింహా, నరేష్, కృష్ణ జీ, నాయక్, బాలరాజు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక ఎంపీ సీటు గేలవదు

- రోజుకు 30 మందికి ఫోన్ చేయండి
- ప్రజలకు కేంద్ర పథకాలను వివరించండి
- 47 శాతం ఓట్లతో మనం ముందున్నాం
- బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు



**శివ్వంపేట మార్చి 30 (జనం సాక్షి):**

భారతదేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావాలనీ ప్రజలందరూ కోరుకుంటున్నారని బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు పేర్కొన్నారు. శివ్వంపేట మండల బిజెపి కార్యకర్తల సమావేశం మండల పరిధిలోని చండి గ్రామ శివారులో ఉన్న జె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కాకముందు దేశ ఆర్థిక పరిస్థితి 11వ స్థానంలో ఉండేదని, నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక భారత ఆర్థిక వ్యవస్థ 5వ స్థానానికి చేరుకుందని ఆయన గుర్తు చేశారు. డిసెంబర్ 5 వరకు ఒక్కొక్కరికి రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పటివరకు అతిగతి లేదని దుయ్యబట్టారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశంలో కాంగ్రెస్ దుకాణం బంద్ అవుతుందని రఘునందన్ జోస్యం చెప్పారు. అడగనిదే అమ్మయినా మనకు అన్నం పెట్టదని, బిజెపి శ్రేణులు, నాయకులు ప్రతిఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించి ఓట్లు అడగాలని ఆయన పిలుపునిచ్చారు. రోజుకు 30 మందికి ఫోన్ చేసి బిజెపికి ఓట్లు వేయమని అభ్యర్థించాలని, ఆయన శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. 500 సంవత్సరాలకు రామ మందిరాన్ని నిర్మించుకున్నామని, మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సముద్ర గర్భంలో ఉన్న శ్రీకృష్ణ జన్మస్థానమైన ద్వారకాకు వెళ్లి పూజ చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు కూడా గెలవద్దని ఇప్పటికే 47% ఓట్లతో మనం ముందున్నామన్నారు.

**బిజెపిలో చేరిన కొండల్ రావు**

భారత రాష్ట్ర సమితి పార్టీకి మండల పార్టీ కన్వీనర్ గా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన వెంకన్న గారి కొండల్ రావు తన అనుచరులతో కలిసి శనివారం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మురళీయాదవ్, జిల్లా నాయకులు, వాల్దాస్ మల్లేష్ గౌడ్, పాపగారి రమేష్ గౌడ్, రాజేందర్, బుచ్చేష్ యాదవ్, సంఘసాని సురేష్, నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దపులి రవి, వెల్దుర్తి శ్రీనివాస్ గౌడ్, నాయకులు రమణారావు, అశోక్ సాదుల, కాశ ఆంజనేయులు, బజరంగీ అంజి, ఎరుకలి బిక్షపతి, వంజరి శ్యామ్, వినోద్, భాస్కర్ లతోపాటు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం అన్ని సరిగ్గా ఉంటేనే లే-అవుట్లు ఆమోదం

### అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్.

**వనపర్తి బ్యూరో మార్చి 30 (జనం సాక్షి)**

ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 105 అనుసరించి అన్ని నిబంధనలు పాటిస్తేనే లే అవుట్ లు ఆమోదం పొందుతాయని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి లే-అవుట్ కమిటీ సమావేశం జరిగింది. ద్వారా మొత్తం 6 దరఖాస్తులు రాగా వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించటం జరిగింది. అన్ని నిబంధనలకు లోబడి ఉన్న లే అవుట్లను ఆమోదించి నిబంధనల అనుసారం లేని వాటిని కమిటీ ద్వారా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ తిరిగి పంపించారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, విద్యుత్తు, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం ఎలాంటి సౌకర్యాలు లే అవుట్లో ఉన్నాయో పరిశీలించటం జరిగింది. నిబంధనల ప్రకారం అంతర రోడ్లు, గ్రీనరి, మొక్కలు, ఎవెన్యు ప్లాంటేషన్, ఓవర్ హెడ్ ట్యాంకులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, డ్రైన్, సెప్టిక్ ట్యాంక్ , మాస్టర్ ప్లాన్, అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18 రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నయో లేవో పరిశీలించి కమిటీ నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీ రాజ్ మల్లయ్య, రోడ్లు భవనాలు శాఖ ఈఈ దేశ్యనాయక్ ఇరిగేషన్ శాఖ నుండి మధుసూధన్, విద్యుత్ శాఖ నుండి వేణు, టౌన్ ప్లానింగ్ అధికారి బి. వరప్రసాద్, కొత్తకోట తహశీల్దార్ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియామావళి కచ్చితంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి బ్యూరో మార్చి 30 (జనంసాక్షి)**

రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో(పీపీసీ) ఎన్నికల ప్రవర్తనా నియామావళి కచ్చితంగా అమలు చేయాలని, ఎటువంటి రాజకీయ సంబంధిత ఫ్లెక్సీలు, ఫొటోలు కేంద్రాల్లో కనిపించకూడదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల(పీపీసీ) ఇంఛార్జులకు, వ్యవసాయ శాఖ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వారి సొంత ఊర్లోనే సౌకర్యంగా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడమే ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని చెప్పారు. రబీ సీజన్ లో జిల్లావ్యాప్తంగా మొత్తం 2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వరి ధాన్యం వస్తుందని అంచాన వేసినట్లు, అందుకు తగ్గట్టుగా కొనుగోలు కోసం 244 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి మౌలిక సదుపాయాలతో ఏప్రిల్ పదో తేదీ లోపు ప్రారంభించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా టోకెన్ పద్ధతిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం అమ్ముకోవడంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలతో సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. ధాన్యం బరువు కొలిచే యంత్రాలు, గోనె సంచులు, టార్పాలిన్లు, రైతులకు చలువ నీడ ఏర్పాట్లు, తాగునీరు, తేమ కొలిచే యంత్రాలు వంటి అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ అనంతరం ఏ మిల్లుకు ట్రాన్స్ పోర్టు చేయాలనే అంశంపై అధికారులు ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం ట్యాబ్ ఎంట్రీ సహా ఇతర ప్రక్రియలు వేగంగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నియమావళికి విరుద్ధంగా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫొటోలు, ఫ్లెక్సీలు కేంద్రాల వద్ద కనిపిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తప్పనిసరిగా కనీస మద్దతు ధరకు సంబంధించిన వివరాలతో కూడిన ఫ్లెక్సీని అతికించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. నగేష్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంఛార్జులు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా సభ్యులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు..!



- చేసిన సేవలే గుర్తుండిపోతాయి
- పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 30 (జనం సాక్షి)**

ప్రతీ ప్రభుత్వ అధికారికి పదవి విరమణ తప్పదని, కానీ అధికారులు తమ పదవి కాలంలో ప్రజలకు చేసిన సేవలు శాశ్వతంగా గుర్తు ఉండి పోతాయని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. నారాయణపేట జెడ్పీ సి.ఈ.ఓ శైలజ పదవి విరమణ కార్యక్రమం శనివారం జిల్లా కేంద్రానికి సమీపంలో సింగారం చౌరస్తాలో గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జెడ్పీ సిఈఓ శైలజ ఆరు నెలల క్రితం ఇక్కడికి బదిలీ పై వచ్చారని, నల్గొండ నుంచి నారా యణ పేట కు వస్తుందా? లేదా అనే సంశయం నెలకొందని, కానీ ఆమె ఇక్కడికి వచ్చి ఈ ఆరు నెలల పాటు చిత్తశుద్ధితో పని చేశారని కితాబునిచ్చారు. శాసన సభ ఎన్నికల్లో గ్రీవెన్స్ కమిటీలోనూ పారదర్శకంగా విధులు నిర్వహించారని తెలిపారు. ప్రస్తుతం ఆమె విరమణ పొందుతుంటే ఒక మంచి అధికారి విడిపోతున్నట్లు అనిపిస్తోందన్నారు. శైలజ ఆమె భర్త ఇద్దరు ఈ వయసులోనూ చాలా ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. విది నిర్వహణలో ఆమె సహకారం మరవ లేనిదని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పదవి విరమణ పొందుతున్న జెడ్పీ సిఈఓ శైలజ మాట్లాడుతూ..నల్గొంగడలో విధులు నిర్వహించడం ఎంతో గర్వ కారణమని, అక్కడి నుంచి ఇక్కడికి వచ్చి ఇక్కడే విరమణ పొందడం జీవితంలో మరచి పోలేనని తెలిపారు. ఏ అధికారి అయినా తెలియని విషయాన్ని అడిగి తెలుసుకోవాలని, చేసే ప్రతీ పనిని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. సుదీర్ఘ కాలంగా తాను ఎంపిడిఓగా నల్గొండలోనే విధులు నిర్వహించానని, తొలిసారి 2014లో ఎలక్షన్‌లో మహబుబ్ నగర్ పని చేశానని గుర్తు చేశారు. అధికారులు నెగెటివ్ ఆలోచనలను తీసి వేయాలన్నారు. విరమణ పొందుతున్న సీఈఓ శైలజా దంపతులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి అనిత, డిడబ్ల్యుఓ నరసింహ, జిల్లా బీసి సంక్షేమాధికారి కృష్ణమాచారి, మత్స్య సహకార సంఘం జిల్లా అధికారి టైటస్ పాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కన్యాకుమారి, డిపిఆర్ఓ ఎం.ఎ. రషీద్, డిటిఓ యాదగిరి, ఇతర శాఖల జిల్లా అధికారులు, జెడ్పీ కార్యాలయ అధికారులు, సిబ్బంది, జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్




**వనపర్తి బ్యూరో మార్చి 30 (జనం సాక్షి)**

గ్రామాల్లో, మున్సిపాలిటీలలో తాగు నీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో తాగు నీటి సమస్యలు రాకుండా చూసేందుకు గ్రామాల్లో ఉన్న సమస్యలపై శనివారం మధ్యాహ్నం ఎన్. ఐ.సి. హాల్ నుండి మండల అభివృద్ధి అధికారులు, మిషన్ భగీరథ ఎఈలు, పంచాయతీ సెక్రటరీలతో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేతి పంపులు మరమ్మతులు చేయించాలని, బోర్లు సైతం పంప్ సెట్లు ఏమైనా మరమ్మతులు చేయించాల్సి ఉంటే వెంటనే చేయించాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు వృధా కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పబ్లిక్ నల్లాలు ఎక్కడైనా లేకుంటే వెంటనే బిగించాలని, ఇళ్లలో నల్లాలు లేకుండా ఉంటే చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రెటరీ లను ఆదేశించారు. ప్రతి ఇంటికి సమానంగా నీరు అందేవిధంగా చూడాలని మిషన్ భగీరథ నీటి సమస్య ఉంటే చేతి పంపులు బోర్ల ద్వారా తాగు నీరు అందించే విధంగా చూడాలని అదేశించారు. తాగు నీటి సమస్యలు ఉంటే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ఈఈ మేఘా రెడ్డి, జడ్పి అడిషనల్ సిఈఒ రామ మహేశ్వర రావు, ఎడిషన్ డిఆర్‌డి. ఓ నాగేంద్ర, డిఎల్‌పిఒఒ రఘునాథ్ రెడ్డి, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీ లు, మిషన్ భగీరథ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకీ మద్దతుగా నిలబడాలని కోరిన బిజెపి పార్లమెంట్ అభ్యర్థి

**వనపర్తి బ్యూరో మార్చి 30 (జనం సాక్షి)**

వనపర్తి పట్టణం జూనియర్ కళాశాల గ్రౌండ్, పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్ మరియు ఏకో పార్క్‌లో బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురామ్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మార్నింగ్ వాకర్స్ ను కలుస్తూ బిజెపికి మద్దతుగా నిలబడాలని కోరారు. ఈ సందర్భంగా మార్నింగ్ వాకర్స్‌తో బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ వేగంగా అభివృద్ధి చెందాలంటే మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ గద్దెనిక్కాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఐదవ స్థానంలో ఉన్న భారత్ మూడవ స్థానానికి చేర్చడమే గ్యారెంటీగా పెట్టుకున్న నరేంద్ర మోడీ గారికి మద్దతుగా నిలబడాలని ఆర్థిక వ్యవస్థ పురోగమన దిశలో ఉండి పరిశ్రమల ఏర్పాటుతో 140 కోట్ల జనాభాలో అత్యధిక శాతం ఉన్న యువత ఉపాధి అవకాశాలతో అగ్రరాజ్యాలతో పోటీ పడడం ఖాయమని కావున అందరూ నరేంద్ర మోడీకి మద్దతుగా నిలబడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలో తెలంగాణ రాష్ట్రంలోనే సూర్యాపేట తర్వాత ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే అత్యధిక కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని ఆసియాలోని ఒక మోడల్ ఐకాన్ బ్రిడ్జి సోమశిల దగ్గర నిర్మించబోతున్నారని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కూడా ఆర్థిక పురోగమన దిశలో దూసుకుపోతుందని బిజెపి పార్టీ లక్ష్యమైన 400 సీట్లలో నాగర్కర్నూల్ పార్లమెంటు స్థానం కూడా ఉండేలా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థిగా అవకాశం వచ్చిన నన్ను ఆశీర్వదించి మోడీ ఆధ్వర్యంలో దేశ సేవ చేయడానికి అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, ఏ రామన్ గౌడ్ సీతారాములు, సుమిత్రమ్మ కుమారస్వామి, ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, బాశెట్టి శీను, శ్రీనివాస్ గౌడ్, చిత్తారి ప్రభాకర్, పెద్దిరాజు ప్రవీణ్, కదిరే మధు, కొమ్ము సామేలు, సుగురు రాము, విక్రమ్ విజయసాగర్, రాయన్న సాగర్, అరవింద్ అరవింద్ రెడ్డి, మోహన్సాగర్ గోవిందు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు షి టీం భరోసా

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లాలో మహిళలు, విద్యార్థినిలు ఎవరైనా వేధింపులకు గురైన ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ చేసిన వెంటనే జిల్లా షి టీమ్ పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్,పోక్సో,షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ మొదలగు వాటి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, ప్రతి కళాశాలలో స్టూడెంట్స్, లెక్చరర్స్‌తో కలిసి యాంటీ ర్యాగింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయని తెలిపారు. షీటీమ్ కంప్లైంట్ క్యూ ఆర్ కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన పిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్ ను జిల్లాలో బస్ లలో, బస్ స్టాండ్ లలో, సినిమా హాల్ లు, స్కూల్స్, కళాశాలలు, ఇతర ముఖ్యమైన, రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని జిల్లాలో ఎవరైనా బాధిత మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలుచుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు క్యూ ఆర్ కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలని తమ ఫోన్ తో పోస్టర్ పై ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా అనే లింక్ వస్తుంది దీనిని క్లిక్ చేయగానే పిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుంది. అందులోని పేరు, లొకేషన్ తదితర వివరాలను పూరించి దరఖాస్తు చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీటీమ్ సాఫ్ట్వేర్ విభాగానికి చేరుతుంది. అక్కడ నిరంతరం పర్యవేక్షించే సిబ్బంది ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆ లొకేషన్ కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లొకేషన్ కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీటీంకు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలను ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712670398,లకు ఫోన్ చేసి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## కడియం, కేకే పార్టీ మారడం సిగ్గుచేటు

### బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్

**చేర్యాల మార్చి 30 (జనం సాక్షి):**

కడియం శ్రీహరి కే కేశవరావు బీఆర్ఎస్ పార్టీని వీడడం సిగ్గుచేటని బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2001 సంవత్సరంలో పుట్టిన పార్టీకి ఎంతో మంది వచ్చారు పోయారు చివరికి పార్టీ అలాగే ఉందిని, కేసీఆర్ నాయకత్వంలో ఇంకా బలంగా తయారయ్యింది తప్ప పార్టీకి ఎటువంటి నష్టం జరగలేదన్నారు. అధికార దాహంతో పార్టీ మారిన కేకే, కడియం శ్రీహరిలకు సిగ్గులేకుండా పార్టీకి ద్రోహం చేసి వేరే పార్టీలోకి వెళ్లినంత మాత్రాన పార్టీకి ఎటువంటి నష్టం లేదన్నారు. పార్టీ మారడంతో ఆయన భవిష్యత్‌ను ఆయన చేజేతులా నాశనం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ని కాదని వెళ్లిన వారికి పుట్టగతులు ఉండవన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహబూబ్ నగర్ జిల్లా ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు ముక్తార్ ఖాన్, శేఖర్, ఆరీఫ్, డబుల్ బెడ్రూం కాలనీ నుంచి పాండు, కళావతి ఆధ్వర్యంలో 200 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్న 6 గ్యారెంటీల పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్‌లో ఏ పార్టీకి ఇక స్థానం లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. క్రిస్టియన్ కాలనీలోని 523 సర్వే నెంబర్‌లో ఉన్న అన్ని సమస్యలను పార్లమెంటు ఎన్నికల అనంతరం వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అలాగే ప్లంబర్ అసోసియేషన్ సభ్యులకు కావాల్సిన కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, చేరికలు కమిటీ చైర్మన్ సత్తూరు చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బెక్కరి అనిత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, వాజిద్, మహేష్, ఊర్మిళ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పాలనను అంతమొందించాలి



- కాంగ్రెస్‌కు ఐటీ నోటీసుల వెనుక మోదీ కుట్ర
- ఎమ్మెల్యే,కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి
- సయ్యద్ అఖీల్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది
- సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, మార్చి 30 (జనంసాక్షి) :** సార్వత్రిక ఎన్నికల వేళ రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ ఆదాయ పన్ను విభాగం నుంచి నోటీసులు రావడం, ఈ కీలక సమయంలో తమ పార్టీని ఆర్థికంగా కుంగదీసేందుకు భాజపా చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ ఎన్నికలు జరగనున్న అత్యంత కీలక సమయంలో ఐటీ శాఖను తమపై ప్రయోగించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇప్పటికే రూ.135 కోట్లు తమ ఖాతా నుంచి బలవంతంగా తీసుకుని తాజాగా మరో 182 3.08 కోట్లు చెల్లించాలంటూ ఐటీ నోటీసులు ఇవ్వడంపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దేశ వ్యాప్త నిరసనలకు పిలుపు నిచ్చింది. ఈ మేరకు శనివారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ లో చేపట్టిన నిరసన కార్యక్ర మానికి కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ లతో పాటు పలువురు నాయకులు హాజరై రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేసినారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... త్వరలో జరగనున్న లోక్సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా కృంగదీయాలని కుట్రలో భాగంగానే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఐటీ విభాగం నుండి కాంగ్రెస్ పార్టీకి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు.రాహుల్ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర, న్యాయ్ యాత్రతో ప్రజలకు చేరువైన కాంగ్రెస్ పార్టీని, రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఈ విధంగా కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా దెబ్బతీసే కుట్రలో ఇది భాగమేనన్నారు. కాంగ్రెస్ పార్టీని ఖతం చేయాలనుకున్న నరేంద్ర మోడీ లాంటి నాయకులు ఎంతోమంది చరిత్రలో కనుమరుగై పోయారని ప్రతీకార చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు

**సయ్యద్ అఖీల్ చిత్రపటానికి నివాళులర్పించిన డిసిసి అధ్యక్షులు**

శుక్రవారం గుండెపోటుతో అకాల మరణం చెందిన కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అఖీల్ పార్థీవ దేహానికి కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ నివాళులర్పించినారు, మైనారిటీ నేతగా అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం ఆశీస్సులు పొందిన సయ్యద్ అఖిల్ కాంగ్రెస్ పార్టీలో ఒక బాధ్యత గల నాయకునిగా వ్యవహరించినారని, మైనారిటీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన నేతగా గుర్తింపు పొందిన సయ్యద్ అఖిల్ అకాల మరణం చెందడం పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన సంతాపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమాలలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చర్ల పద్మ, రహమతు హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మునిగంటి అనిల్, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, మడుపు మోహన్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, సిరాజొద్దీన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, రామిడి రాజిరెడ్డి, నిహాల్, విక్టర్, రామిడి తిరుపతి, మామిడి అనిల్ కుమార్, సలీముద్దీన్, పులి కృష్ణ, కంకణాల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా స్వామివార్ల రథోత్సవం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శివ కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం స్వామివారల రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి,శ్రీ లక్ష్మి అనంత పద్మనాభ స్వామి వారి ఉత్సవ మూర్తులకు ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమశంకర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి,పల్లకీ సేవలు ద్వారా తీసుకువచ్చి రథలపై ప్రతిష్టించారు. రాజన్న ఆలయం నుండి శ్రీ వేణుగోపాల స్వామి అలయం వరకు పట్టణ పుర వీధుల్లో భక్తులకు స్వామి వార్లు దర్శనమిచారు. మహిళలు మంగళహారతులతో స్వామి వార్లకు స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ళ మధ్య భక్తులు నృత్యాలు చేసుకుంటూ స్వామివారి రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, ఏఈఓలు,ఆలయ సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేములవాడ ఎస్ఐ అంజయ్య ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



## రబీ కొనుగోళ్లలో ఇబ్బందులుడొద్దు



మిల్లర్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్తా

జిల్లాలో 341 కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిల ఏర్పాటు

కలీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :**జిల్లాలోని రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సానుకూలంగా వ్యవహరించి సహాయ సహకారాలను అందిస్తానని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం రబీ కొనుగోలుపై మిల్లర్లు, సివిల్ సప్లై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలులో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, ఇకపై కూడా అదే విధంగా కొనుగోలు జరిగేలా మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. ధాన్యం కొనుగోలులో ఖచ్చితంగా ఎఫ్.ఏ.క్యు. ప్రమాణాలను పాటించాలని తెలిపారు. కాప్రా పురుగు వల్ మిల్లర్లు ఎదుర్కొనే సమస్యలపై ఎఫ్సి ఐ అధికారుల సమీక్షిస్తానని అదేవిధంగా హమాలీ ట్రాన్స్పోర్ట్ తదితర ఇబ్బందులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రబీలో బాయిల్డ్ రైస్ మాత్రమే చేయడానికి మిల్లర్లు ముందుకు రావడంతో వారి నుండి రిప్రజెంటేషన్ తీసుకున్న కలెక్టర్ దానిని పై అధికారులకు పంపిస్తానని పేర్కొన్నారు. రానున్న రబీ కొరకు మిల్లర్లు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఇప్పటి నుండే చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో మిల్లులను తనిఖీ చేస్తానని ఆమె తెలిపారు. ప్రతి రోజు 3873 మిల్లింగ్ టార్గెట్ జరిగేలా చూడాలని, మిల్లింగ్ లో వెనుకబడిన మిల్లర్లు ప్రగతిని సాధించాలని, గన్ని సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో 341 కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జీలను ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులు మిల్లర్లు సమన్వయంతో వ్యవహరించి రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, డిఎస్ఓ గౌరీ శంకర్, పౌరసరఫరాల అధికారి రజినీకాంత్, ఏఎస్ ఓ సురేష్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, ఇతర మిల్లర్లు పాల్గొన్నారు.

## మసీదు నిర్మాణానికి విరాళం

అందజేసిన ఎన్ ఆర్ ఐ

కొలుమల దామోదర్ యాదవ్

**పెద్దపల్లి,మార్చి 30(జనంసాక్షి) :** ధర్మారం మండలం చామనపల్లి గ్రామంలో మసీద్ నిర్మాణం కోసం రూ.5వేలను ఆర్థిక సహాయం అంద జేసిన కొలుముల దామోదర్ యాదవ్, ఎన్ ఆర్ ఐ (కెనడా )అ రూపాయలను నిర్వాహకులకు అందజేసిన కొలుముల ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు యా దవ్ ఈ కార్యక్రమంలో కునారపు రాములు, బుసరాజుల మల్లేష్, బుస రాజుల శాంతవ్వ, బందరి సంజీవ్,పబ్బల రాయలింగు, సిరికొండ శంకరయ్య, నిట్టు రాజమల్లు,తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ అభ్యర్థికే కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఇవ్వాలి

పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిత్వంపై పునరాలోచన చేయాలి



**పెద్దపల్లి,మార్చి 30(జనంసాక్షి) :** పెద్దపల్లి ఎంపీ స్థానానికి స్థానికుడైన పెర్క శ్యాంకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని తెలంగాణ మాదిగ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు సుంచు మల్లేశం, జిల్లా కో కన్వీనర్ పెర్క బానేష్ కాంగ్రెస్ అధినాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ కోసం అంకితభావంతో పని చేసిన శ్యాంను ఎంపీ బరిలో నిలిపితే పెద్దపల్లిలో కాంగ్రెస్ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. పెద్దపల్లి అభ్యర్థిగా ప్రకటించిన గడ్డం వంశీ అభ్యర్థిత్వాన్ని నిలిపివేసి మాదిగ సామాజిక వర్గానికి చెందిన శ్యాంకు పోటీ చేసే అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. శ్యాంను అభ్యర్థిగా ప్రకటిస్తే మాదిగ ఐక్య వేదిక ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేసి తన విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లా కో కన్వీనర్ బొల్లి నందయ్య, నియోజకవర్గ ఇంచార్జి చొప్పదండి మల్లేశం, ఆలిండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు కాంపెల్లి జీవన్, ఇరుగురాల రాజ నర్సయ్య, కాంపెల్లి తిరుపతి, పుల్లకోళ్ల లింగమూర్తి, దూడ శ్రీధర్,కల్లెపెల్లి లింగయ్య పాల్గొన్నారు.

# మహిళాచట్టాలపై అవగాహన ముఖ్యం

- శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా ఉండాలి
- పిల్లలకు ఆరోగ్యంపై అవగాహన కలిగిఉండాలి
- జెండర్ స్పెషలిస్ట్ స్వప్న

**పెద్దపెల్లి మార్చి30(జనంసాక్షి):** పోషకాహారం తీసు కుంటూ శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, మానసిక వైద్యులు డా.మధుకర్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మదర్ తెరిసా ఇంజనీరింగు కళాశాల నందు బేటి బచావో, బేటి పడవ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో



నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మానసిక వైద్యులు డా.మధుకర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానసిక వైద్యులు డాక్టర్ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల మానసికంగా ధైర్యంగా ఉండలని, శరీరకంగా మానసికంగా ఆరోగ్యం వుంటేనే పూర్తి ఆరోగ్యంతో వున్నట్లు అని అన్నారు. వివిధ రకాల మానసిక సమస్యల గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పిల్లలకు వివరించారు. అనంతరం మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ పిల్లలకు రక్షణ చట్టాలు, పోక్సో చట్టం, హెల్ప్ లైన్ నంబర్లు, సఖి కేంద్రం సేవలు,పోష్ చట్టం, పి.సి. పి.ఎన్.డి చట్టం, ఇతరులతో ఎలా వ్యవహరించలి, గుడ్, బ్యాడ్ టచ్ గుర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ఎం.ఎల్.హెచ్.పి భినయ్,హెచ్.ఈ.మధుసూదన్,యుడిసి ప్రవీన్ కుమార్,కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,మార్చి 30(జనంసాక్షి) :** శనివారం సుభాష్ నగర్ కు చెందిన నూతన వధూవరుల రిసెప్షన్ కార్యక్రమం స్థానిక ఎస్వీఆర్ గార్డెన్ లో జరగగా ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట న్యాతరి దేవేందర్,న్యాతరి దుర్గయ్య శంకర్ తోపాటు ఆరేపల్లి కిరణ్ తదితరులు ఉన్నారు.

## హరిపురంలో సివిల్ రైట్స్ డే వేడుకలు



**ముత్తారం (జనంసాక్షి):**ఫముత్తారం మండలంలో ప్రతి నెల చివరి రోజు జరిగే సివిల్ రైట్స్ డే వేడుకలను ముత్తారం తహసీల్దార్ సుమన్ ఆదేశాల మేరకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో హరిపురం గ్రామంలో నిర్వహించారు. శనివారం రోజున ఎస్సై మధుసూదన్ రావు, జూనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ కలిసి ముత్తారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో దినోత్సవం నిర్వహించి కుల మత భేదాలు లేవని పౌరులందరూ సమానమేనని తెలిపారు. గ్రామాలలో కుల మత భేదాలు పాటించడాన్ని ఖండించాలి అని కులం పేరుతో దూషిస్తే వారిపైన 100 నెంబర్ కు ఫోన్ చేసి పిర్యాదు చేస్తే సంఘటన స్థలానికి పోలీస్ అధికారులు చేరుకొని వారిపై అట్రాసిటీ కేసు నమోదు అవుతాయని అన్నారు. ఒకప్పుడు దళితులకు దేవాలయ ప్రవేశం ఉండేది కాదని ఇప్పటికి కూడా కొన్ని మారుమూల ప్రాంతాలలో ఇదే సంప్రదాయం కొనసాగుతుందన్నారు. దళితుల పట్ల వివక్షత చూపడం మంచి సంప్రదాయం కాదని అలాంటి వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రామంచ మహేందర్ రెవిన్యూ సిబ్బంది తోపాటు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రోత్సాహకం

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

**పెద్దపల్లి,మార్చి 30(జనంసాక్షి) :** క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన బాలికలను ప్రోత్సహించేందుకు వారికి నగదు బహుమ తులు అందించామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.క్రీడలలో మం చి ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో నగదు ప్రోత్సాహక బహుమతినీ అందజేశారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లడుతూ, బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా క్రీడలలో ఆసక్తి చూపుతూ మంచి ప్రతిభ కనబరుస్తున్న జిల్లా విద్యార్థినులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బహుమతి క్రింద నగదు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయించామని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న 14 మండలాల వారీగా జిల్లా విద్యాశాఖ అధికారి నేతృత్వం లో నిర్వహించిన క్రీడా పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన 14 మంది బాలికలను ఎంపిక చేసి ఒక్కొక్కరికి 3 వేల 300 రూపాయలు ప్రోత్సాహకం చొప్పున చెక్కులు అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్, పి.ఈ.టీ ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## పదవి విరమణ ఏఎస్సైలకు సన్మానం

**కరీంనగర్ బ్యూరో, మార్చి 30 (జనంసాక్షి):** కరీంనగర్ కమిషనరేట్ లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్స్ గా పనిచేస్తూ, పదవీకాలం ముగిసిన నలు గురు ఏఎస్సై లు మొహమ్మద్ నూరుద్దీన్, స్పెషల్ బ్రాంచ్ (41 సంవత్సరాలు), మొహమ్మద్ బషీరుద్దీన్ మానకొండూర్ పోలీస్ స్టేషన్ (40 సంవత్సరాలు) , సయ్యద్ మొయినుద్దీన్ ఆర్మ్డ్ రిజర్వు విభాగం (40 సంవత్సరాలు) , పి. చంద్రా రెడ్డి హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నుండి (41 సంవత్సరాలు) సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి శనివారం రోజు పదవి విరమణ పొందారు. కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ఈ కార్యకరం నిర్వహించారు. ఈ సందర్బంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ... ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు కమిషనర్ చేతుల మీదుగా పూలమాలవేసి, శాలువాతో సత్కరించి వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మునిరామయ్య , రిజర్వు ఇన్స్పెక్టర్లు, శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్), సురేష్ (అడ్మిన్), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నువ్వు వరి పంటల పరిశీలించిన ఏఈఓ సాయి ప్రియ



**మల్లాపూర్(జనంసాక్షి):**మండలంలోనీ చిట్ట పూర్ , రేగుంట గ్రా మాలలో నువ్వు వరి పంటను పరిశీలింన వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయి ప్రియ శనివారం ఈ సం దర్భంగా ఆమె మాట్లా డుతూ నువ్వులో వేరుకుల్లు తెగులు ఆశించింది. నివార ణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా మంకొ జెబ్ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి భూమి తడిచే విధంగా పిచికారి చేసుకోవాలి. వరి పొలాలు ఈనిక దశలో ఉన్నాయి. వరి లో మెడ విరుపు తెగులు చాలా ఉధృతంగా ఉంది. తెగులు గమనించిన వెంటనే రైతులు శిలీంద్ర నాశిని వెంటనే పిచికారి చేయాలి. ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ +టెబుకోనజోల్ 80 గ్రాము లేదా పికోక్సిస్ట్రోబిన్ + ట్రైసైక్లాజోల్ 400ఎశ్రీ ఏదైనా ఒక తెగులు మందు ను 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా వరి పొలం కు పిచికారి చేయాలి అని వ్యవసాయ విస్తరణ అధికారి సాయి ప్రియ తెలిపారు. తెగులు తగ్గకపోతే వారం రోజుల లో రెండోసారి పిచికారి చేయాలి. రైతులు నిమ్మల జలంధర్, జితేందర్ ,గంగారెడ్డి ఉన్నారు.

## అదనపు ఎస్పీల పాత్రపై దర్యాప్తు ముమ్మరం

అదనపు ఎస్పీల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, ప్రణీత్ రావుతో భుజంగరావు, తిరుపతన్న చేసిన వ్యవహారంపై ఆరా తీస్తున్నారు. వీరంతా పలువురు ప్రముఖుల ఫోన్లపై నిఘా పెట్టినట్లు పోలీసులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో టాస్క్‌ఫోర్స్‌ను తన గుప్పిట్లో ఉంచుకున్న రాధాకిషన్‌రావు.. సిబ్బందిని అనధికారిక కార్యకలాపాలకు వినియోగించుకున్నారని సమాచారం. దీంతో పాటు గత శాసనసభ ఎన్నికల్లో ఓ ప్రధాన పార్టీకి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారు. సదరు పార్టీకి ఆర్థిక వనరులు సమకూర్చడం కోసం ఎస్ఐబీ బృందాన్ని రంగంలోకి దింపినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారాక ఇందుకు సంబంధించిన ఆధారాలను ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ధ్వంసం చేయడంతో ఈ విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.కాగా ట్యాపింగ్ కేసులో అధికారులపై చర్యలకు ఉన్నతాధికారులు ఉపక్రమించారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ప్రస్తుతం ఈ అధికారులు కస్టడి విచారణ ఎదుర్కొంటున్నారు. మరోవైపు బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే ఫోన్ టాపింగ్‌కు సంబంధించి కీలకమైన ఆధారాలను దర్యాప్తు బృందం సేకరించింది. శనివారం ఉదయం 8 గంటల నుంచి అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగారావులను న్యాయవాది సమక్షంలో పోలీసులు విచారిస్తున్నారు. ఇక ఫోన్ టాపింగ్ కేసులో వీరిద్దరు కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. అలాగే వీరిద్దరి ఫోన్‌లో వాట్సాప్ చాటింగ్‌ని సైతం ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. ఇక ఇదే కేసులో మరో ఇద్దరు సిఐలను సైతం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రాధా కిషన్ రావు ఇచ్చిన సమాచారం మేరకే ఈ ఇద్దరిని దర్యాప్తు బృందం ప్రశ్నిస్తోంది.

## సాంఘిక శాస్త్రం పరీక్షకు 7716 మంది హాజరు

డి.ఈ.ఓ.- డి.మాధవి

**పెద్దపల్లి,మార్చి 30(జనంసాక్షి) :** 10వ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షకు 7,716 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో శనివారం నిర్వహించిన పదవ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షలో 7,728 మంది విద్యార్థులకు గాను 7,716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.8 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 పరీక్షా కేంద్రాలు, అసిస్టెంట్ కమీషనర్ పరీక్షల విభాగం మూడు పరీక్షా కేంద్రాలను, డిఈఓ. మూడు పరీక్షా కేంద్రాలను సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, సాంఘిక శాస్త్రం పరీక్ష ప్రశాం తంగా జరిగినట్లు, పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు డి.ఈ.ఓ. మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.



## సీకెంట్ పైల్ పద్ధతే ఎందుకు?

డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీఓ) , ఇంజినీర్ ఇన్ చీఫ్ నేతృత్వంలోని హైపవర్ కమిటీ, ప్రభుత్వం ఇలా అందరి మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, సమావేశాల నిర్ణయాలకు సంబంధించిన మినిట్స్ కావాలని ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ కోరింది.మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ఆనకట్టలకు సంబంధించిన సాంకేతిక అంశాలపై 2016 అక్టోబరు 22న జరిగిన సమావేశంలో మొదట చర్చించారు. తాము సీకెంట్ పైల్ పద్ధతిని మూడు బ్యారేజీల్లో అవలంబించాలని నిర్ణయించుకున్నట్లు 2017 ఏప్రిల్ 19న కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్, సీడీఓ చీఫ్ ఇంజినీర్‌కు రాసిన లేఖలో స్పష్టం చేశారు.అయితే అన్నారం ఆనకట్ట నిర్మాణ సంస్థ ఆఫ్కాన్స్ 2017 జనవరి 16న సంబంధిత ఇంజినీర్‌కు పంపిన లేఖలో, జనవరి 9న జరిగిన నీటిపారుదల శాఖ సమావేశంలో సీకెంట్ పైల్ కటాఫ్ వాల్ పద్ధతిని అనుసరించాలని నిర్ణయించినట్లు పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై ఇటీవల పర్యటనలో లోతుగా చర్చించిన నిపుణుల కమిటీ, దీనిపై నిర్ణయం తీసుకోవడానికి దారితీసిన కారణాలపై వివరాలు సేకరిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకొంది.

## డంపింగ్ యార్డ్ పరీశీలన

**సుల్తానాబాద్,మార్చి 30(జనంసాక్షి) :** ఎనిమిదో వార్డులో గల డంపింగ్ యార్డును శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతల సునీత రాజు సూపర్వైజర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సన్నద్ధతపై నోడల్ అధికారులకు దిశానిర్దేశం

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ వి.పి. గౌతమ్ సమీక్ష



**ఖమ్మం బ్యూరో, మార్చి 30 (జనంసాక్షి) :** ఎన్నికల నోడల్ అధికారులు, తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా చేపట్టాలని, రాబోయే ఎన్నికలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో, ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని, వందకు వంద శాతం సక్సెస్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందిలో ఓటు హక్కు ఇతర నియోజకవర్గాల్లో ఉంటే, వెంటనే తమ ఓటును ఫారం-8 ద్వారా మార్చుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వివిధ అనుమతుల కోసం దరఖాస్తులు సువిధలో 48 గంటల ముందుగా సమర్పించేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని ఏఆర్ఓ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్ లో అనుమతులకై సింగిల్ విండో కేంద్రం ఏర్పాటుచేయాలన్నారు. ఇవిఎం ల రవాణాకు అవసరం మేరకు 5 డిజిటి వాహనాలు సిద్ధం చేయాలన్నారు. సెగ్మెంట్ల పరిధిలో స్ట్రాంగ్ రూం లు సిద్ధం చేయాలన్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద బందోబస్తు ప్రణాళిక చేయాలన్నారు. అక్రమ నగదు, మద్యం, ప్రలోభాల జప్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి సేకరణకు చర్యలు తీసుకోవాలని, ఇంతవరకు వచ్చిన సామాగ్రి జాబితా, ఇంకనూ రావాల్సిన సామాగ్రి జాబితా సమర్పించాలన్నారు. పోలింగ్ సామగ్రి లో వెల్ ఫెర్ కిట్ కూడా ఇవ్వాలన్నారు. వచ్చే వారం అంతరాష్ట్ర సమన్వయ సమావేశం చేపట్టనున్నట్లు, అట్టి సమావేశానికి సంబంధిత అధికారులు హాజరవ్వాలన్నారు. అంతరజిల్లా సమన్వయ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాల్లో పిఏ సిస్టం అమర్చాలన్నారు. ఎన్నికల్లో వాడే బస్సులకు జిపిఎస్ పరికరాల అమర్పులను పూర్తి చేయాలన్నారు. బఫర్ బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు. ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదులు వచ్చేలా సి-విజిల్, 1950 నెంబర్లపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎస్హెచ్ఓ లు యువతతో సమావేశాలు ఏర్పాటు చేసి, సి-విజిల్ డౌన్లోడ్ లు చేయించాలని, యువతలో చైతన్యం తేవాలని అన్నారు. సువిధలో అనుమతుల విషయమై రోజువారి నివేదిక సమర్పించాలన్నారు. 5 మహిళా, 1 దివ్యాంగ, 1 యూత్ ప్రత్యేక పోలింగ్ కేంద్ర ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. సోషల్ మీడియా పై నిఘా పెట్టాలని, ఎన్నికల సంబంధ వదంతులపై ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలకల్పన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రూట్ మ్యాపులు, డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్ లే అవుట్ల సిద్ధం చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల ముద్రణ పూర్తి చేయాలన్నారు. ఎపిక్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపీఎస్ మౌనిక, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు పరిపాలన పై సోయలేదు

## ఎంఎల్ఏ జగదీశ్వర్ రెడ్డి



**నల్గొండటౌన్, మార్చి 30 (జనంసాక్షి):** నల్గొండ లో ప్రెస్ మిట్ నిర్వహించిన మాజీ మంత్రి సూర్యపేట ఎం ఎల్ ఏ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రేపు కేసీఆర్ ఉదయం 9 గంటలకు బయలుదేరి వయ భువనగిరి మీదుగా జనగామ వెళ్తారు మొదట దేవరుప్పుల లో ఎండిన పంటలను పరిశీలిస్తారు,ఆ తర్వాత సూర్యపేట జిల్లా లోని అర్వపల్లి ,తుంగతుర్తి మండలాల్లో ఎండిన పొలాలను పరిశీలిస్తారు. ఆ తర్వాత సూర్యపేట పట్టణంలో ని జనగామ రోడ్ లో పంటలను పరిశీలిస్తారు,ఆ తర్వాత సూర్యపేట లో ప్రెస్ మిట్ నిర్వహిస్తారు.అక్కడి నుండి హాలియ మిర్యాలగూడ రోడ్ పక్కన ఉన్న సాగర్ ఆయకట్టు లో ఎండిన పొలాలను పరిశీలించి,.హైదరాబాద్ వెళ్తారు.ఆరోగ్యం బాగా లేకున్నా రైతుల కష్టాలు చూడలేక కేసీఆర్ రేపు అన్నదాతల వద్దకు వస్తున్నారు.రేవంత్ కి పరిపాలనపై సోయి లేదు.ఇప్పటివరకు వ్యవసాయం పై సమీక్ష లేదు.ఒక్క మంత్రి కూడా సమీక్ష చేయలేదు, ఇలాంటి విపత్కర పరిస్థిలల్లో కేసీఆర్ ఉంటే భూమి ఆకాశం ఒక్కటి చేసైనా సరే అన్నదాతలకు నీళ్లు అందించే వారు,కానీ ఇవ్వాళ దరిద్రమైన ప్రభుత్వం ఉన్నది.రాష్ట్రంలో నీళ్లు అందక లక్షల ఎకరాలు ఎండిపోయాయి. రైతులు మోర పెట్టుకున్నా ప్రభుత్వం లో కదలిక లేదు.నీళ్లు ఇచ్చే అవకాశం వున్నా ఇవ్వలేదు..ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అన్నదాతలు ఆగం అయ్యారు.కేసీఆర్ పై కోపంతో రైతులను బలి పెట్టారు కాంగ్రెస్ వాళు ,,సాగర్ లో డెడ్ స్టోరేజ్ నీళ్లు వున్నా అప్పుడు నీళ్లు అందించాం, అన్నదాతలను కాపాడుకున్నాం,కానీ ఇప్పుడు పట్టించుకునే నాధుడే లేదు, ఎస్ ఆర్ ఎస్ పి కింద సూర్యపేట జిల్లా లో నీళ్లు ఇస్తాం పంటలు సాగు చేయండి అని చెప్పి మరి ప్రభుత్వం మోసం చేసింది.నీళ్లు ఇవ్వక ఎక్కడికక్కడ ఎండిపోయాయి.జిల్లా మంత్రులు అక్రమ వసూళ్లు ,దందాలు మొదలుపెట్టారు మిల్లర్లను బెదిరింపు చేసి కోట్లు వసూలు చేశారు మిల్లర్లు ఏమో అన్నదాతలను పీక్కోని తింటున్నరు కోమటిరెడ్డి ఓ బడ్డారఖాన్ ఓ జోకర్ఆయన మాటలకు ఎక్కడ విలువ లేదు.అనంతరం ఎంపీ లింగయ్య యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సీఎం ఉండటం దౌర్భాగ్యం జిల్లాలో నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం ప్రభుత్వం మెడలు వంచుతాం రేపు కేసీఆర్ జిల్లాలో పర్యటిస్తున్నారు రైతుల అండగా ఉంటారు, పరిపాలన చేతకాక రేవంత్ అడ్డగోలుగా ఆరోపణలు చేస్తున్నాడు. ప్రజలు కాంగ్రెస్ నయవంచనను అర్థం చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగు లింగయ్య,సూర్యాపేట ఎం ఎల్ ఏ జగదీశ్వర్ రెడ్డి,మాజి ఎం ఎల్ ఏ కంచర్ల భూపాల్ రెడ్డి,ఎం ఎల్ సి కోటిరెడ్డి, ఎంపి అభ్యర్థి కృష్ణారెడ్డి, మాజి ఎంఎల్సిలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్



**చింతకాని, మార్చి 30 (జనంసాక్షి):** పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం కలెక్టర్, చింతకాని మండలంలోని గాంధీనగర్, జగన్నాధపురం, తిరుమలపురం, నరసింహాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, నామవరం, లచ్చగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు కాంపౌండ్ వాల్/ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటుకు, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు అవసరం ఉన్నచోట పెంపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, చింతకాని మండల తహసీల్దార్ రమేష్, ఎంపిడివో రామయ్య, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆటో కార్మిక వీరుడు కిరణ్ ఆశయాలను సాధించుదాం

**ఖమ్మంటౌన్,మార్చి30 (జనంసాక్షి)**

తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి కిరణ్ సంస్మరణ సభను ఖమ్మం నగరంలో కాల్వ ఒడ్డు లో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సభలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ ఆటో కార్మికుల కోసం కిరణం ఎనలేని సేవలు చేశారని, ఆటోరంగ చరిత్రలోనే కిరణ్ చెరగని ముద్ర వేశారని, మోటారు ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పోరాటాలు నిర్వహించాడనిఅన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అనేక తప్పుడు కేసులను ధైర్యంగా ఎదుర్కొని జైలు పాలైన వెనకంజ వేయలేదని ధైర్యంగా ముందుకు సాగినాడని వారు అన్నారు. హైదరాబాదు రంగారెడ్డి సంగారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఆటో వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకులలో కిరణ్ మొదటి వాడని, కార్మికులకు ఎంతో మేలు చేశాడని, కిరణ్ కిరణ్ లేని లోటు పోర్చలేనిదని కిరణ ఆశయాల సాధన కోసం కార్మికులందరు పోరాడాలని వారి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్లపల్లి ఉపేందర్ ఐఎఫ్టిఐ ఖమ్మం ఏరియా కార్యదర్శి కే శ్రీనివాసు మరియు నాయకులు ఎస్కేస్ సాలు కొండయ్య సుదర్శన్ వెంకటరామిరెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే..



**చింతపల్లి మార్చి 30(జనంసాక్షి):** దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం గోడుకొండ్ల వెంకటేశ్వర నగర్ (మాల్) లో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామీ బ్రహ్మోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతోపాటు ఆయురారోగ్యాలతో ప్రసా ధించాలని శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామీని కోరుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి బావాన్ని పెం పొందించుకోవాలని ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవానీ పవన్ కుమార్,వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, సంజీవ రెడ్డి, జాల నరసింహా రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగభూషణ్, అంగిరేకుల గోవర్ధన్, ఆలయ కమిటీ ఛైర్మన్ వూరే లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజ్ ఖాన్, వద్య దేవేందర్, తిరందాసు కృష్ణయ్య, జాను యాదవ్, గుం డ్లపల్లి నరసింహరెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి, లోకసాని శ్రీధర్ రెడ్డి, వేంకటేశ్వర రావు, జటావత్ హరి, శేఖర్ గౌడ్, శ్రీశైలం, శేఖర్ గౌడ్, కేశగోని రవీందర్ గౌడ్, ముద్దం రవి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఇస్లామీయ విలువలు తెలుసుకోటానికి రమజాన్ నెల అత్యద్భుతమైన సమయం



**ఖమ్మం ఆర్సి,మార్చి 30 (జనంసాక్షి):** జమాఅతె ఇస్లామీ హింద్ ఖిలా శాఖ మహిళ విభాగం ఆధ్వర్యంలో చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ పార్టీ లో జమాఅతె ఇస్లామీ హింద్ ఖిలా శాఖ మహిళ అధ్యక్షురాలు అస్నియా అంజుమ్ మాట్లాడుతూ రమజాన్ మాసంలోనే పవిత్ర అంతిము దివ్య ఖుర్ఆన్ అవతరించింది.ఈ మాసంలోనే రోజా వ్రతం విధిగా నిర్ణయించబడింది. వేయి మాసాల కన్నా విలువైన రాత్రి అని చెప్పబడిన 'లైలతుల్ ఖద్ర్' ఉంది. ఈ మాసంలో చేసే ఒక్క సత్కార్యానికి అనేక రెట్లు అధికంగా పుణ్యఫలం లభిస్తుంది. ఒక విధిని ఆచరిస్తే డెబ్బై విధులు ఆచరించిన దానితో సమానమైన పుణ్యం లభిస్తుంది. 'ఫిత్రా' ఆదేశాలు కూడా ఈ మాసంలోనే అవతరించాయి. ఫిత్రా అన్నది పేదసాదల హక్కు, జకాత్ కూడా ఈ మాసంలోనే చెల్లిస్తారు. ఇది కూడా పేదసాదల ఆర్థిక అవసరాలు తీర్చడంలో గణనీయంగా తోడ్పడుతుంది. 'తరావీహ్' నమాజులు కూడా ఈ మాసంలోనే ఆచరించబడ తాయి అన్నారు. చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ నస్రీన్ మాట్లాడుతూ పిల్లలకు ఇస్లామీయ విలువలు తెలుసుకోటానికి రమజాన్ నెల అత్యద్భుతమైన సమయం అన్నారు . చిన్న పిల్లల లో ఇస్లామ్ ను ప్రేమించేలా ప్రేరణ కలిగించడానికి ఇలాంటి ఇఫ్తార్ కార్యక్రమాలు దోహద పడతాయిని అన్నారు. అనంతరం చిన్న పిల్లలు ఇస్లామియా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఫాతిమా, ఫర్హానా, సీమా, ఫైజా అనేక్ మంది చిన్న పిల్లలు పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలి

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**చింతకాని, మార్చి30(జనంసాక్షి)**

గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, చింతకాని మండలంలోని గాంధీనగర్, పందిళ్లపల్లి, జగన్నాధపురం, నామవరం, తిరుమలపురం, నర్సింహాపురం, లచ్చగూడెం గ్రామాల్లో పర్యటించి, త్రాగునీటి సరఫరాపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం త్రాగునీటి సరఫరా, బోర్లు, ఓపెన్ బావులు, నీటి వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి విషయమై క్రొత్త బోర్లు, పైప్ లైన్, మోటార్ల మరమ్మతులు తదితరాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. బోరు బావులు, పాత త్రాగునీటి వనరులు పునరుద్ధరించాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, చింతకాని తహసీల్దార్ రమేష్, ఎంపిడివో రామయ్య, అధికారులు తదితరులు ఉన్నారు.



# జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టుల వద్ద పకడ్బందీ తనిఖీలు

## జిల్లా ఎస్పి చందనా దీప్తి



**నల్గొండటౌన్, మార్చి 30(జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నుండి జిల్లా వ్యాప్తంగా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఓటర్లను ప్రభావితం చేసే అక్రమ నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణా జరగకుండా 24/7 పక్బందీగా విధులు నిర్వర్తిస్తు నిఘా పెడుతున్నామని తెలిపారు. తనిఖీల సమయం లో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా వీడియో చిత్రీకరణ ద్వారా నగదు, మద్యం సీజ్ చేస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీల్లో బాగంగా 7 కోట్ల 19 లక్షల 79 వేల 971 రూపాయల విలువ గల నగదు,మద్యం, ఇతర వస్తువులు స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు సంబందించిన ఏమైనా ఫిర్యాదులను సి-విజిల్ 1950 నెంబర్ కు తెలియజేయాలని,సి-విజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముందస్తు అనుమతి లేకుండా సమావేశాలు ర్యాలీలు నిర్వహిం చకూడదని, సువిధ యాప్ ద్వారా ముందస్తుగానే వీటన్నిటికీ అనుమతులు తీసుకోవాలని తెలియ జేశారు. ఎన్నికల సమయంలో ఎవరైనా 50 వేలకు మించి నగదును తీసుకు వెళ్ళవలసి వస్తే ఖచ్చితమైన ఆధారాలను వెంట ఉంచుకుని తీసుకువెళ్లారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా స్వాధీనం చేసుకున్న నగదును జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఫిర్యాదుల కమిటీ ద్వారా విడుదల చేయడం జరుగుతుందని, సరైన సాక్ష్యాలు చూపించిన తర్వాత విడుదల చేస్తారని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీసీటివి కెమెరాలు పెంచడం జరిగిందని ,ఎవరు ఎవరిని మోసం చేయవద్దని ఒకవేళ అలాంటివి తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ,ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గట్టి బందోబస్తు ప్రణాళికను రూపొందించడం జరిగిందని తెలిపారు.

# దీపాదాస్ మున్సి, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కలిసిన ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



**కొండమల్లేపల్లి మార్చి 30 జనంసాక్షి :** హుజూర్ నగర్ నియోజక వర్గంలోని మఠంపల్లి పట్టణంలో శనివారం జరిగిన నల్గొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్సి మరియు తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసిన కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి.

# పోలీస్ కమిషనర్‌తో బేటి అయిన సిఐఎస్ఎఫ్

## డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ నందన్



**ఖమ్మం ఆర్సి, మార్చి 30 (జనంసాక్షి):** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు, శాంతిభద్రతలపై సెంట్రల్ ఫోర్స్ ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ముందుగా పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న %జ×ాఖీ% సౌత్ జోన్ సిఐఎస్ఎఫ్ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ యం. నందన్ ఆహ్వానం పలుకుతూ... పుష్పగుచ్ఛాన్ని పోలీస్ కమిషనర్ అందజేశారు. ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన వ్యూహం పై సెంట్రల్ ఫోర్స్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా బేటి అయినట్లు పెర్కొన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని సరిహద్దు ప్రాంతాల్లో ఎన్నికల ముందు, ఎన్నిక ల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురిం చి చర్చించినట్లు తెలిపారు. ఎన్నికల సమయం లో మద్యం, నగదు, మాధకద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణ చర్యలు, సరిహద్దు మార్గా ల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో పకడ్బందీగా తనిఖీలు, ఇరు రాష్ట్రల సరిహద్దు పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణం గా రూపొందించిన ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తూ ప్రశాంత వాతావరణ కల్పిస్తూ.. ఎన్నికల బందోబస్తు విజయవంతం చేస్తామని అన్నారు.ఇప్పటికే మూడు కంపెనీల కేంద్ర బలగాలు జిల్లాకు చేరకున్నాయని, రానున్న రోజుల్లో బలగాల సంఖ్య మరింత పెరుగుతుం దని తెలిపారు.గత ఎన్నికల సమయంలో కేసులు నమోదైన వారు ప్రస్తుతం ఎక్కడున్నారు, వారి కదలికలపై దృష్టి సారించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. తీరు మారకుండా వ్యవహరించే వారిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ కమాండెంట్ మనోజ్ కుమార్ మౌర్య, డిప్యూటీ కమాండెంట్ మాల్కిత్ సింగ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు డిజిటల్ క్లాసులు చేపట్టాలి

## ఐఎఫ్పి లను సద్వినియోగం చేసుకోవాలి



చింతకాని, మార్చి30(జనంసాక్షి) : ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిజిటల్ క్లాసులు చేపట్టాలని, పాఠశాలలకు సరఫరా చేసిన ఐఎఫ్పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్) లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, చింతకాని మండలం నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు చేపడుతున్న డిజిటల్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 3, కస్తూరిబా బాలికల విద్యాలయాలకు 6 చొప్పున, ఉన్నత ప్రాథమికొన్నత పాఠశాలలకు ఒకటి చొప్పున ఐఎఫ్పి లను పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠాల బోధన, డిజిటల్ తరగతుల ద్వారా సులభంగా అర్థం అవుతుందని, ఉపాధ్యాయులకు బోధన కూడా సులువు అవుతుందని ఆయన తెలిపారు. అంతకుముందు కలెక్టర్, పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో మౌళిక సదుపాయాలకల్పన ను తనిఖీ చేశారు. పరీక్షలకు సంబంధించి జవాబుపత్రాల రవాణా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు.ఈ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, చింతకాని మండల తహసీల్దార్ రమేష్, ఎంపిడివో రామయ్య, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# అద్దె భత్యం కోసం అడ్డదారులు

## ఆ ఉద్యోగులపై ఐటీ శాఖ నజర్!




దిల్లీ మార్చి 30 (జనం సాక్షి):
దేశంలో మరో కొత్త తరహా మోసం వెలుగు చూసింది. ఇంటి అద్దె భత్యం కోసం కొందరు అడ్డదారులు తొక్కుతున్న వైనాన్ని ఆదాయపు పన్ను శాఖ గుర్తించింది. ఆదాయపు పన్ను మినహాయింపు కోసం పాన్ కార్డులను అనధికారికంగా ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నట్లు తేలింది. అద్దె ఇంట్లో నివసించనప్పటికీ.. కేవలం పన్ను నుంచి తప్పించుకోవడం కోసం ఇతరుల పాన్ కార్డులను అనధికారికంగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించింది. ఇలా సుమారు 8-10 వేల కేసులను గుర్తించినట్లు ఐటీ శాఖ వర్గాలు తెలిపినట్లు ఓ ఆంగ్ల పత్రిక పేర్కొంది. హెచ్‌ఆర్‌ఏ అనేది వేతనంలో భాగంగా ఉంటుంది. అద్దె ఇంట్లో ఉంటున్నవారు రెంటల్ అగ్రిమెంట్ చూపించి పన్ను మినహాయింపు పొందొచ్చు. కొందరు వ్యక్తులు తాము అద్దెకు లేకపోయినా అద్దె చెల్లిస్తున్నట్లు పేర్కొనడం వెలుగుచూసింది. ఇందుకోసం వారు ఇతరుల పాన్ కార్డులను అనధికారికంగా వినియోగిస్తున్నట్లు తేలింది. అంటే పాన్ కార్డుదారుడికి తన పేరుమీద అద్దె అదాయం వస్తున్నట్లు కూడా తెలీదన్నమాట. కోటి రూపాయల రెంట్ రిసిప్ట్‌ను ఓ వ్యక్తి పెట్టడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని ఐటీ శాఖ వర్గాలు తెలిపాయి. సదరు పాన్ కార్డుదారుడిని ఆరా తీస్తే తనకూ ఎలాంటి అద్దె రావడం లేదని పేర్కొనడంతో ఈ వ్యవహారం బట్టబయలైంది. ఆదాయపు పన్ను మినహాయింపు కోసమే కొందరు ఉద్యోగులు ఈ తరహాలో అడ్డదారులు తొక్కుతున్నట్లు తెలిసింది. పాన్ కార్డు ఇలా దుర్వినియోగం అవుతుండడంతో ఆదాయపు పన్ను శాఖ దర్యాప్తునకు సిద్ధమైంది. ఎవరైతే తప్పుడు ట్యాక్స్ క్లెయిమ్‌లు దాఖలు చేశారో వారిపై గురి పెట్టనుందని ఆ శాఖ వర్గాలు తెలిపాయి. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది తెలియాల్సిఉంది. నెలవారీ అద్దె రూ.50 వేలు, లేదా వార్షికంగా అయితే రూ.6 లక్షలు ఉన్నప్పుడు మాత్రమే మూలం వద్ద కోత వర్తిస్తుంది. సరిగ్గా ఇదే అదునుగా అద్దె ఆదాయంపై పన్ను కట్టకుండా కొందరు దీన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. నిత్య జీవితంలో జరిగే ఆర్థిక లావాదేవీలన్నీ పాన్‌తో ముడిపడి ఉంటాయి. ఒకప్పటితో పోలిస్తే సాంకేతికత కూడా బాగా అభివృద్ధి చెందింది. పన్ను తప్పించుకోవడానికి ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఐటీ శాఖ ఇట్టే పట్టేస్తుందని నిపుణులు చెబుతున్నారు. పన్ను మాట పక్కన పెడితే.. ఒకవేళ ఆదాయపు పన్ను శాఖకు చిక్కితే భారీ జరిమానాలతోపాటు, న్యాయపరమైన చిక్కులు కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ తల్లిదండ్రులకు అద్దె ఆదాయం చెల్లించాల్సినవారు కూడా చెక్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ పద్ధతిలో చెల్లించాలని సూచిస్తున్నారు. అద్దె అందుకుంటున్న వారు కూడా ఈ మొత్తాన్ని తమ అద్దె ఆదాయంలో చూపించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు.



## కాల్ ఫార్వర్డింగ్‌లు ఆపండి

### టెలికాం ఆపరేటర్లకు డాట్ సూచన

**దిల్లీ మార్చి 30 (జనం సాక్షి):**
యూఎస్ఎస్‌డీ కాల్ ఫార్వర్డింగ్‌లను ఏప్రిల్ 15 నుంచి డీయాక్టివేట్ చేయాలని టెలికాం ఆపరేటర్లకు టెలికాం విభాగం సూచించింది. ఆ సేవలను రీయాక్టివేట్ చేసుకోవడానికి ప్రత్యామ్నాయ పద్ధతులకు మళ్లాలని పేర్కొంది. ఐఎమ్ఈఐ నంబర్లు, మొబైల్ ఫోన్ బ్యాలెన్స్‌లను తనిఖీ చేసుకోవడానికి ఉపయోగించేదే ఈ అన్‌స్ట్రక్చర్డ్ సప్లిమెంటరీ సర్వీస్ డేటా ఆధారిత కాల్ ఫార్వర్డింగ్ సదుపాయం. లి401చ సేవలుగా వీటిని పిలుస్తుంటారు. అయితే వీటిని కొందరు అసమంజస కార్యకలాపాలకు వినియోగిస్తుండడంతో డాట్ ఈ చర్యలకు దిగింది. యూఎస్ఎస్‌డీ ఆధారిత కాల్ ఫార్వర్డింగ్ సేవలున్న ప్రస్తుత వినియోగదారులు అందరూ ప్రత్యామ్నాయ పద్ధతుల్లో ఆ సేవలను రీయాక్టివేట్ చేసుకోవాలని డాట్ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. మొబైల్ ఫోన్ల ద్వారా పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలకు చెక్ పెట్టేందుకు టెలికాం విభాగం ఈ నిర్ణయం తీసుకుంది.

## అధీకృత షేర్ క్యాపిటల్ పెంపునకు అభ్యంతరం చెప్పని బైజూస్ వాటాదార్లు

**దిల్లీ మార్చి 30 (జనం సాక్షి):**
బైజూస్ బ్రాండ్‌పై కార్యకలాపాలు సాగిస్తున్న ఎడ్‌టెక్ సంస్థ థింక్ అండ్ లెర్న్, తన అధీకృత షేర్ క్యాపిటల్ పెంచుకోవడానికి అసాధారణ సర్వసభ్య సమావేశం (ఏజీఎమ్)లో చేసిన తీర్మానానికి వాటాదార్లు ఎటువంటి అభ్యంతరాలను లేవనెత్తలేదు. దీంతో రైట్స్ ఇష్యూ ద్వారా ఫిబ్రవరిలో సేకరించిన 200 మి. డాలర్ల (దాదాపు రూ.1600 కోట్ల)ను కంపెనీలోకి జొప్పించడానికి మార్గం సుగమం అయినట్లయిందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. బైజూస్ వ్యవస్థాపకుడు, ఆయన కుటుంబ సభ్యులను యాజమాన్య స్థానం నుంచి తప్పించాలని ప్రతిపాదించిన మదుపరెవ్వరూ ఈ సమావేశంలో పాల్గొనలేదని ఆ వర్గాలు తెలిపాయి. అయితే వారి అధీకృత ప్రతినిధులు పాల్గొన్నారని వివరించాయి. ఏప్రిల్ 6 వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ చేయడానికి అవకాశం ఉంది కాబట్టి తుది ఫలితం 'స్క్రూటినైజర్స్ రిపోర్ట్' ద్వారా తెలుస్తుంది. 2022 మార్చిలో 22 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.82 లక్షల కోట్లు) విలువ పలికిన బైజూస్.. అందులో 99% తక్కువ విలువ వద్ద రైట్స్ ఇష్యూ ద్వారా 200 మిలియన్ డాలర్ల (సుమారు రూ.1660 కోట్ల)ను సేకరించిన సంగతి తెలిసిందే.

## ఆకాశ ఎయిర్ అంతర్జాతీయ సేవలు ప్రారంభం

**ముంబయి మార్చి 30 (జనం సాక్షి):**
దేశీయ విమానయాన సేవల సంస్థ ఆకాశ ఎయిర్, అంతర్జాతీయ మార్గాల్లోనూ కార్యకలాపాలను ప్రారంభించింది. తొలి విమానం ముంబయి నుంచి దోహా (ఖతార్)కు వెళ్లింది. కువైట్, జెద్దా, రియాద్‌లకూ విమాన సర్వీసులు నిర్వహించేందుకు ఈ సంస్థకు అనుమతులు లభించినట్లు తెలిపింది. రాబోయే కొద్ది నెలల్లో మరిన్ని గమ్యస్థానాలను వేగంగా జత చేయగలమని పేర్కొంది. అహ్మదాబాద్, గోవా, వారణాసి, లఖ్‌నవూ, బెంగళూరు, దిల్లీ వంటి దేశీయ నగరాల నుంచి దోహాకు వెళ్లి వచ్చేవారికి సౌలభ్యంగా ఉండేలా విమాన షెడ్యూళ్లలో మార్పులు చేయనున్నట్లు తెలిపింది.


## 15 సెకన్ల రికార్డింగ్‌తో మీ వాయిస్ క్లోన్



### ఓపెన్‌ఏఐ కొత్త టూల్

**ముంబయి మార్చి 30 (జనం సాక్షి):**
చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్‌ఏఐ మరో సరికొత్త ఆవిష్కరణతో ముందుకొచ్చింది. వ్యక్తి వాయిస్‌ను క్లోన్ చేయగలిగే వాయిస్ ఇంజిన్ సాంకేతికతను ఆవిష్కరించినట్లు చాట్‌జీపీటీ సృష్టికర్త శామ్ ఆల్ట్‌మన్ ప్రకటించారు. ఈ టూల్ ద్వారా కేవలం 15 సెకన్ల రికార్డింగ్‌తోనే వ్యక్తి వాయిస్‌ని పునః సృష్టించొచ్చని పేర్కొన్నారు. భద్రతా కారణాల రీత్యా ప్రస్తుతానికి పౌరులకు దీన్ని అందుబాటులోకి తీసుకురావడం లేదని స్పష్టం చేశారు. వాయిస్ క్లోన్ అంటే.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో మనిషి వాయిస్‌ను రీక్రియేట్ చేయడం. ప్రస్తుతానికి దీన్ని పరీక్షించనున్నామని ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. "వ్యక్తుల ప్రసంగాలను క్లోన్ చేసి మళ్లీ సృష్టించడం వల్ల తీవ్ర నష్టాలు ఎదురవుతాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇలాంటి ప్రమాదాలకు మరింత ఆస్కారం ఉంటుంది. అందుకే కొత్త సాంకేతికత దుర్వినియోగం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురాబోం" అని శామ్ ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. ఇటీవల బైడెన్‌ను అనుకరిస్తూ ఏఐ సాయంతో రూపొందిన వాయిస్ వైరల్ అయిన విషయం తెలిసిందే. న్యూ హ్యాంప్‌షైర్‌లో జరిగిన డెమోక్రాట్ ప్రైమరీ ఎన్నికల సమయంలో ఇవి వెలుగులోకి వచ్చాయి. ఆ ఎన్నికల్లో ప్రజలు తనకు ఓటు వేయొద్దని బైడెన్ చెప్పినట్లు అందులో ఉండడం కలకలం సృష్టించింది. ఈ ఏడాది భారత్, అమెరికాలో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. మరోవైపు పలు స్టార్టప్ కంపెనీలు ఇప్పటికే వాయిస్-క్లోనింగ్ టెక్నాలజీని అందిస్తున్నాయి. వాటిలో కొన్ని ఎంటర్‌టైన్‌మెంట్ స్టూడియో వంటి ఎంపిక చేసిన వ్యాపార కస్టమర్‌లకు మాత్రమే అందుబాటులోకి తెచ్చాయి.

## ఇజ్రాయెల్‌కు అమెరికా రెండు వేల బాంబులు



ఇజ్రాయెల్ దళాలు గాజాలోని రఫాపై సైనిక దాడులతో విరుచుకుపడుతున్న సమయంలో ప్రపంచ దేశాలతో సహా అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. అయినప్పటికీ తన మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు యుద్ధంలో సహాయ సహకారాలు అందిస్తూనే ఉంది. తాజాగా కొత్త ఆయుధ ప్యాకేజీలో భాగంగా ఇజ్రాయెల్‌కు రెండు వేలకు పైగా బాంబులు, ఫైటర్ జెట్‌లను సరఫరా చేసినట్లుగా అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంతే కాకుండా వార్షిక సైనిక సహాయంగా 3.8 బిలియన్ డాలర్లను అందజేసింది. కాగా ఇజ్రాయెల్‌కు ఆయుధాల బదిలీపై వైట్‌హౌస్ స్పందించలేదు. వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం కూడా ఈ విషయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. గతేడాది అక్టోబరు 7న దక్షిణ ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయెల్ సైనికులు చేపట్టిన అమానవీయ దాడులపై అంతర్జాతీయంగా విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అమెరికా ఇజ్రాయెల్‌కు ఆయుధాలు సరఫరా చేయడం విమర్శలకు దారి తీసింది. గాజాపై జరిగిన దాడుల్లో ఇప్పటి వరకూ 32,000 మంది వ్యక్తులు మరణించినట్లు పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. గాజాలో తక్షణ కాల్పుల విరమణను కోరే తీర్మానంపై ఓటింగ్‌కు అమెరికా దూరంగా ఉంది. ఇజ్రాయెల్‌కు సైనిక నిధులు నిలిపివేయాలని డెమొక్రటిక్ పార్టీలోని కొందరు సభ్యులు జో బైడెన్‌ను కోరినా ప్రభుత్వం వాటిని పెడచెవిన పెట్టింది. గాజాలో కొనసాగుతున్న సంఘర్షణ, ఇజ్రాయెల్ సైనిక దాడికి అమెరికా మద్దతివ్వడంతో అనేక మంది అరబ్ అమెరికన్లు బాధపడుతున్నారని శుక్రవారం ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ బైడెన్ అంగీకరించారు.

## జాతీయం అంతర్జాతీయం

### జగన్.. ఏపీకి అప్పుల అప్పారావులా తయారయ్యారు

**నాయుడుపేట మార్చి 30 (జనం సాక్షి):**
తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని ఆ పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. తిరుపతి జిల్లా నాయుడుపేటలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. పేదలకు రెండు సెంట్లలో ఇళ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడున్న కాలనీలు ఏవీ రద్దు చేయబోమని, అక్కడే ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జగన్ ఈ రాష్ట్రానికి అప్పుల అప్పారావులా తయారయ్యారని విమర్శించారు. ఆయన చేసిన అప్పులన్నీ తీర్చాల్సింది ప్రజలేనని చెప్పారు. ప్రజల ఆదాయం పెంచకుండా ఎన్ని పనులు చేసినా వ్యర్థమేనన్నారు. 2014 - 19 మధ్య రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తెచ్చామని చంద్రబాబు గుర్తుచేశారు. వాలంటీర్లు ఎవరూ జగన్ ఉచ్చులో చిక్కుకోవద్దని సూచించారు. వారిని తొలగించబోమని, ఆదాయం మరింత పెరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. మందుబాబుల బలహీనత జగన్‌కు బాగా అర్థమైందని, అందువల్లే ధరలు పెంచి పేదలను దోచుకుంటున్నారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక.. నాణ్యమైన మద్యం తెచ్చి పేదల ఆరోగ్యాన్ని కాపాడుతామన్నారు. మద్యం రేట్లు తగ్గిస్తామన్నారు. తిరుపతి జిల్లా నుంచి అమరరాజా బ్యాటరీస్‌ను తరిమేసిన జగన్‌ను రాజకీయాల నుంచి శాశ్వతంగా పక్కకు తప్పించాలని పిలుపునిచ్చారు.





## కాంగ్రెస్‌కు ఐటీ నోటీసులు

### ఇతర పార్టీలకు ఓ హెచ్చరిక : చిదంబరం

**దిల్లీ మార్చి 30 (జనం సాక్షి):**
లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదాయపు పన్ను అంశంలో కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలు పేరిట రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు వచ్చినట్లు తెలిసింది. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం రాజకీయ పార్టీలను హెచ్చరించారు. ఎన్నికల బాండ్ల ద్వారా భాజపా రూ.8,250 కోట్లు సంపాదించింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీపై ఆ ప్రభుత్వం రూ.135 కోట్ల ఫైన్ వేసింది. ఇది రాజకీయ పార్టీలు, ప్రజలకు ఓ హెచ్చరిక. భాజపా అన్ని పార్టీలను నిర్వీర్యం చేయాలని భావిస్తోంది. దాని అజెండా అయిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అసలు ఉద్దేశం 'ఒకే దేశం- ఒకే పార్టీ" అని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఐటీ విభాగం నుంచి వరుసగా నోటీసులు వస్తున్నాయి. 2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను(ఐటీ) విభాగం చేపట్టిన పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను ఇటీవల దిల్లీ హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. ఆ వెంటనే ఆయా మదింపు సంవత్సరాలకు పెనాల్టీ, వడ్డీ వసూలు నిమిత్తం హస్తం పార్టీకి రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు అందాయి. అంతకుముందు 2014-15 నుంచి 2016-17 మధ్య కాలానికి సంబంధించి ఆదాయపు పన్నుశాఖ చేపట్టిన పునఃపరిశీలనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కూడా హైకోర్టు తిరస్కరించింది. దీనికి సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి రూ.135 కోట్లను ఐటీ విభాగం రికవరీ చేసింది.

## జీవిత భాగస్వామిని 'పిశాచి' అనడం క్రూరత్వం కాదు: పట్నా హైకోర్టు

**పట్నా మార్చి 30 (జనం సాక్షి):**
వైవాహిక జీవితంలో విఫలమైన ఓ జంట ఒకరినొకరు భూతం, పిశాచి వంటి పేర్లను వాడుతూ దూషించుకోవడం 'క్రూరత్వం'తో సమానం కాదని పట్నా హైకోర్టు పేర్కొంది. తన నుంచి విడాకులు తీసుకున్న మహిళ ఫిర్యాదుపై కిందికోర్టు వెలువరించిన ఓ తీర్పును సవాల్ చేస్తూ ఆమె మాజీ భర్త, మామ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సమయంలో హైకోర్టు ఈమేరకు వ్యాఖ్యానించింది. బిహార్‌లోని నవాదాకు చెందిన మహిళకు 1993లో ఝార్ఖండ్‌లోని బొకారోకు చెందిన నరేశ్‌గుప్తాతో వివాహమైంది. అయితే.. అదనపు కట్నం కింద కారు డిమాండ్ చేస్తూ తనను హింసిస్తున్నారని ఆరోపిస్తూ ఆమె 1994లో తన భర్తతోపాటు మామ సహదేవ్ గుప్తాపై స్వస్థలంలో కేసు నమోదు చేశారు. తండ్రీకొడుకుల అభ్యర్థనపై ఈ కేసు నలందకు బదిలీ అయ్యింది. 2008లో కోర్టు ఇద్దరికీ ఒక ఏడాది కఠిన కారాగార శిక్ష



విధించింది. దీనిపై వారు అదనపు సెషన్స్ కోర్టుకు వెళ్లగా.. పదేళ్ల తర్వాత అప్పీల్ తిరస్కరణకు గురైంది. దీన్ని సవాల్ చేస్తూ పట్నా హైకోర్టును ఆశ్రయించారు. ఈలోగా ఆ జంటకు ఝార?ండ్ హైకోర్టు విడాకులు మంజూరు చేసింది. పట్నా హైకోర్టులో తండ్రీకొడుకులు దాఖలు చేసిన పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ.. విడాకులు తీసుకున్న మహిళ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. 21వ శతాబ్దంలో ఓ మహిళను ఆమె అత్తింటి వారు భూతం, పిశాచి అంటూ దూషించారని, ఇది క్రూరత్వం కిందికే వస్తుందని పేర్కొన్నారు. అయితే.. ఇలాంటి వాదనను అంగీకరించే పరిస్థితి లేదని జస్టిస్ బిబేక్ చౌధురి ఆధ్వర్యంలోని ఏకసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. 'వైవాహిక జీవితంలో.. ముఖ్యంగా విఫలమైన వివాహ సంబంధాల్లో భార్యాభర్తలిద్దరూ ఒకరినొకరు దూషించుకున్న సందర్భాలు ఉంటాయి. అయితే.. అలాంటి ఆరోపణలన్నీ క్రూరత్వం కిందికి రావు" అని పేర్కొంది. తనను వేధించారని, క్రూరంగా హింసించారని ఆమె పేర్కొన్నప్పటికీ.. పిటిషనర్లలో ఎవరిపైనా నిర్దిష్టమైన ఆరోపణలు చేయలేదని గుర్తుచేసింది. ఈ క్రమంలోనే దిగువ కోర్టులు వెలువరించిన తీర్పులను రద్దు చేసింది.

## వాళ్లను తీసుకురా.. ప్రమాణం చేద్దాం

### మహేశ్వర్‌రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి సవాల్

**హైదరాబాద్ మార్చి 30 (జనం సాక్షి):**
లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. 8 మంది భాజపా ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఆ పార్టీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి ఆక్షేపించారు. అసలు మీ తమ్ముడు మీతో టచ్‌లో ఉన్నారో లేదో తెలుసుకోవాలని మంత్రిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వెంకట్‌రెడ్డితో పాటు ఐదుగురు మంత్రులు భాజపా అధిష్ఠానంతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. తమ ఎమ్మెల్యేల్లో ఒక్కరిని ముట్టుకున్నా.. 48 గంటల్లో ప్రభుత్వం కూలిపోతుందని వ్యాఖ్యానించారు. మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. "మహేశ్వర్‌రెడ్డి నాపై చేసిన వ్యాఖ్యలు సత్యదూరం. తప్పుడు ఆరోపణలు చేయడం ఆయనకే చెల్లింది. మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌లో చేరుతానని అడిగారు. మాకే మెజార్టీ ఉంది.. అవసరం లేదని చెప్పా. పార్టీలో చేర్చుకోలేదని మనసులో పెట్టుకొని ఏదేదో మాట్లాడుతున్నారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, గడ్కరీ వద్దకు వెళ్లి ఏదో చెప్పానని అంటున్నారు. మహేశ్వర్‌రెడ్డికి నేను సవాల్ చేస్తున్నా. వారిద్దరిని తీసుకొనిరా.. భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ప్రమాణం చేద్దాం" అని ఛాలెంజ్ చేశారు.



## సీఎం జగన్‌కు నిరసన సెగ

### 'సిద్ధం' బస్సును అడ్డుకున్న మహిళలు

**జొన్నగిరి మార్చి 30 (జనం సాక్షి):**
'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో సీఎం జగన్‌కు నిరసన సెగ తగిలింది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ గ్రామస్థులు బస్సును అడ్డుకున్నారు. తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన నాయకుడు లేక గ్రామంలోని చెరువు నింపలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఖాళీ బిందెలతో మహిళలు.. జగన్‌ను అడ్డుకునేందుకు సిద్ధమైన విషయం ముందే తెలుసుకున్న పోలీసులు అప్రమత్తమయ్యారు. మహిళల వద్ద నుంచి ఖాళీ బిందెలను స్వాధీనం చేసుకున్నారు. అయినా సరే లెక్క చేయకుండా కొందరు మహిళలు సీఎం వాహనాన్ని అడ్డుకున్నారు. ఈక్రమంలో మహిళానేత శ్రీదేవి బస్సులో నుంచి ఆందోళనకారులను వారించే ప్రయత్నం చేశారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో జగన్ బస్సులో నుంచి కిందకు దిగారు. సెక్యూరిటీ సిబ్బంది భారీగా మోహరించడంతో కొందరు మహిళలతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పి వెళ్లి పోయారు. సీఎం జగన్ కనీసం స్పష్టమైన హామీ కూడా ఇవ్వలేదని గ్రామస్థులు వాపోయారు.




**రైతు నిరసన దీక్షను ప్రారంభించిన**

**మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**

**పెద్దపల్లి, మార్చి 30 (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో శనివారం మహనీయుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి 36 గంటల రైతు నిరసన దీక్ష ను ప్రారంభించిన మాజీ మంత్రి,పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్. పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ , మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి,బాల్క సుమన్, కొరుకంటి చందర్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, నాయకులు చిరుమల్ల రాకేష్, ఎంపీపీ బండారి స్రవంతి -శ్రీనివాస్ గౌడ్,జడ్పీటీసీ లు బొద్దుల లక్ష్మన్గంట రాములు యాదవ్, పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజు.,జక్కు రాకేష్ దాసరి ఉష,సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రజలను మోసం చేసిన వివేక్ కుటుంబం

**• ద్రోహంచేసి ఓట్లు వేయించుకున్నరు • బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్**

**పెద్దపల్లి,మార్చి 30 (జనంసాక్షి) :**
పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో బిజెపి గెలుపు ఖాయమైందని, దేశవ్యాప్తంగా బిజెపి గెలవబోతున్న 4వందల స్థానాల్లో పెద్దపల్లి పేరు ఉండబోతుందని బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శనివారం ప్రచారం చేపట్టారు. అనంతరం అమరచంద్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, మూడవసారి ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం చేసే ముహూర్థం ఖరారయ్యిందన్నారు. పెద్దపల్లిని పాలించిన గత పాలకులు అర చేతిలో వైకుంఠం చూపించి అభివృద్దిని మరిచిపోయారని, ఇక్కడి ప్రజలను మోసం చేసి వివేక్ కుటుంబం పదవులు అనుభవించింద న్నారు. రూ.వందలకోట్ల సంపదను దోచుకుని, దోచుకున్న డబ్బులతో తమ వ్యాపార సామ్రాజ్యాలను విస్థరించుకున్నారన్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు నియోజకవర్గాల అభివృద్దిపై చిత్తశుద్ధి లేదని, ఆరు గ్యారెంటీల అమలు చేయించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని దుయ్యబట్టారు.పెద్దపల్లి పార్లమెంటులో బిజెపి గెలుపు ఖాయమైందని, గెలిచిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సమయాన్ని కేటాయిస్తానని శ్రీనివాస్ హామీ ఇచ్చారు. జిల్లాకేంద్రం చుట్టూ రింగు రోడ్డు నిర్మాణం, మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు, కేంద్రీయ విశ్వవిద్యాలయం, ముస్లీముల ఖరస్తానుల అభివృద్ధికి రూ.20లక్షల ఎంపి



నిధులు, సిఎస్ఆర్ నిధులతో విద్యాసంస్థల ఏర్పాటు, గోదావరి నీళ్ళను అదనపు పైపులైను ద్వారా పెద్దపల్లి రైతంగానికి సాగు నీరుగా అందించడానికి కృషి చేస్తానన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, పార్లమెంటు కన్వీనరు వెంకటేషం గౌడ్, కో కన్వీనరు గుండబోయిన లక్ష్మన్, నాయకులు శిలారపు పర్వతాలు యాదవ్,తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, దాడి సంతోష్ యాదవ్,తాత రవి, గంగిపెల్లి స్వామి, రాజం మహంత యాదవ్,వోల్లె తిరుపతి యాదవ్, కందుల రాజేందర్,చిలారపు సంపత్, మేకల శ్రీనివాస్, గుడ్ల సతీష్, వివిధ మండలాల అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



సైలో బంకర్ పని విధానాన్ని పరిశీలిస్తున్న సీఅండ్ఎండీ

## సైలో బంకర్‌ని పరిశీలించిన సీఅండ్ఎండీ

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 30 (జనంసాక్షి) :**
సింగరేణి ఆర్జీ-3 ఏరియాలోని బొగ్గు రవాణా చేసే సైలో బంకర్‌ని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం పరిశీలించారు. శనివారం ఆర్జీ-3 ఏరియాకి వచ్చిన సందర్భంగా ఆయన ఓసీపీ-1 సైలో బంకర్ నుండి బొగ్గు రవాణా చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌కు నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికిగాను నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాన్ని అధిగమించినందుకు ఆర్.జి.-3 ఏరియా అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఆనంతరం ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు సైలో బంకర్ ద్వారా చేస్తున్న బొగ్గు రవాణా వివరాలతో పాటు, నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలకు అనుగుణంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఆయన వెంట ఏరియా ఇంజనీర్ పి.ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి ఎన్. రాధాకృష్ణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్టు ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, సి. హెచ్.పీ డి.జి.ఎం. కాశీ విశ్వేశ్వర రావు, నాణ్యత అధికారి బి.వి. సత్య నారాయణ, మేనేజర్ ఉదయ్ హరిజన్‌తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సహకార సంఘాన్ని అభివృద్ధి చేశాం..

**ఎల్లారెడ్డిపేట, తిమ్మాపూర్ సింగిల్ విండో చైర్మన్‌లు గుండారపు కృష్ణారెడ్డి, రామగిరి సుధీర్‌రావు**

**ఎల్లారెడ్డిపేట, మార్చి 30, (జనంసాక్షి) :**
మండల కేంద్రంలోని, తిమ్మాపూర్ సహకార సంఘాలాను అభివృద్ధి చేశామని ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, తిమ్మాపూర్ సింగిల్ విండో చైర్మన్ రామగిరి సుధీర్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట, తిమ్మాపూర్ ప్రాథమిక సహకార సంఘంలో శనివారం మహజన సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సహకార సంఘం చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2023 నుండి మార్చి 3, 2024 వరకు గల ఆదాయ, వ్యయ నివేదికలు ప్రవేశపెట్టడం జరిగిందని వాటిని సభ్యులు




అమోదించడం జరిగిందన్నారు. సర్వేపల్లి గ్రామంలో నిర్మించిన డిజిల్, పెట్రోల్ బంకు త్వరలో పున: ప్రారంభించబోతున్నామని తెలిపారు. సహకార సంఘంనకు టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సహకారంతోనే పెద్ద ఎత్తున దీర్ఘకాలిక రుణాలు, స్వల్పకాలిక రుణాలు మంజూరు చేశామన్నారు. భవిష్యత్తులో కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా రైతులకు సేవలందించాలనుకుంటున్నామని అన్నారు. బంగారు అభరణాలపై రైతులకు రుణాలను అందించాలని అనుకుంటున్నామన్నారు. సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొస్తామని తెలిపారు. తిమ్మాపూర్ సహకార సంఘ చైర్మన్ రామగిరి సుధీర్‌రావు మాట్లాడుతూ రైతులకు 5 కోట్ల దీర్ఘ, స్వల్పకాలిక రుణాలు అందించామని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా సకాలంలో ఎరువులు అందజేశామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవలు అందజేస్తామని, సంఘం లాభాల బాటలో పయనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సంఘ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు దొమ్మాటి నర్సయ్య, గంద్ర ప్రభాకర్ రావు, గోట్టే సరిత, గోగూరి ప్రభాకర్‌రెడ్డి, కస్తూరి రామచంద్రారెడ్డి, కనకట్ల సుధాకర్, కోనేటి ఎల్లయ్య, నేపూరి వెంకట నరసింహారెడ్డి, అలాగే వివిధ గ్రామాల సంఘ సభ్యులు దమ్మ భూమిరెడ్డి, బ్రహ్మ చంద్రారెడ్డి, చకినాల లక్ష్మణ్, లదునూరి రామదాసు, కోల కొండయ్య, నేవూరి పద్మారెడ్డి, గుండాడి రాంరెడ్డి, గుండాడి రాంరెడ్డి, గుండారపు వెంకటి రెడ్డి, తుమ్మల శ్రీనివాస్, బొమ్మనవేణి నారాయణ, మంద కిష్టరెడ్డి, అంబురి బాబు, సంఘ సెక్రటరీ కిషోర్ కుమార్, సంఘ సిబ్బంది, తిమ్మాపూర్ సొసైటి ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి, డైరెక్టర్లు కరికే శ్రీనివాస్, గుర్రాల సత్తిరెడ్డి, డైరెక్టర్లు, సభ్యులు, రైతులు, సహకార సంఘ సెక్రటరీ కొండ శశివర్ధన్‌గౌడ్, సంఘ సిబ్బంది రాగం శ్రీకాంత్, అందె సతీష్, పిట్ల సతీష్‌లు పాల్గొన్నారు.




## ఆరోగ్యం, ఆదర్శవంతమైన యువతతోనే సమాజాభివృద్ధి

**ఎల్లారెడ్డిపేట, మార్చి 30, (జనంసాక్షి) :**
యువత హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యం, ఆదర్శవంతమైన యువతతోనే ఈ సమాజం అభివృద్ధి చెందుతుందని రెడ్ రిబ్బన్ క్లబ్ ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాళాశాలలో జాతీయ సేవా పథకం, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి, డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్లకార్డ్స్ ప్రదర్శించి, స్లోగన్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ 1991లో ఎయిడ్స్ సంక్షోభంలో ఉందన్నారు. వ్యాధిగ్రస్తులు ధైర్యంతో ఉండాలని మద్దతు ఇవ్వడానికి రెడ్ రిబ్బన్ చిహ్నం రూపొందించారని, 1993లో ఈ సంస్థను స్థాపించారన్నారు. కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఏర్పాటు అనేది హెచ్ఐవి నివారించడంలోనూ, సందేహాలు, అపోహాలు, వివక్షను తొలగించడంలోను కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సాంస్కృతిక పోటిల విజేతలకు, చైతన్యం, క్రమశిక్షణగల వాలంటీర్లకు బహమతులు అందజేశారు. అతిథులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మెంబర్, రచయిత దుంపెన రమేష్, భరత్, ఎంబిబిఎస్ ఫైనలీయర్, ఉపాన్యాసకులు మాదాసు చంద్రమౌళి, ఆర్ గీత, బోదనేతర సిబ్బంది, విమల్ కుమార్, ఎండి. తాజోద్దిన్, కనిమేని దేవేందర్, లక్ష్మి రెడ్ రిబ్బన్ క్లబ్ సభ్యులు వాలంటీర్లు కొమ్ము అరుణ్, బత్తుల వేదిత, బి. జశ్వంత్, భానుశ్రీ, సల్మాన్ బాబా, సి.హెచ్ రాకేష్, నాగరాజు, మహిత, కార్తీక్, అభిషేక్, అక్షర తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలుగా రామగిరి లావణ్య



**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా డిసిసి ఉపాధ్యక్షురాలిగా రామగిరి లావణ్య నియమితులు అయ్యారు. పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామ మహిళ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ ఉపాధ్యక్షురాలుగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు కొలిపాక సుజాత రామగిరి లావణ్యను ఉపాధ్యక్షురాలి గా నియమించగా శనివారం గాంధీభవన్ లో ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రామగిరి లావణ్య మాట్లాడుతూ.. ఇన్ని రోజులు ప్రజాసేవలో ఉన్న తన సేవలు గుర్తించిన కాంగ్రెస్ పెద్దలు ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు తన వంతు బాధ్యతను నియమ నిబద్దతతో నిర్వహిస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించిన ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే విజయ రమణా రావుకి, రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్ కి, పెద్దపల్లి డిసిసి జిల్లా మహిళా ప్రెసిడెంట్ కొలిపాక సుజాత కు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

# ఓటర్ చైతన్య కార్యక్రమాలను విస్తృతంగా చేయాలి

**నల్లగొండ బ్యూరో, మార్చ్ 30,(జనంసాక్షి):**
ఓటర్ చైతన్య కార్యక్రమాలను విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హారి చందన అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమాల కోర్ కమిటీ (స్వీప్) సమావేశంలో మాట్లాడుతూ ఓటర్ల చైతన్యంలో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవడం, ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చూడటం, ఓటు ప్రాధాన్యతను ఇంకా బాగా తెలిసి వచ్చేలా వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టాలని ఆమె సూచించారు. ముఖ్యంగా కవితలు, రంగోలి, చర్చల వంటి వాటిని నిర్వహించాలని, అంతేకాక ఓటరు చైతన్యంపై ఫోటో ప్రదర్శన, పెయింటింగ్ పోటీలను నిర్వహించి



విజేతలకు ప్రోత్సాహం అందించాలని అన్నారు. ప్రత్యేకించి గత ఎన్నికలలో తక్కువ శాతం ఓట్లు పోలైన పోలింగ్ కేంద్రాలపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి ఈ విడత ఎక్కువ మొత్తంలో పోలింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో సంబంధిత ఏఆర్వోలు ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్ ,రెవెన్యూ కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, స్వీప్ నోడల్ అధికారి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, పిఐబి ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వరరావు ,సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ వినియోగించేలా చర్యలు

**నల్గొండ బ్యూరో, మార్చ్ 30,(జనం సాక్షి):**
ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలన్నారు. శనివారం అయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు ,జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.స- విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, సువిధ అనుమతులు జాప్యం లేకుండా నిర్దేశించిన సమయంలో గా అనుమతులు ఇవ్వాలని, ఎన్నికల విధులకు ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులందరికీ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులందరి డేటాను ప్రత్యేకించి సంబంధించిన వివరాలను సేకరించి ఉంచాలని అన్నారు. సి- విజిల్ పై విస్తృత ప్రచారం నిర్వహించాలని ,స్థానిక ఛానళు ,, పత్రికల లో ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు,



పట్టణాలలో టామ్ టామ్ ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. అలాగే 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేస్తూ ఎప్పటి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా సవరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అన్ని రకాల ఫారాలను పరిష్కరించాలని చెప్పారు. అడిషనల్ సీఈవోలు సర్ఫరాజ్ అహ్మద్ ,లోకేష్ కుమార్లు పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది రాండమైజేషన్ తదితర అంశాలపై వివరించారు.జిల్లా నుండి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,రెవెన్యూ అదనపుకలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి .పూర్ణ చందర్, డిఆర్వో రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, అందరూ ఏఆర్వోలు ఈ వీడియో కాన్ఫరెన్సు హాజరయ్యారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తుర్కపల్లి మండలం మార్చి 30 (జనం సాక్షి)** తుర్కపల్లి మండలం కేంద్రంలో గల మజీద్ లో మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ మస్తాన్ బాబా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును శనివారం చౌరస్తాలో గల మజీద్ లో ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేయడం జరిగింది ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని స్థానిక మైనార్టీ సోదరులతో కలిసి విందు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎలుగల రాజయ్య, మండల వర్కింగ్ ప్రసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ధానవత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ సోమల్ల వెంకటేష్, పసుల సత్యనారాయణ,ఎండి గౌస్, బొల్లారం జగదీష్, బింగి బాలయ్య,బండారి యాదగిరి, సోమల్ల బీరయ్య, జానిమియ, కోట జాన్సన్, మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ : గాజుల లక్ష్మి రాజమల్లు

**సుల్తానాబాద్, మార్చి 30 (జనంసాక్షి) :**
స్థానిక కూరగాయల మార్కెట్ ను శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు పరిశీలించి కూరగాయల వ్యర్థాలను ఇష్టాను సారంగా పారవేరేయకుండా చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా మార్కెట్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటాయని అదేవిధంగా ఇకపై రోజు చెల్లించే థాయ్ బజార్ రుసుము పది రూపాయలు మాత్రమే చెల్లించాలని వర్తక వ్యాపారు లకు తెలియజేశారు.అనంతరం ఎనిమిదో వార్డ్ మార్కండేయ కాలనీలో ప్రత్యేక పారిశుధ్య పనులను వార్డ్ కౌన్సిలర్ చింతల సునీత రాజు తోకలిసి పరిశీలించి డ్రైనేజీ లో సిల్ట్ ను పూర్తిగా తొలగించి ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగు పరిచేందుకు కృషి చేయాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు.చెత్తను ఇంటి పరిసర ప్రాంతాలలో పారవేయకుండా వార్డ్ లోకి వచ్చే స్వచ్ఛ ఆటో లకి ఇవ్వాలని కాలనీ వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్స్ కూకట్ల గోపి, దున్నపోతుల రాజయ్య, చింతల సునీత రాజు,కాలనీ వాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## చలో హుజూర్ నగర్ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

**కొండమల్లేపల్లి మార్చి 30 జనంసాక్షి :**
హుజూర్ నగర్ నియోజక వర్గంలోని మఠంపల్లి పట్టణంలో నల్గొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి నేతృత్వంలో కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ కమిటీ తోపాటు జడ్పిటిసి, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, వైస్ ఎంపిపి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు కార్యకర్తలు అభిమానులు భారీగా నల్గొండ పార్లమెంట్ సన్నాహక సమావేశానికి వెళ్లారు ఈ సందర్భంగా ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ గెలుపును కోరుకున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలకు ఒక ధైర్యాన్ని చేయూతనిచ్చాయని అన్నారు తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడం ఖాయమన్నారు పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియగానే ప్రజలు కోరుకున్న మార్పు అభివృద్ధిపై దృష్టి సాధిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, కోట్ల జగదీష్, ఎలిమినేటి సాయి, ఎంపిటిసీలు లక్కిదాస్ నాయక్, జగన్ నాయక్, రాజు రాణి, సుమలత భాస్కర్, గంధం సురేష్, మాడ్గుల యాదగిరి, బొడ్డుపల్లి శంకర్, లాలు నాయక్, ఇస్లావత్ శంకర్ నాయక్,మంగ్యా నాయక్, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ పార్టీ ఎంపీపీ, వైస్ ఎంపీపీ రాజీనామా

**చందంపేట మార్చ్ 30 జనంసాక్షి:**
రాజకీయ ఒత్తిళ్లు లేవు అనారోగ్యం కారణంగా రాజీనామా చేస్తున్నాం. నేరడుగొమ్ము మండలం మండల పరిషత్ కార్యాలయం ప్రజాప్రతినిధులు ఒకసారి గా రాజీనామా బిఆర్ఎస్ పార్టీ గత పది ఏండ్లుగా ఏక చిత్రాధిపత్యం కొనసాగిస్తూ పరంపర విజయాలను పొంది ఒక్కసారిగా జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయం మూటకట్టుకోవడంతో మండలాల్లో గ్రామాలలో ఉండే ప్రజాప్రతినిధులకు దిక్కు తోచని పరిస్థితిగా మారిందని చెప్పాలి.దేవరకొండ నియోజకవర్గం నేరేడు కొమ్ము మండలం ఎంపీపీ పద్మనాయక్,వైస్ ఎంపీపీ ముత్యాలమ్మ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారికి రాజీనామా పత్రాలు ఇవ్వడంతో దేవరకొండ నియోజకవర్గంలో ఒక్కసారిగా రాజకీయ ప్రత్యర్థులకు అయోమయంలో పడ్డారని అర్థమవుతుంది. బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గంలో ఒక వెలుగు వెలిగిన అనంతరం అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



గెలుపొందడంతో కిందిస్థాయి ప్రజాప్రతినిధులు వారికి అనుకూలంగా లేకపోవడంతో రాజీనామాల పర్వం సాగుతుందని అర్థమవుతుంది. నేరేడు కొమ్ము మండలం ఎంపీపీ వైస్ ఎంపీపీ అనారోగ్యాలతోనే రాజీనామాలు చేస్తున్నామని రాజకీయపరంగా ఎలాంటి ఒత్తులు లేవని వివరిస్తూ రాజీనామాలు చేయడం జరిగింది.

## గెలుపు మనదే..
# ఇందూరు గడ్డా మనదే





**నిజామాబాద్, మార్చి 29 (జనంసాక్షి) :** ఇందూరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఏఐసీసీ అధికార ప్రతినిధి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ అన్నారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించడానికి నిజామాబాదు లోక్ సభ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిధిగా మధుయాష్కీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ కేంద్రం లొ వచ్చేది కాంగ్రెస్ పార్టీ నే, రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడానికి మనం అత్యధిక ఎంపీ లను గెలిపించాల్సిన అవసరం ఉంది. రేవంత్ రెడ్డి సర్కార్ 100 రోజుల పాలనలో ప్రజలు సంతృప్తి గా ఉన్నారన్నారు. తెలంగాణ నుండి 14 మంది ఎంపీలను ఢిల్లీకి కానుకగా ఇస్తున్నామని చెబుతూ సోనియా గాంధీ గారికి మనం ఇచ్చే కానుకగా భావించాలన్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్, నిజామాబాదు డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఇరవత్రి అనిల్, ముత్యాల సునీల్ రెడ్డి, ఆర్మూర్ ఇంచార్జి వినయ్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, రేకుల భూపతి రెడ్డి, రత్నాకర్, ఆకుల లలిత, జువ్వడి రత్నాకర్ రావు, నిజామాబాదు టౌన్ అధ్యక్షులు కేశవవేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

# చేవెళ్లకు సమస్యల సవాళ్లు

- ఎంపీల మారుతున్న మారని పట్టణం
- ఊకదంపుడు ఉపన్యాసాలే తప్ప అభివృద్ధి కరువు



**మొయినాబాద్, మార్చి 29 (జనం సాక్షి) :** ప్రతి ఐదేళ్లకోసారి ఎన్నికలు వస్తుంటాయి.. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు జరుగుతుంటాయి.. ఎన్నికలలో అభ్యర్థులు ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి ఎన్నికల్లో విజయం సాధిస్తుండగా గెలుపొందిన వారు ఐదేళ్లపాటు అది చేస్తాం ఇది చేస్తాం అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వరకు హైదరాబాద్ పార్లమెంటు నుంచి చేవెళ్ల పార్లమెంట్ వరకు ఎన్నోసార్లు ఎన్నికలు జరిగాయి. పార్లమెంట్ సభ్యులు గెలుస్తూనే ఉన్నారు. ఐదేళ్లపాటు పదవులు వెలగబెడుతున్నా ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలుఉన్నాయి.వీటిలో చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు మాత్రం సమస్యలు పరిష్కారం కాక సతమతమవుతున్నారు. చేవెళ్ల నియోజకవర్గం లోని శంకర్పల్లి మొయినాబాద్,చేవెళ్ల, షాబాద్, నవాబ్ పేట మండలాలు వస్తాయి. ఈ మండలాల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంటు సభ్యులు పరిష్కరించడంలో ఘోరంగా విఫలామౌ తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేవెళ్ల నియోజకవర్గం పరిధిలో ఎన్నో సంవత్సరాలుగా అక్కడి ప్రాంత ప్రజలను వేధిస్తున్న హైదరాబాద్- బీజాపూర్ అంతర్రాష్ట్ర రహదారి వెడల్పు పనులు మార్కింగ్ లకే పరిమితమైంది. రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కాక ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయి. ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. గతంలో పార్లమెంట్ సభ్యులుగా కొనసాగిన ప్రస్తుతం బిజెపి పార్టీ తరపున పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గతంలో టిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి ప్రస్తుతం కాంగ్రెస్ తరపున పోటీలో ఉన్న రంజిత్ రెడ్డి ఐదేళ్లపాటు పదవులలో ఉన్నప్పటికీ కనీసం రోడ్డు వెడల్పు పనులు పూర్తి చేయకపోవడంతో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. చేవెళ్లలో బస్సు డిపో కోసం శంకుస్థాపన చేసి పది సంవత్సరాలు గడుస్తున్న నిర్మాణం పనులు మూడు అడుగులు ముందుకు ఆరు అడుగులు వెనక్కు చందాన శంకుస్థాపనకే పరిమితమైంది. ఇక శంకర్పల్లి నగరానికి నాలుగు పదుల దూరంలో ఉన్నప్పటికీ సబర్బన్ పరిధి మోకిల వరకే ఉండడంతో ప్రతినిత్యం హైదరాబాద్ నగరానికి రాకపోకలు సాగించే విద్యార్థులు ఉద్యోగస్తులు రైతులు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శంకర్పల్లి నుంచి మోకిలా వరకు రానుపోను రూ.60 రూపాయలు అదనంగా బస్సు చార్జీ భరించాల్సి వస్తుంది. సబర్బన్ పరిధి మోకిలా వరకే ఉండడంతో బస్సు పాసు వినియోగంలోకి రాకపోగా ప్రతినిత్యం పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. చేవెళ్ల ప్రాంతానికి చెందిన పట్నం మహేందర్ రెడ్డి రవాణా శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ సబర్బన్ పరిధి పెంచకపోవడంతో ఇక్కడి ప్రాంత ప్రజలంతా వారిపై ఆగ్రహంగా ఉన్నారు. వారు ప్రస్తుతం చేవెళ్ల పార్లమెంటు టికెట్ ఆశించి టికెట్ రాకపోగా మల్కాజ్గిరి నుంచి బరిలో ఉంటున్నట్లు సమాచారం. ఇకపోతే పది సంవత్సరాలపాటు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి ఉన్నప్పటికీ నియోజకవర్గంలోని 84 గ్రామాలకు గుదిబండలా తయారైనటువంటి 111 జీవో ఎత్తివేస్తున్నట్లు ప్రకటించడం ప్రచారాలు నిర్వహించడం పాలాభిషేకం చేయడం వరకే పరిమితమైంది. 111 జీవో రద్దయిందని అప్పటి టిఆర్ఎస్ పార్టీ నాయకులు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కూడా చేసి ప్రజలను నమ్మించారు. తీరా చూస్తే జీవో ఎత్తి వేసింది లేదు. జీవో పరిధిలోని గ్రామాలకు అనుమతులు ఇచ్చింది లేదు. ఓట్లేసి గెలిపించిన ప్రజలను మాత్రం మోసం చేయడం ఈ నాయకులకు పరిపాటిగా తయారైందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక శంకర్పల్లి మున్సిపాలిటీగా మార్చినప్పటికీ కనీసం ప్రభుత్వ జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ముప్పై పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలు బుట్టదాకలు అయ్యాయి అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శంకర్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కనీసం ప్రహరీ గోడ లేకపోవడంతో ఆసుపత్రి ముందు నుంచే వాహనాలు వెళుతుండడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు అరచేతిలో ప్రాణం పెట్టుకుని ఆసుపత్రికి రావాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పోటీలో ఉన్న నాయకులు ఓట్లు అడిగే ముందు వారు పడుతున్న సమస్యలను అవగాహన చేసుకుని పరిష్కరించడానికి కృషి చేస్తామని మనస్సాక్షిగా హొటల్ రకు హామీ ఇచ్చి నిజాయితీని నిరూపించుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పీవోలు, ఏపీఓలు ఫార్మ్-12లో సవరణలు చేసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ బ్యూరో, మార్చి 30(జనంసాక్షి) :** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 1, 2 లలో పీవోలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఫార్మ్-12 ఫార్మ్ ను పీవోలు, ఏపీఓలకు జతచేసి ఇచ్చినందున వాటిని సరి చూసుకుని సవరణలు చేసి ఎపిక్ కార్డును జతచేసి రెండు ఆప్షన్స్ లో ఒకటి ఎంచుకొని మొదటి శిక్షణ కార్యక్రమం రోజున తహసిల్దార్ కు అందించాలని కోరారు. ఈ శిక్షణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించనున్నారు. అలాగే శిక్షణ కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, ప్రొజెక్టర్లు, తదితర అన్ని సదుపాయాలను సమకూర్చాలని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, ఏఓ రవీందర్, డీఐఈఓ రాం ప్రసాద్, అన్ని నియోజకవర్గాల నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎలక్షన్ సెల్ సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొడవటంచ నృసింహుని హుండీ ఆదాయం రూ.1562,179

- మిశ్రమ బంగారం 0.59గ్రాములు
  మిశ్రమ వెండి 2.300గ్రాములు



**రేగొండ,మార్చి 30(జనం సాక్షి) :** మండలంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొడవటంచ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ బ్రహ్మోత్సవాలు ఈ నెల 19 నుండి 27 వరకు అంగరంగ వైభవంగా జరిగగా,బ్రహ్మోత్సవం హుండీల ఆదాయాన్ని శనివారం ఆలయ ప్రాంగణంలో సిబ్బంది లెక్కించారు.8 రోజుల జాతరలో హుండీ ద్వారా రూ15,62,179 ఆదాయం సమకూరినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి బిల్లా శ్రీనివాస్ తెలిపారు. నోట్ల రూపంలో రూ.15,07180 ఆదాయం రాగా, చిల్లర నాణేలు రూ.54999 ఆదాయం సమకూరినట్టు వివరించారు.వీటితో పాటు మిశ్రమ బంగారం 0.59 గ్రాములు, మిశ్రమా వెండి 2-300గ్రామాలు వచ్చాయని తెలిపారు.హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని వరంగల్ ఏసీ ఆఫీస్ దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ పర్యవేక్షకులు శేకర్, ఆలయ కమిటీ ఛైర్మెన్ మల్కనూరి బిక్షపతి ,ఆలయ ప్రధాన అర్చకులు బుచ్చమాచార్యులు, శ్రీనివాసచార్యులు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో రేగొండ పోలీస్ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ కోమురాజు రవి,ఆలయ సిబ్బంది గోరంట్ల శ్రావణ్ , నాగుల సుదర్శన్, సుధాకర్,కళాకారుల సంఘం నాయకులు నిమ్మల రాజు ధర్మకర్తలు మల్లెబోయిన శ్రీధర్, మూల ఓంకార్, దోబిలి కోటేశ్వరరావు, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీపతి సుదర్శన్, పేరాల తిరుపతి, సబ్బిడి సంజీవరెడ్డి, కనుకుంట్ల జోగేందర్, సదిరం లక్ష్మి, గ్రామ పెద్దలు దోబిలి శ్యామ్ రావు, బొడిగే భాస్కర్, అలవాల రాజయ్య, భజన భక్తులు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## అత్యవసర సేవలు, విధులు నిర్వహించే
# అర్హులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 30 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు, పోలింగ్ రోజు అత్యవసర సేవలు, విధులు నిర్వహించే అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పనపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజ్ గిరి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ లు విజయేందర్ రెడ్డి, అభిషేక్ ఆగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, వీరి కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద తప్పనిసరిగా ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ రోజున జిల్లాలో ఎన్నికలు విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతుల నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి, ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ లో ప్రకారం ఏ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటు హక్కు వినియోగించుకోవాలో అనే అంశం ఎస్.ఎం.ఎస్ ద్వారా పంపడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసిందని అన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారం 12 లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయని అన్నారు. ఏప్రిల్ 29 నాటికి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు సమర్పించాల్సి ఉంటుందని, ఫారం 7ఏ ను సీ.ఈ.ఓ కార్యాలయం ధ్రువీకరించిన తర్వాత ఏప్రిల్ 30 నుంచి మే 1, 2024 వరకు రిటర్న్ అధికారి స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ లను ప్రింట్ చేయాలని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో మే 3న, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. మే 3 నుంచి మే 6 వరకు మొదటి దశ, మే 8న రెండవ దశ ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని, ఇంటి వద్ద పోలింగ్ వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ హరిప్రియ, ఎలక్షన్ సూపరెంట్ రాజేశ్వర్ రెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి ద్రోహం చేసిన వారిని ఓడించండి

- మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




**హైదరాబాద్, మార్చి 30 (జనంసాక్షి) :** పార్టీకి ద్రోహం చేసిన వారిని ఓడించాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల సన్నద్ధత ప్రక్రియలో భాగంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తాండూరు అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, హాకా మాజీ చైర్మన్ పర్యాద కృష్ణ మూర్తి, ఎస్సి కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నర్సింహా, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్‌లతో కలిసి చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. రాజకీయ బిక్ష పెట్టి ఎంపీ పదవిని ఇచ్చిన కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన రంజిత్ రెడ్డి, విశ్వేశ్వరరెడ్డిలను ఓడించి పేదలను ఆదుకుంటూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి కృషి చేసిన బడుగు, బలహీన వర్గాల గొంతుక కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారిని బీఆర్ఎస్ పార్టీ తరపున ఎంపీగా మంచి మెజార్టీతో గెలిపించుకొని వారికి బీఆర్ ఎస్ తడాఖా చూపించాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్ రెడ్డి, మెతుకు ఆనంద్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎంపీపీలు, జడ్పిటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మండల, గ్రామ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## బాలుడిని కిడ్నాప్ చేసి హత్య చేసిన
# నిందితుడికి జీవిత ఖైదు


- వికారాబాద్ జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి



కొడంగల్ మార్చి30(జనం సాక్షి):-కోడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మిట్టి బోలి కి చెందిన రజా ఖాన్ 11 సంవత్సరాల బాలుడిని కిడ్నాప్ చేసి హత్య చేసిన నిందితుడికి ప్రిన్సిపల్ డిస్టిక్ సెక్షన్ కోర్టు జీవిత ఖైదు విధించిందని ఎస్పి ఎన్. కోటిరెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 29, 10,2022 న కోడంగల్ మున్సిపల్ లోని మిట్టి బోలిలో నివసిస్తున్న 11 సంవత్సరాల రజాఖాన్ ను అదే ప్రాంతానికి చెందిన అజయ్ అనే యువకుడు కిడ్నాప్ చేసి విచక్షణారహితంగా హత్య చేసి సూట్ కేసులో పెట్టి ముళ్ళ పొదల్లో పడేసిన నిందితుడికి జిల్లా సెక్షన్ కోర్టు జీవిత ఖైదు విధించినట్లు తెలిపారు, రజా ఖాన్ తండ్రి అఫ్రోజ్ ఖాన్ స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై రవి గౌడ్ కి కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు, పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారన్నారు, డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి, ఎస్సై రవి గౌడ్ లు కోర్టులో నిందితుడిపై చార్జ్ షీట్ దాఖలు చేశారన్నారు, ఈ కేసు పూర్వపరాలు విచారించిన కోర్టు శనివారం ముద్దాయికి జీవిత ఖైదులు విధించినట్లు తెలిపారు, ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా పీపీలు నారాయణ గౌడ్, రవికుమార్, ఐ ఓ, ఎస్సై రవి గౌడ్, సిఐ శంకర్, ప్రస్తుత సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై భరత్ కుమార్ రెడ్డి, కోర్టు లైజనింగ్ అధికారి వీరన్న, కోర్టు అధికారులు శేఖర్ సురేష్ గౌడ్ పనిచేసినట్లు తెలిపారు, రజాఖాన్ ను హత్య చేసిన నిధితుడు అజయ్ కి శిక్షపడే విధంగా పనిచేసిన అధికారులు అందరికీ ఎస్పీ ఎన్ కోటిరెడ్డి అభినందనలు తెలిపారు.

## నేటితో ముగియనున్న ఓటీఎస్

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్



**హైదరాబాద్, మార్చి 30 (జనంసాక్షి) :** జిహెచ్ఎంసి పరిధిలో ప్రాపర్టీ టాక్స్ ఆదివారం తో ముగియను న్నందున ఓ.టి.ఎస్ వన్ టైం సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కోరారు. 31 ఆదివారం రాత్రి 12 గంటలలోపు తమ ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించి వడ్డీ పై 90 శాతం పొందవచ్చునని కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. శనివారం నాడు బి.ఎస్.ఎన్.ఎల్ కంపెనీ వారు తమ 140 ప్రాపర్టీ లకు సంబంధించిన 13 కోట్ల 01 లక్షల 15 వేల 464 రూపా యల బకాయిలు ఆన్ లైన్ లో చెల్లించినట్లు కమి షనర్ తెలిపారు. ఓ టి యస్ ద్వారా తమ బకాయి లను చెల్లిం చేందుకు ఒకే ఒక రోజు గడువు ఉన్నందున వెంటనే మీ బకాయి లను, మై జిహెచ్ఎంసి యాప్, సర్కిల్ కార్యాలయంలోని సిటీజన్ సర్వీస్ సెంటర్ లో, మీ సేవ సెంటర్ లో గాని, బిల్ కలెక్టర్ వద్ద చెల్లించి 90 శాతం రాయితీ పొంద వచ్చునని కమిషనర్ తెలిపారు. బకాయి ఉన్న వారు వెంటనే చెల్లించిన పక్షంలో నగర అభివృద్ధికి దోహదపడిన వారవుతారని తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
31 మార్చి 2024



# పాటే ఆమె ప్రాణం

- ఆణిముత్యం ప్రతిభా జాతీయ పురస్కారం ఆమె సొంతం
- గాయనిగా, సంఘసేవకురాలిగా రమాదేవి ప్రస్థానం

**హైదరాబాద్, మార్చి 30 (జనంసాక్షి) :** ఆమె మైక్ పట్టుకుందంటే శ్రోతలు చెవులు నిక్కబెట్టి వినాల్సిందే.. ఆమె గాత్రం అమోఘం. ఆమె వంటింటి పనులకే పరితం కాలేదు. ఒంటిచేత్తో ఎన్నో పనులను సులువుగా ఔపోషాన పట్టిన ఆమె గాయనిగా, కార్యక్రమ నిర్వాహకురాలిగా, రంగస్థల నటిగా, సంఘ సేవకురాలిగా ఎన్నో.. ఎన్నో కార్యక్రమాల్లో భాగస్వామ్యమైంది. అందుకుగాను ఆమెకు 'ఆణిముత్యం' ప్రతిభా జాతీయ పురస్కారం-2024 దక్కింది. జూనియర్ లతా మంగేశ్కర్ బిరుదు పొందిన ఆమె ఎవరో మీకు తెలుసా.. ఆమె రమాదేవి.

జానపద కళలు విలసిల్లుతున్న రోజుల్లో రాజుల పరిపాలన కాలంలో ప్రజల వినోదం కోసం కళా నాటకాలు రంజింపజేసేవి. కళాకారులు హావభావాలతో జనాలను మెప్పించేవారు. గతంలో నాటకాభిమానులు కోకోల్లలుగా ఉండేవారు. సినీ వినీలాకాశంలో నాటకాలు తెరమరుగు అయ్యాయి. వీధినాటకాలు, స్టేజీ నాటకాలు, పౌరాణిక నాటకాలు, జానపద నాటకాలు, సాంఘిక నాటకాలు ఇలా ఎన్నెన్నో అప్పుడు ప్రాచుర్యం పొందాయి. నేటి సినీ ప్రపంచంలో నటులుగా నిలబడేందుకు అప్పటి స్టేజీ ఆర్టిస్టులకు ఎంతో ఉపకరిస్తున్నాయి. అచ్చంగా ఆ కోవలోకే రమాదేవి చేరారు. గాయనిగా, రంగస్థల నటిగా, సినీ నటిగా, సంఘ సేవకురాలిగా ఇలా ఎన్నెన్నో మెళకువల్లో ఆమె పట్టు సాధించారు. తెరపై నిలబడ్డారు.

# నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించండి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- బుస్సాపూర్, దుబ్బగూడెం,తాతయ్య పల్లి గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన
- నీటి సరఫరా తీరు పై స్థానికులను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్



**ములుగు ప్రతినిధి,మార్చి30(జనం సాక్షి):** నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శనివారం గోవిందరావు పేట మండలంలోని బుస్సాపూర్, దుబ్బగూడెం, తాతయ్య పల్లి గ్రామాల్లో నీటి సరఫరా స్థితిగతులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాల్లో పర్యటించి స్థానికులను నీటి సరఫరా తీరు ను అడిగి తెలుసుకుంటూ ప్రతిరోజు ఎంతసేపు నీరు సరఫరా అవుతుంది.నీటి సరఫరా తీరును అధికారులు పర్యవేక్షిస్తున్నారా? అని క్షేత్ర స్థాయి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు.గ్రామాల్లో ఎన్ని నల్లా కనెక్షన్ లు ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా తీరు ను స్థానికులను అడిగి తెలుసుకొని నీటి వృధా ను అరికట్టాలని,అవసరాల మేరకు నీటిని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎండల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున గ్రామాలలోని నీటి నిలువలను వృధా చేయకుండా సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఏటూరు నాగారం మండలం రాంనగర్, వాజేడు మండలంలోని పూసూరు, రామప్ప సరస్సులోని పంపు హౌస్ ల ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలకు త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. అధికారుల అంచనాల ప్రకారం ఇప్పటివరకు ములుగు ప్రాంతంలో ఎలాంటి తాగునీటి సమస్య లేదని అయినప్పటికీ ప్రజలు త్రాగు నీటని వృధా చేయరాదని నిత్యవసర అవసరాలకు ముడి నీరును ఉపయోగించుకోవాలని కోరారు. గ్రామాలలో ఉన్నటువంటి బోర్ వెల్స్ పనితీరును గ్రామాల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రస్తుతం ఉన్న నీటి వనరులను ఉపయోగించుకుంటూ, గ్రామాల్లో మరమ్మత్తులలో ఉన్న చేతి పంపులు, బోర్లు , మంచినీటి బావులు, తదితర వాటర్ సప్లై వనరులను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ విద్యుత్ నాగేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి హజార్ సయ్యద్, గ్రిడ్ అధికారిని సంధ్యారాణి,ఎంపీడీవో జోహార్ రెడ్డి , ఎంపీ ఓ సాజిదా బేగం,తదితరులు పాల్గొన్నారు.

# కొండ ఆశీర్వాద యాత్రకు ఆదరణ కరువు

- తొలినాడే కాషాయ నేతల నైరాశ్యం
- మోడీ పేరుతో ఎన్నికల ప్రచారంలోకి కమలం
- ప్రజల నుంచి కనపడని ఆసక్తి



**హైదరాబాద్/చేవెళ్ల, మార్చి 30 (జనంసాక్షి) :** అదిలోనే కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎదురైంది. అమ్మపల్లి నుంచి ప్రచార యాత్ర ప్రారంభించిన ఆయనకు ప్రజలు పెద్ద షాక్ ఇచ్చారు. యాత్రకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. జోరుగా ప్రచారం ప్రారంభించాలని భావించినప్పటికీ తూతూమంత్రంగా యాత్ర సాగింది. కొద్దిపాటి పార్టీ శ్రేణులు తప్పా సామాన్య ప్రజలు ఆయనను పట్టించుకున్న పాపానపోలేదు. ప్రారంభించాం కాబట్టి చేయాలనే ధోరణితో బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి మొదటి రోజు యాత్రను కొనసాగించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్రకు ప్రజల ఆదరణ కరువైంది. కాషాయ నేతలు ఊహించిన విధంగా ప్రజల స్పందన రాలేదు. దీంతో యాత్ర మొదటి రోజే కమలం నేతలు నైరాశ్యంలో పడ్డారు. మోడీని చూపి ఎన్నికల ప్రచారానికి వెళ్లేందుకని సిద్ధమైన బీజేపీ నేతలకని తొలి రోజే ప్రజల నుంచి వ్యతిరేక పవనాలు ఎదురయ్యాయి. మోడీని చేవెళ్ల ప్రజల స్వీకరించే అవకాశం లేదన్న నైరాశ్యంలో బీజేపీ నేతలు పడ్డారు. చేవెళ్లలో ప్రస్తుతం బీజేపీకి ప్రజాధారణ లేదు అనేందుకని కొండ విశ్వేశ్వర్‌రెడ్డి చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర మొదటి రోజు ప్రజల నుంచి వచ్చిన స్పందనే నిదర్శనం.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల వాతావరణ మొదలైంది. ఒక అడుగు ముందు వరుసలో ఉన్న బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్ర పేరుతో గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని అమ్మపల్లి నుంచి యాత్ర ప్రారంభించారు. యాత్రతో ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆదరణ దకన్కితుందని భావించిన కొండకని మొదటి రోజు చేదు అనుభవం ఎదురైంది. పెద్ద సంఖ్యలో జనసమీకరణతో యాత్రను ప్రారంభించాలని అనుకనిన్నప్పటికీ కేవలం పార్టీ నాయకనిలు, క్యాడర్‌తో మాత్రమే యాత్ర ప్రారంభించారు. ఈ యాత్రకని పెద్ద ఆదరణ లేకపోవడంతో తూతూమంత్రంగానే యాత్ర కొనసాగింది. దాంతో పార్టీ శ్రేణులు నిరాశకని గురయ్యారు.

**అంత మోడీ ఎజెండానే..**

పార్లమెంట్‌లో ప్రజల అవసరాలు ఎంటి.. భవిష్యత్‌లో ఏం చేస్తాం అనేది చెప్పకనిండా బీజేపీ అభ్యర్థి మొత్తం మోడీనే అన్నట్టు యాత్ర సాగింది. దాంతో అభ్యర్థి ప్రసంగం ప్రజలకని అర్థం కావడం లేదు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మోడీకి ఏమీ తెలుసు అన్న ప్రశ్నాలు ఓటర్ల నుంచి ఉత్పన్నమవుతున్నాయి. చేవెళ్ల పార్లమెంట్‌లో ప్రజల కోరుకనింటున్న అభివృద్ధి గురించి మాట్లడకనిండా.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏమీ చేస్తోంది.. ఏమీ చేయబోతుందనే రీదరగొట్టు ప్రసంగాలను ప్రజల స్వీకరించినట్టు కనిపించడం లేదు.

**రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేనిదే.. కేంద్రం ఏమీ చేస్తోంది**

రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేనిది కేంద్ర ప్రభుత్వం ఏమీ అభివృద్ధి చేస్తాది అనే ప్రశ్నాలను ఓటర్లు సందిస్తున్నారు. ఇది ఇప్పుడు బీజేపీ నేతలకని కొరకరాని కొయ్యగా మారింది. పార్లమెంట్‌లో ఏమీ అభివృద్ధి చేయాలన్న ఎంపీగా రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఉండాల్సిందే.. లేకపోతే ఎంపీ అయిన.. ఎమ్మెల్యే అయినా రీత్సవ విగ్రహంలా రీండాల్సిందే అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కొండా విశేశ్వర్‌రెడ్డికి మొదటి రోజు ప్రజల నుంచి వచ్చిన స్పందను చూస్తే చేవెళ్లలో కొండ విజయం కొండంత కష్టమని ప్రజలు చర్చించుకనింటున్నారు.

# రూ.7,800 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**హైదరాబాద్, మార్చి 30 (జనంసాక్షి) :** డిగ్రీ, పీజీ కాలేజీలకు రూ. 750 కోట్లు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చినా ఇంకా డబ్బులెందుకు ఇవ్వలేదు అని అలాగే వసతి గృహలకు కేటాయించిన మెస్ బిల్లుల బడ్జెట్ను కూడా ఈ కుబేర్ నుండి కూడా విడుదల చేయలేదని వాటిని తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు డిమాండ్ చేశారు. రేపటితో టోకెన్ల గడువు ముగుస్తోందనీ ఆ కాలేజీల, వసతి గృహలకు సరుకులు సరఫరా చేసిన వారి పరిస్థితి ఏమిటి అని ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకోనీ రేపటిలోగా ఇచ్చిన టోకెన్లకు డబ్బులు మంజూరు చేయాలని కోరారు. నాటి ప్రభుత్వ నిర్వాకంవల్ల అటు కాలేజీ యాజమాన్యాలు, వసతి గృహ టెండర్ దారులు,ఇటు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారనీ,గత మూడేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ. 7,800 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఫలితంగా అధ్యాపకులు, సిబ్బంది జీతభత్యాలు, కళాశాల భవన అద్దె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించలేక గత మూడేళ్లలో వందలాది కాలేజీలు మూతపడ్డాయనీ అన్నారు. గత ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల్లో దాదాపు రూ. 750 కోట్లు డిగ్రీ, పీజీ కళాశాలలకు మార్చి నెలాఖరు నాటికి చెల్లిస్తామని పేర్కొంటూ టోకెన్లు జారీ చేసింది. అలాగే మెస్ బిల్స్ కూడా విడుదలకు కూడా టోకెన్స్ ఇచ్చారాని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, కానీ నేటి వరకు నయా పైసా చెల్లించలేదు. రేపటితో(ఈనెల 31నాటికి) టోకెన్ల గడువు ముగుస్తోందనీ,కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని అనేక రూపల్లో తీసుకెళ్లినా ఇప్పటి వరకు స్పందన లేకపోవడం బాధాకరమని అన్నారు. సర్కార్ నిర్వాకంవల్ల ముఖ్యంగా సిబ్బంది జీతభత్యాలు, కళాశాలల అద్దెలు, మెయింటెనెన్స్ ఛార్జీల కోసం ఆయా కళాశాలల యాజమాన్యాలు, వసతి గృహ సరుకుల సరఫరా 4 టెండర్ దారులు,తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారు. కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నాయి. అలాగే టెండర్ దారులు వసతిగా సంక్షేమ అధికారులను డబ్బులు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారని , వారి బంగారం తాకట్టు పెట్టి వసతి గృహ సంక్షేమ అధికారులు పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఆకలి తీర్చారాని అయినా ప్రభుత్వం మేస్ బిల్లులు చెల్లించడం లేదని అన్నారు, స్కాలర్షిప్ల మీద ఆయా కాలేజీల్లో చదివే విద్యార్థులంతా నిరుపేదలే కావడంతో ఫీజులు చెల్లించలేక మధ్యలోనే చదువు మానేస్తున్నారనీ, అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని, గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను పరిశీలిస్తే.. ప్రైవేటు కాలేజీలను చంపేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కన్పిస్తోంది. సంక్షేమ రంగాన్ని మూసి వేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు కనబడుతుందని , పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసి రోడ్డున పడేసే పరిస్థితులు తలెత్తుతున్నాయనీ అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ అంశంపై తక్షణమే జోక్యం చేసుకోవాలనీ, నిధుల విడుదల కోసం ప్రభుత్వం జారీ చేసిన టోకెన్లకు సంబంధించి నిధులను రేపటిలోగా చెల్లించాలి.,దీంతోపాటు నిర్దిష్ట గడువులోగా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నీ చెల్లించడంతోపాటు ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లింపుల విషయంలో మరింత మెరుగైన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# సకల జనులు అంతా సంతోషంగా ఉండాలి



- ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త





**హైదరాబాద్, మార్చి 30 (జనంసాక్షి) :** శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలోతెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని బోరబండ, ఆర్కే సొసైటీలో శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ చక్ర మేరు ధ్వజస్తంభ మంత్ర ప్రతిష్టా సహిత మహా కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి మాతకు జరిగిన అభిషేకం యాగం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు,వేద మంత్రాలతో కండువాలతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. సకల జనులు అంతా సంతోషంగా ఉండాలని, ప్రజలకు ఉన్న ఇబ్బందులు అన్ని తొలగి, వారు సుఖ, సంతోషాలతో జీవించాలని, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వెటుకూరి శ్రీనివాస్ గుప్తా, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణకు బీజేపీని ఓడించాల్సిందే..

- లౌకిక విలువలు కాపాడేది వామపక్షాలే
- ఏప్రిల్ 1నుంచి 15రకు కార్పొరేట్, మతోన్మాదానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో విస్తృత ప్రచారం
- వామపక్షాల రాష్ట్ర స్థాయి సదస్సులో కూనంనేని, ఎస్ వీరయ్య, పి రంగారావు, ఎస్ వెంకటేశ్వరరావు, మధు




**హైదరాబాద్, మార్చి 30 (జనంసాక్షి) :** 'రాజ్యాంగ మౌలిక సూత్రాలకు ప్రమాదమేర్పడింది. పదేండ్ల మోడీ పాలనలో నియంతృత్వం రాజ్యమేలుతున్నది. అప్రకటిత చీకటి పాలన సాగుతున్నది. ప్రజలకు సేవచేస్తానని అధికారంలోకొచ్చిన మోడీ సర్కార్.. కార్పొరేట్ల ఊడిగం చేస్తున్నది. వారి సంపదను రెట్టింపు చేసేందుకు కావాల్సిన విధానాలను రూపొందించింది. ఇదేమిటని అడిగిన వారిపై ఉక్కుపాదాన్ని మోపుతున్నది. సీఏఏ, ఎన్ఆర్, ఎన్టీఆర్ పేరుతో మైనారిటీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నది. ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యానికి పాల్పడింది. కోట్లాది మంది ప్రజలు ఆకలి, దరిద్ర్యం, నిరుద్యోగం, అవిద్యతో బాధపడుతుంటే.. మోడీ పిడేలు వాయించుకుంటూ ఖరీదైన షూటూ, బూటుతో ఫొటోలకు పోజులిస్తే..ప్రజా సమస్యలు పరిష్కారం ఎలా అవుతాయ'ని వామపక్ష నేతలు విమర్శించారు. శనివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 11 వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదం' అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు అధ్యక్షత వహించగా శాసన సభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి రంగారావు, న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్ వెంకటేశ్రరావు, ఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎ మధు, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగాని రవి, ఎసయూసీఐ నాయకులు జానీపాష,ఆర్ఎస్పీ కార్యదర్శి జానకిరాములు, సీపీఐ(ఎంఎల్) కార్యదర్శి ప్రసాదన్న, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ కార్యదర్శి ఎం రమేష్ రాజా మాట్లాడారు. ఏప్రిల్ ఒకటో తారీఖు నుంచి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాద చర్యలను ఎండగట్టేందుకు ఆందోళనలు, సదస్సులు, ప్రచార క్యాంపియన్ నిర్వహించాలని సదస్సు తీర్మానించింది. అనంతరం ఎస్ వీరయ్య మాట్లాడుతూ పదేండ్ల మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించటంలో పూర్తిగా విఫలమైందని చెప్పారు. వారి అసంతృప్తిని మళ్లించేందుకు వైషమ్యాలు సృష్టించటం, కాదంటే.. నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగబద్దమైన స్వతంత్ర వ్యవస్థలు మోడీ జేబు సంస్థలుగా మారి, ప్రతిపక్ష పార్టీలను వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో మేజారిటీ హిందువుల ఓట్లు పొందేందుకు మత వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలకు పూనుకుంటున్నదని విమర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కరించలేని బీజేపీ ప్రభుత్వం, అంబానీ, అదాని లాంటి బడా కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచి పెట్టేందుకు నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. దేశంలో 100కోట్ల మంది పౌష్టికాహారం లేక ఇబ్బందులు పడుతున్నారని అంతర్జాతీయ నివేదికలు చెబుతుంటే..లేదు..లేదు 81కోట్ల మందే పౌష్టికాహార లేమితో బాధపడుతున్నారని మోడీ ప్రభుత్వం చెప్పిందంటే ఇంత కంటే సిగ్గుమాలిన వ్యవహారం ఇంకోకటి ఉంటుందా? అని ప్రశ్నించారు. దేశంలో ఆదానికి మించిన దేశభక్తుడు లేదని ఆర్ఎస్ఎస్ చెప్పడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. దేశంలో మెం ఎం చేసినా చెల్లుబాటు అవుతుందని భరితెగించి వ్యవహరిస్తున్నారని చెప్పారు. మోడీ ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలపై వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర వాదులు పోరాడాల్సిన అవశ్యకత పెరిగిందని చెప్పారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోతుంటే వాటిని పరిశీలించి, రైతులకు భరోసా కల్పించాల్సిన మంత్రులు మిన్నకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు ఆయారాం, గాయారాంల తీరును తలపిస్తున్నదని ఎద్దేవా చేశారు. కూనంనేని మాట్లాడుతూ రాజ్యాంగం ఆధారంగా ఎన్నికైన మోడీ ఆ విలువలనే తుంగలో తొక్కుతున్నారనీ, నిరంకుశ పద్ధతుల్లో పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. మోడీనీ, బీజేపీని ప్రశ్నించే వారిని, విమర్శించే వారిని సహించడం లేదన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ ద్వారా దాడులు చేసి తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తున్నారనీ, జైళ్లకు పంపుతున్నారని చెప్పారు. బీజేపీ బ్లాక్మెయిల్ ఎత్తుగడలకు లంగి ఆ పార్టీలో చేరితే ఎంతటి నేరస్తులైనా కేసులుండడం లేదన్నారు. బీజేపీలో ఫాసిజం, నాజీయిజం ఇమిడి ఉందని చెప్పారు. ప్రతి ఎన్నికలకు ముందు ఒక ఆయుధం తీసుకొస్తున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో సీఏఏ, ఎన్ఆరి, ఎన్టీఆర్ బూచి చూపి మైనారిటీలను భయభ్రాంతులకు గురిచేసేందుకు కుట్రలకు పాల్పడుతున్నదని చెప్పారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను తుంగలో తొక్కి, మత ప్రాతిపదికన దేశాన్ని మార్చాలని చూస్తున్నదన్నారు. మానవత్వాన్ని మరిచి అధికారం కోసం ఎంతకాడికైనా మోడీ ప్రభుత్వం దిగజారిందని విమర్శించారు.

రంగారావు మాట్లాడుతూ ఈడీని కేడీగా మార్చి ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మతరాజ్య స్థాపన, కార్పొరేట్ల సంపద పెంపు లక్ష్యంగా బీజేపీ విధానాలను రూపొందించిందని చెప్పారు.

ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశంలో మతోన్మాదం వికటాట్టహాసం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస హక్కులను కాలరాస్తున్నదని వ్యక్త చేశారు. ఎ మధు మాట్లాడుతూ అడవుల్లో నిక్షిప్తమైన 89 రకాల ఖనిజ సంపదను దోచి, కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు గిరిజనులకు అన్యాయం చేసే చట్టాలను ని బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్నదని చెప్పారు. రవి, జానీపాష, జానికి రాములు, ప్రసాదన్న, రమేష్ రాజా,ఆర్వీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, లౌకికవాదాన్ని కాపాడుకోవడానికి ప్రజలు పోరాడతారని చెప్పారు. కేంద్రం తీరు మారకుంటే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు బాలమల్లేశ్ పాల్గన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105